RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:247 హైదరాబాద్, ఆదివారం, 6 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## తమిళ జాలర్లు, బోట్లను విడిచిపెట్టండి: శ్రీలంకను కోరిన ప్రధాని మోదీ

శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళ జాలర్లను వెంటనే విడుదల చేయాలని, వారి పడవలను విడిచిపెట్టాలని కోరారు. రెండు దేశాల మధ్య ఏన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపే దిశగా తాజా పర్యటనలో చర్చలు జరిగాయి

%మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం పలుమార్లు వెల్లడించింది. మోదీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలు చేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రం చూడాలన్నారు. కచ్చతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమన్నారు. 2010 తర్వాత శ్రీలంక- భారత్ మధ్య జాలర్ల అంశంపై చర్చలు జరపలేదన్నారు. ఈ క్రమంలోనే తాజాగా మోదీ దీనిపై అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రధాని మోదీకి 'శ్రీలంక మిత్ర విభూషణ'..

ప్రధాని మోదీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేసింది. ద్వీపదేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే 'శ్రీలంక మిత్ర విభూషణ' ) పురస్కారాన్ని అందజేశారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని ఆ దేశంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. థాయ్‌లాండ్‌లో బిమ్‌స్టెక్ సదస్సు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం ప్రధాని మోదీ నేరుగా అక్కడకు చేరకున్నారు. బండారునాయకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనను లంక ప్రభుత్వం ఘనంగా స్వాగతించింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద అధ్యక్షుడు సంప్రదాయ పద్ధతుల్లో ఆహ్వానం పలికారు. ఇరుదేశాల మధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం



నిలిచింది.

ఇక రెండు దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సంతకాలు జరిగాయి. ట్రింకోమలీని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేయడం, శ్రీలంక తూర్పు ప్రాంతానికి భారత్ గ్రాంట్ అందించడం వంటి ఒప్పందాలు జరిగాయి. అలాగే ఇద్దరు నేతలు సాంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోదీ మాట్లాడుతూ.. "2019లో జరిగిన ఉగ్రదాడి, కొవిడ్ మహమ్మారి, ఇటీవలి ఆర్థిక సంక్షోభం.. ఎలాంటి క్లిష్టసమయంలో అయినా భారత్ శ్రీలంక వెంట ఉంది. రెండు దేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఈ దిశగా జరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. మత్స్యకారుల సమస్యపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చాం. శ్రీలంక ప్రభుత్వం తమిళ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశిస్తున్నాం. భారత ప్రయోజనాల విషయంలో అధ్యక్షుడు సానుకూలంగా స్పందిస్తున్నందుకు కృతజ్ఞతలు'' అని తెలిపారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించనివ్వబోమని ఆ దేశాధ్యక్షుడు వెల్లడించారు. క్లిష్ట సమయాల్లో న్యూదిల్లీ అందిస్తోన్న సహకారం ఎంతో విలువైనది అని పేర్కొన్నారు.

## కాథలిక్ సంస్థలే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్.. రాహుల్ సంచలన వ్యాఖ్యలు

%న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లుపై వివాదం ఓవైపు కొనసాగుతుండగానే కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ "ఆర్గనైజర్"లోని కథనాన్ని ఉటంకిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. క్యాథలిక్ సంస్థలు 7 కోట్ల హెక్టార్ల భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్‌లోని ఆర్టికల్ పేర్కొన్నట్టు రాహుల్ తెలిపారు.





''వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత" అని రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆర్గనైజర్ ఆర్టికల్ ఆధారంగా వచ్చిన ఒక వార్తా కథనాన్ని తన ట్వీట్‌కు రాహుల్ జతచేశారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో చర్చ సందర్భంగా పలువులు బీజేపీ నేతలు ఈ బిల్లుకు క్రైస్తవ సంఘాలు, కేరళ కేథలిక్ బిషప్ కౌన్సిల్ మద్దతు తెలిపినట్టు చెప్పారు. దేశంలో వక్ఫ్‌కు 39 లక్షల ఎకరాలు ఉన్నట్టు ఒక అంచనాగా ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. ముస్లింలకు సొంతమైన భూములను ఊడలాక్కునేందుకే ఈ బిల్లును అధికార పక్షం ప్రవేశపెట్టినట్టు విపక్షాలు చర్చ సందర్భంగా ఆరోపించాయి. అయితే, ఈ వాదనను అధికార పక్షం తోసిపుచ్చింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు మాత్రమే సవరణ బిల్లు తెచ్చామని తెలిపింది.

## భద్రాది కొత్తగూడెం జిల్లాలో 86 మంది మావోయిస్టులు లొంగుబాటు

భద్రాది: భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 86 మంది మావోయిస్టు దళ సభ్యులు ఈరోజు లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టు లు బీజాపూర్ జిల్లా, సుఖ్మ జిల్లా సభ్యులుగా తెలిసింది, మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు అపాలని పోలీసు లు నిర్ణయించారు.. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టులు అడ్డంకిగా మారారు.దీంతో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ తలపెట్టారు. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.

## ఆయుధాలు వీడండి.. మావోయిస్టులకు అమిత్‌షా పిలుపు

దంతేవాడ: అభివృద్ధిని బుల్లెట్లు, బాంబులతో ఆపలేరని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. మార్చి 2026 కల్లా నక్సల్ సమస్య అంతం కావాలని కేంద్రం దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు. మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో అమిత్‌షా శనివారంనాడు పాల్గొన్నారు.


%"బస్తర్‌లో హింసాకాండ శకం ముగిసింది. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు సోదరులను కోరుతున్నాను. మావోయిస్టులు చనిపోతే సంతోషించే వారెవరూ లేరు. వారు కూడా మాలో భాగమే. కానీ బుల్లెట్లు, బాంబులతో అభివృద్ధిని ఆపలేరు" అని అమిత్‌షా అన్నారు. లొంగిపోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రక్షణ ఉంటుందన్నారు. ఐదు దశాబ్దాలుగా బస్తర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రధాన



మంత్రి నరేంద్ర మోదీ రాబోయే ఐదేళ్లలో బస్తర్‌ను అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. స్థానికులు విద్య, వైద్య సదుపాయాలతో పాటు ఆధార్, రేషన్ కార్డులు, ఆరోగ్య బీమా పొందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నక్సల్ సమస్య తొలగితేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందని, మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ. కోటి విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని అన్నారు.

## సెలెక్షన్ కమిటీ సమావేశానికి కేసీఆర్ గైర్హాజరు

హైదరాబాద్, ఏప్రిల్ 5: హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ( డుమ్మాకొట్టారు. ప్రతిపాదిత పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని



సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా ఈరోజు (శనివారం) సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు ఉంటారు.

ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## హైదరాబాద్ లో బీజేపీ వర్సెస్ ఎంఐఎం క్రాస్ ఓటింగ్ పైపూ ఆశలు

హైదరాబాద్, ఏప్రిల్ 5

హైదరాబాద్ స్థానిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ అనివార్యమైంది. ఇప్పటి వరకు ఎం ఐ ఎం, కాంగ్రెస్ అవగాహనతో ఎమ్మెల్సీ సీటు ను ఎంఐఎం ఏకగ్రీవంగా ఎగురేసుకుపోతుందని భావించిన రాజకీయ వర్గాలు ఇప్పుడు బిజెపి కూడా పోటీలో నిలవడంతో గెలుపు ఎవరిదనేది ప్రధానంగా చర్చ మొదలైంది. హైదరాబాద్‌లో స్థానిక సంస్థ కేటగిరీ ఎమ్మెల్సీలో బిజెపికిగానీ, బిఆర్ఎస్‌కు గానీ పూర్తిస్థాయి లో బలం లేదు. దీంతో వీరు పోటీలో నిలవరనేది ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్, ఎంఐఎంలు అవగాహనతో ఎమ్మెల్సీని మరోమారు ఎంఐఎంకు దక్కుతుందని భావిస్తూ వ స్తున్నారు.అయితే, నామినేషన్లకు చివరి రోజు న బిజెపి నామినేషన్ దాఖలు చేయడంతో ఓటింగ్ తప్పనిసరిగా మారింది. ప్రస్తుతం స్థా నిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక సంస్థలు జిహెచ్ఎంసి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి. కంటోన్మెంట్ బో ర్డుకు ఎన్నికలు జరగనందున సభ్యులెవ్వరూ లేరు. ఇక జిహెచ్ఎంసిలో హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే కార్పొరేటర్లు, ఎక్స్అఫిషియో సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ఇందులో బిజె పి, బిఆర్ఎస్‌లకు ఎంఐఎం పార్టీకన్నా తక్కువగా ఓట్లు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లే రు. ఇక ఎక్స్అఫిషియో సభ్యుడిగా రాజ్యసభ కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఒక్క ఎంపీ ఉన్నా రు.దీంతో కాంగ్రెస్ పార్టీ పోటీలో లేదు. లోకల్ బాడీ కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఈ సీటును గెలుచుకునేందుకు బీజెపి రంగంలోకి దిగినట్టు చర్చ మొదలైంది. ఈ ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్, బీజెపిలు అంతర్గతంగా చర్చించుకున్నాకనే బీజెపి పోటీలోకి వచ్చినట్టు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు హైదరాబాద్ జిల్లాలో కార్పొరేటర్లు 20 మంది, 11 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 31మంది ఉన్నారు. బీజెపి నుంచి 20 మంది కార్పోరేటర్లు, 6 మంది ఎక్స్అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 26 మంది బలం ఉంది. ఎంఐఎం పార్టీకి కార్పొరేటర్లు 41 మంది, ఎక్స్అఫిషియో సభ్యులుగా 7 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, ఒక ఎమ్మెల్సీ మొత్తం ఓటర్లు 50 మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్స్ అఫిషియో సభ్యులు 5 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓటింగ్ జరిగితే ఎంఐఎం గెలవడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, బీజెపి పోటీకి దిగడంతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు మారాయి. మొత్తం ఓటర్లుగా 112 మంది ఉండగా ఇందులో కార్పొరేటర్లు 81 మంది, ఎక్స్ అఫిషియో సభ్యులు 31 మంది ఉన్నారు. అభ్యర్థి గెలవాలంటే 57 ఓట్లు రావాల్సి ఉంది. ఇటు ఎంఐఎంకు 50 మంది ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 6 మంది ఉండటంతో ఈ రెండు పార్టీలు ఈపాటికే అవగాహనతో ఉన్నట్టు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్, ఐఎంఎంలు కలిస్తే 56 ఓట్లు, బీజెపి బీఆర్ఎస్‌లు కలిస్తే 56 ఓట్లు రావడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, కొందరు కార్పొరేటర్లు బీఆర్ఎస్, బీజెపిల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన విషయం తెలిసిందే.ఎమ్మెల్యే కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న బీజెపి పోటీకి దిగలేదు. కానీ, ఇప్పుడు స్థానిక సంస్థల కోటాలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలంటే 57 ఓట్లు కావాల్సి ఉండగా.. 25 మంది ఓటర్లున్న బీజెపి పోటీలోకి దిగడం రాజకీయ వర్గాలను కాస్తంత ఆలోచనల్లోకి నెట్టేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో బీజెపి చర్చించిన అనంతరమే బీజెపి పోటీలోకి వచ్చినట్టు, ఈ రెండు పార్టీల ఓట్లను లెక్కించుకుని మరీ రంగంలోకి చేరినట్టు తెలుస్తుంది. ఈ రెండు పార్టీలు కలిస్తే ఓట్లు 56గానూ ఉన్నాయి. అయితే, ఆ రెండు, ఈరెండు పార్టీల బలాబలాలు మాత్రం సమంగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీ ఓట్లు క్రాస్ జరుగుతాయనేది ఆసక్తికరంగా మారింది.ప్రతిష్టాత్మకంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలో ఇరు పార్టీలకు క్రాస్ ఓటింగ్ బెంగపట్టుకుంది. పార్టీ విప్ జారీచేసినా.. సభ్యులు ఎవరికి ఓటు వేస్తారనేది సందేహాన్ని రేకెత్తిస్తుంది.

వరీ మిర్జా రియాజ్ ఉల్ అసన్?

మిర్జా రియాజ్ ఉల్ అసన్ 2019లోనే ఎమ్మెల్సీ ఎన్నికయ్యారు. కానీ ఆ పదవి 2023తోనే ముగిసింది. అందుకే ఇప్పుడు మరో ఛాన్స్ ఇస్తున్నారు. ఆయన 2009లో నూర్ ఖాన్ బజార్, 2016లో డబిర్‌పురా కార్పొరేటర్‌గా విజయం సాధించారు.

ఎవరీ గౌతమ్‌రావు? ఆయన్ని రాజాసింగ్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

బీజేపీ తరఫున పోటీ చేస్తున్న గౌతమ్‌రావు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ఎప్పటి నుంచో పార్టీకి పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పని చేస్తున్నారు. ఆయన పనిచేశారు. అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడుతున్నారు. కిషన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన పార్లమెంట్ నియోజకవర్గానికే పదవులు ఇస్తున్నారని మిగతా బీజేపీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గులాంగిరీ చేసేవాళ్లకే పదవులు కట్టబెడుతున్నారని ఆసంతృప్తి వ్యక్తంచేశారు.

నెల రోజుల క్రితమే బీజేపీ తీన్ మార్

నెల రోజుల క్రితం జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా రెండింటిని కైవశం చేసుకున్న బీజేపీ మరో స్థానంలో మద్దతుదారుణ్ని గెలిపించుకుంది. ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. బిజెపి నేతలు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి ఈ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించారు. ఉమ్మడి వరంగల్- నల్గొండ- ఖమ్మం టీచర్ నియోజకవర్గంలో బీజేపీ మద్దతు పలికిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి ఎంగిలి శ్రీపాల్ రెడ్డి కూడా గెలుపొందదారు.

## నక్సల్స్ శాంతి మంత్రం

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న గాలింపు చర్యలతో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి చివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) డిమాండ్ చేసింది.ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జినోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది.ఈ లేఖకు చత్తీస్‌గఢ్ సిఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా చత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేథ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి.నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు.ఇవన్నీ ఒకవైపు సాగిస్తూనే నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఎటిఎంల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 2004-2014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు.1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్షంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ చత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీలు వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు.మావోయిస్టులతో ప్రభుత్వ చర్చల విషయం ఎన్నోసార్లు వినిపించినా, అది పెద్ద స్థాయిలో కార్యరూపం దాల్చింది మాత్రం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో.వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం - మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. 2004 అక్టోబర్ 15 నుంచి 18 వరకు చర్చలు జరిగాయి.ఈ చర్చలకు ముందే, పీపుల్స్ వార్ గ్రూపు మిగిలిన సంస్థలతో కలసి భారత కమ్యూనిస్టు పార్టీ ? మావోయిస్టుగా అవతరించింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బయటి ప్రపంచంలోకి వచ్చిన మావోయిస్టులు, హైదరాబాద్‌లోని మంజీరా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో బస చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనంలో చర్చలు జరిగాయి.ప్రభుత్వంతో పాటు విరసం నాయకులు వరవరరావు, కళ్యాణ రావు వంటి వారు ఈ చర్చలు కార్యరూపం దాల్చడానికి కృషి చేశారు.

# జగన్‌ను చుట్టేస్తున్న కేసులు

విజయవాడ, ఏప్రిల్ 5,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది.మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళు దాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది.అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

షర్మిల తీవ్ర విమర్శలు



వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు.స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

==================

# 19న అవిశ్వాస తీర్మానం

విశాఖపట్టణం, ఏప్రిల్ 5, (న్యూస్ పల్స్)

విశాఖ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అవిశ్వాస తీర్మాన రాజకీయం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. ఇకనుంచి మరో ఎత్తు అన్నట్టు పరిస్థితి ఉంది. అవిశ్వాస తీర్మానం గెలిచేందుకు అవసరమైన వ్యూహాన్ని టిడిపి కూటమి అనుసరిస్తుంది. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు జాగ్రత్త చర్యగా తమ కార్పొరేటర్ లను సేఫ్ జోన్ లోకి పంపింది. బెంగళూరు శిబిరానికి తరలించినట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన సైతం తాజాగా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. టిడిపి సైతం తమ కార్పొరేటర్ లను ఏకంగా దేశం దాటించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోందిగ్రేటర్ విశాఖలో 98 డివిజన్లు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 చోట్ల విజయం సాధించి గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 29 స్థానాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది తెలుగుదేశం పార్టీ. జనసేన నుంచి ముగ్గురు గెలిచారు. వామపక్షాలతో పాటు బిజెపి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఓ అయిదు చోట్ల ఇండిపెండెంట్ ల సైతం గెలుపొందారు. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది కార్పొరేటర్లు గుడ్ బై చెప్పారు. టిడిపి తో పాటు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ బలం తగ్గింది. అదే సమయంలో జనసేన బలం 11 కు పెరిగింది. ఓ పదిమంది వరకు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మరో 12 మంది వరకు ఎక్స్ ఆఫీసుయో సభ్యులు ఉన్నారు. దీంతో సునాయాసంగా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని భావిస్తోంది టిడిపి.ఈ నెల 19న జీవీఎంసీలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కూటమికి సరిపడినంత బలం లేదని వైసీపీ చెబుతోంది. తమ పార్టీ కార్పొరేటర్లు తమ శిబిరంలోనే ఉన్నారని చెప్పుకొస్తోంది. అయితే నాలుగు దశాబ్దాల తర్వాత మేయర్ పీఠం టిడిపికి వస్తుండడంతో ఆ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల కిందట ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చారు నారా లోకేష్. ఆ సమయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి నేతలు ఒక వ్యూహం ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.ఇంతవరకు జనసేనకు ఉన్న కార్పొరేటర్ల బలం 11. జనసేన ఇంతవరకు వారిని ఎటువంటి శిబిరాలకు తరలించలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా జనసేన కొత్త షరతు పెడుతోంది. మేయర్ పదవి టిడిపి తీసుకుంటే.. ఏకైక డిప్యూటీ మేయర్ పదవిని తమకు విడిచి పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే విషయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆ రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోందని చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పోస్టులను సైతం తామే పదిలం చేసుకుంటామని.. అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి తీరుతామని ఆయన నమ్మకంగా చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

===============

# రామయ్య ఆలయంలో వసంత పక్ష ఉత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారామచంద్ర స్వామి వారు పక్ష ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.. ఉగాది నుండి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవములు జరుగుతున్నాయి. ఈ ఉత్సవములు మొదటిగా ఉగాది నుండి నవమి వరకు మనకు వసంత నవరాత్రులు అని , రెండోది . సప్తమి నుండి పూర్ణిమ వరకు నవాహ్నిక బ్రహ్మోత్సవాలు అని ఈ రెండు కలిపి ఈ వసంత పక్ష ఉత్సవాలుగా ఈ భద్రాచల క్షేత్రంలో చేయడం అనేది సంప్రదాయం ...

బ్రహ్మోత్సవాలలో బాగంగా గరుడ పట ఆవిష్కరణ,, అగ్నిమధానం, హోమాలు నిర్వహిస్తున్నారు. ధ్వజారోహణ జరిగి ఆ గరుత్మంతుడికి నైవేద్యం పెట్టి ఆ ప్రసాదం సంతానం లేని వారికి ఇస్తే గర్భదోషాలు పోతాయి అని నమ్మకం.

కళ్యాణ క్రతువులో భాగంగా శనివారం సాయింత్రం ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి ఆదివారం ఉదయం సీతారామచంద్ర. స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు. .

# స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

## సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 5, (

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ -ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

# ట్రంప్ దెబ్బకు రొయ్యలు ఫట్

ఏలూరు, ఏప్రిల్ 5, (న్యూస్ పల్స్)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అమెరికాకు మనదేశం నుంచి కొన్ని కోట్ల రూపాయల సముద్ర ఆహారం ఎగుమతి అవుతుంది. ట్రంప్ వీటిపై కూడా 27.83 శాతం సుంకాలు అమలు చేసే అవకాశం ఉంది.దీంతో అమెరికాలో రొయ్యల ధర పెరుగుతుంది. మనదేశం నుంచి వాటి ఎగుమతులు తగ్గే అవకాశం ఉండడంతో ఇక్కడ రొయ్యల ధరలు తగ్గుతాయి. దీంతో రొయ్యల వ్యాపారంలో ఉన్న వారి ఆదాయం తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీని ప్రభావం అప్పుడే పడింది.ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర రూ.40కి దిగజారింది. మనదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అత్యధికంగా 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు.ఇక్కడ ప్రతి ఏడాది 4 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అందులో ఏకంగా, 3.5 లక్షల టన్నులు విదేశాలకు ఎగుమతి చేస్తారు. అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో దీనిపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం 100 కౌంట్ రొయ్య ధర కిలో రూ.240. ఆ మరుసటి రోజే రూ.200కి పడిపోయింది.మామూలుగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలనే యూఎస్‌కు పంపుతారు. ట్రంప్ విధించిన సుంకాలను వంకలుగా చూపిస్తూ వాటిపై గరిష్ఠంగా కిలోకు రూ.30-40 వరకు తగ్గించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు

============================

# అనిల్ యాదవ్ గాయబ్

నెల్లూరు, ఏప్రిల్ 5, (న్యూస్ పల్స్)

నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఎక్కడా..? వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా ఉన్న నేత ఎప్పుడెందుకు సైలెంట్ అయ్యారు. పార్టీకి దూరంగా ఉంటున్నారా.. క్యాడర్‌కి కటీఫ్ చెప్పేశారా. నో పాలిటిక్స్.. ఓన్లీ బిజినెస్ అంటూ అనిల్ తిరుగుతున్నారనే గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. పార్టీలో నెంబర్-2 గా వ్యవహరించిన వారు సైతం పక్కకు తప్పుకున్నారు. ఇదే క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎక్కడ అనే క్వశ్చన్ ఏపీ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది.మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అంటే ఫైర్ బ్రాండ్. ఆయన అధికారంలో ఉన్నప్పుడు మైక్ పట్టుకుంటే అంతే సంగతీ.. ఆయన అగ్రెసివ్‌నెస్‌కి సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఎవరైనా తమ పార్టీ అధినేత జగన్‌ను విమర్శిస్తే.. అనిల్‌కుమార్ యాదవ్ మైకాసురుడై పోయేవాడు. అనిల్ వరుస కౌంటర్లతో రాజకీయాన్ని హీటు పుట్టించేవారు. కానీ ఇప్పుడు అనిల్ అడ్రెస్ కూడా తెలియడం లేదనే గాసిప్స్ నెల్లూరు పాలిటిక్స్‌లోచక్కర్లు కొడుతున్నాయి.వైసీపీ అధినేత జగన్‌కు వీర విధేయుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ కుమార్ యాదవ్.. అనూహ్యంగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా ఉన్న తన బాబాయ్ చనిపోవడంతో ఆ స్థానానికి జరిగిన బైఎలెక్షన్‌లో పోటీ చేసి విజయం సాధించారు అనిల్. ఆ తర్వాత 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2019లలో వైసీపీ నుంచి నెల్లూరు సిటీ తరఫున నెగ్గిన అనిల్ కుమార్ తన ఫైర్ బ్రాండ్ ఇమేజ్ తోనే పార్టీలో పలుకుబడి సాధించారు. ఆయన 2014 నుంచి 2019 మధ్య అసెంబ్లీ లోపలా బయటా వైసీపీ తరఫున గట్టిగానే వాయిస్ వినిపించారు. ఇక 2019లో ఆయనకు జగన్ మార్క్ సామాజిక సమీకరణలతో మంత్రి పదవి దక్కింది. అనిల్ కుమార్ యాదవ్ బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో కొందరు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలు దూరంగా ఉండేవారు. దీంతో రెడ్ల ఎమ్మెల్యేలు, అనిల్ మధ్య గ్యాప్ పెరిగింది. దీంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు ఆయనకు దూరమయ్యారు. మూడేళ్ల తర్వాత అనిల్ కుమార్ స్థానంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి జిల్లాలో పార్టీ నేతలు.. అనిల్‌కు మధ్య అంతరం మరింత తీవ్రమైందిఈ సమయంలో జిల్లాలో తెల్లరాయి తవ్వకాలు.. అమ్మకాలకు సంబంధించి అనిల్‌కు బాధ్యతలు అప్పగించడంపై వైసీపీ నేతలు? పార్టీ అధిష్టానం దగ్గర తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారట. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు సిటీ నుంచి తప్పించి నరసరావుపేటకు షిఫ్ట్ చేశారు. దీంతో అనిల్‌ను జిల్లా నుంచి పంపించేశామని?అప్పట్లో కొందరు వైసీపీ నేతలు పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అప్పుడు అయిష్టంగానే అనిల్ ఎంపీగా పోటీ చేసినట్లు ప్రచారం ఉంది. అందుకే ఓడిపోవడంతో పొలిటికల్ గా సైలెంట్ అయినట్లు నెల్లూరులో గుసగుసలు వినిపిస్తుంటాయి.అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేటకు షిఫ్ట్ అయినా.. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ సీటును మాత్రం తన అనుచరుడైన ఖలీల్ అహ్మద్ ఇప్పించుకున్నారు. ఈ నిర్ణయంపై అప్పటి వైసీపీ నేత? వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ తర్వాత అనిల్ ఓడిపోవడం, వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవడంతో ఆయన సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆయన ప్లేస్‌లో నెల్లూరు సిటీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది పార్టీ హైకమాండ్. అనిల్ కుమార్ యాదవ్ టచ్‌లోకి రాకపోవడంతో ఆయన వర్గీయులంతా ఇప్పుడు చంద్రశేఖర్ రెడ్డితోనే ఉంటున్నారు.ప్రస్తుతం అనిల్‌కుమార్ యాదవ్ తన బిజినెస్‌లను చూసుకుంటున్నారట. అప్పుడప్పుడు నెల్లూరు సిటీకి వస్తున్న అనిల్.. అత్యంత సన్నిహితులనే కలుస్తున్నారట. తన రాజకీయ విరామమం టెంపరరీ మాత్రమేనని సన్నిహితులకు చెప్పి వెళ్తున్నారట అనిల్. అప్పుడు చంద్రశేఖర్ రెడ్డి చేపట్టే కార్యక్రమాల్లోనే మెరుస్తున్నారు. మొత్తానికి రాజకీయాలకు దూరంగా ఉంటున్న అనిల్ భవిష్యత్‌లో ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది



# బెయిల్ ప్రదక్షిణలు...

విజయవాడ, ఏప్రిల్ 5, (

ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది.తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది.అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.

దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్.గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి.ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు.సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్.ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది

# డ్రగ్స్ తో అడ్డంగా దొరికినా పోలీస్ క్వీన్

ఛండీఘడ్, ఏప్రిల్ 5, (న్యూస్ పల్స్)

పంజాబ్‌కు చెందిన లేడీ కానిస్టేబుల్ అమన్‌దీప్ కౌర్ హెరాయిన్‌తో పట్టుబడి చర్చగా మారారు.భటిండా జిల్లా పోలీసులు, యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ బృందం గత బుధవారం సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో అమన్ దీప్ కౌర్‌ను అరెస్ట్ చేశారు.రెచ్చగొట్టే పాటలకు రీల్స్ చేయడం ద్వారా ఈ మహిళా కానిస్టేబుల్ పంజాబ్‌లో ఫేమస్.సుమారు 17 గ్రాముల హెరాయిన్‌తో అమన్‌దీప్ కౌర్ పట్టుబడినట్టుగా పంజాబ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ప్రధాన కార్యాలయం) సుఖ్‌చైన్ సింగ్ గిల్ రిపోర్టర్లకు చెప్పారు.ఈ విషయంపై భటిండా నగర డిఎస్పీ హర్బాన్స్ సింగ్ దలివాల్‌ను సంప్రదించగా, మహిళా కానిస్టేబుల్ తన ఎస్‌యూ వెహికల్‌లో డ్రగ్స్ తరలిస్తుండగా భటిండాలో అరెస్ట్ చేసినట్టు చెప్పారు.ఎన్‌డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఆమెపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.అమన్‌దీప్ కౌర్ పంజాబ్‌లోని భటిండా జిల్లా ఫతే సింగ్ వాలా గ్రామానికి చెందినవారు. మన్సా జిల్లాలో ఆమె కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారని ఐజీ సుఖ్‌చైన్ సింగ్ చెప్పారు.”కొన్ని రోజుల కిందటే ఆమె మన్సా నుంచి భటిండాకు తాత్కాలికంగా బదిలీ అయ్యారు” అని ఐజీ తెలిపారు.డ్రగ్స్‌తో పట్టుబడటంతో ఆర్టికల్ 311 కింద అమన్‌దీప్ కౌర్‌ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తూ డీజీపీ గౌరవ్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.అమన్‌దీప్ కౌర్ పంజాబ్ పోలీసు వర్గాలలో ‘ఇన్‌స్టా క్వీన్’గా పేరుగడించారు. పంజాబ్ పోలీసు యూనిఫామ్‌లో అనేక రీల్స్ చేసి, ప్రజలలో గుర్తింపు తెచ్చుకున్నారు.దీంతోపాటు ఆమె దాదాపు ప్రతిరోజూ రంగురంగుల దుస్తులు ధరించి రెచ్చగొట్టే పాటలకు రీల్స్ చేసి అప్‌లోడ్ చేస్తుండేవారు.అమన్‌దీప్ కౌర్ అరెస్ట్ అయిన తరువాత ఇన్‌స్టాలో ఆమెను అనుసరించేవారి సంఖ్య ఒక్కరోజులోనే 15వేలకు పెరిగింది.అమన్‌దీప్ కౌర్‌కు పెళ్ళయిందని, కొంతకాలంగా ఆమె భర్తకు దూరంగా ఉంటున్నారని పోలీసులు చెప్పారు.

## పిఠాపురం లో ఉద్రిక్తత టీడీపీ, జనసేన పోటాపోటి నినాదాలు

పిఠాపురం

కాకినాడ జిల్లా, పిఠాపురంలో మరోసారి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకున్నారు. టిడిపి, జనసేన నేతలు బలబలాలు ప్రదర్శించుకున్నారు. నాగబాబు కుమారపురంలో పర్యటించిన సందర్భంలో జై వర్మ.. జై టిడిపి అంటూ టిడిపి కార్యకర్తలు నినాదాలు చేసారు. జై జనసేన.. జై కళ్యాణ్ బాబు అంటూ జనసేన కార్యకర్తల ప్రతి నినాదాలు చేసారు. ...

## ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ రైతు మీటింగ్ కు వస్తున్న వాహనం బోల్తా

రంగారెడ్డి

చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రకృతి సేంద్రీయ రైతు సమ్మేళన కార్యక్రమాన్ని బయలు దేరిన తాండూరు ప్రాంతానికి చెందిన రైతులు ఎల్వెర్తి గ్రామ సమీపం కి రాగానే వాళ్ళు వస్తున్న క్వాలిస్ వాహనం బోల్తా పడడంతో అందరికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే వారిని అంబులెన్స్ లో శంకర్ పల్లిలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.వాహనం లో 8 మంది రైతులు ఉన్నట్లు వాహన ఓనర్ యాదవ రెడ్డి తెలిపారు.

పూర్తిగా టర్నింగ్ ఉండటం తొ డ్రైవర్ గమనించ లేక సడన్ బ్రేక్ వేయడం తో రోడ్డు అవతలికి వాహనం దూసుకపోవడంతో ఎదురుగా కారు రావడం తో వెంటనే డ్రైవర్ బ్రేక్ వేయడం తో పల్టీ పడి రైతులకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే

నల్లగొండ

నకిరేకల్ మండల కేంద్రంలో లక్ష్మమ్మ అనే తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే వేముల వీరేశం. సన్న బియ్యం అన్నం తిన్నారు. ఎమ్మెల్యేకి రేషన్ బియ్యాన్ని వండి అన్నం వడ్డించిన లక్ష్మమ్మ, భోజనంలో గోంగూర పచ్చడి, పప్పు, పచ్చిపులుసు, మజ్జిగ ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే గోంగూర పచ్చడి అడిగి మరి వేయించుకున్నారు. తన ఇంట్లో ఎమ్మెల్యే అన్నం తినడంతో లక్ష్మమ్మ కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మమ్మ కి రేషన్ కార్డు ద్వారా 24 కిలోల సన్న బియ్యం వచ్చాయి. సన్న బియ్యం అన్నం చాలా బాగా ఉంది. ఆప్యాయంగా పిలిచి భోజనం పెట్టిన లక్షణమ్మ కుటుంబానికి అండగా ఉంటాను. పరిస్థితిని గమనించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సాంక్షన్ చేశాను, నకిరేకల్ లో మొట్టమొదటి ఇల్లు లక్ష్మమ్మ కుటుంబానికి ఇస్తున్నానని అన్నారు.

==========================

## సీతమ్మ వారికి ‘బంగారు’ చీర

హైదరాబాద్

సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు హరిప్రసాద్ శ్రీ రామనవమి సందర్భంగా పట్టు వస్త్రాలను నేసాడు. పది రోజుల పాటు శ్రమించి పట్టుచీరపై భద్రాద్రి ఆలయ మూలవిరాట్ను నేసాడు. చీరపై ‘శ్రీరామ రామ రామేతి..’ శ్లోకాన్ని 51 సార్లు వచ్చేలా నేసాడు. ఒక గ్రాము గోల్డ్ జరీ పట్టుతో నేసిన ఈ ఏడు గజాల చీర బరువు 800 గ్రాములు. ఏటా సీతారాముల కళ్యాణానికి పట్టువస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి చేనేత కార్మికుడు విజ్ఞప్తి చేసాడు.

## బాలానగర్ లో బాబే జగ్జీవన్ రామ్ జయంతి

మేడ్చల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో శనివారం బాలానగర్ లోని నర్సాపూర్ చౌరస్తా వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ విభాగ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా వారికి చేరేలా చూస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వము ఏర్పడిన తర్వాత సాంఘిక సంక్షేమ పాఠశాలలలో విద్యార్థులకు సన్న బియ్యంతో పాటు డైట్ చార్జీలను సైతం పెంచారని అదేవిధంగా మెరుగైన వసతి సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు, పలువురు పాల్గొన్నారు.

## కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్

వికారాబాద్

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని బిజేఅర్ చౌరస్తాలో విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గోన్నారు.

స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతు చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టిన జగ్జీవన్ రామ్ గారు దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించి స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలో సభ్యునిగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విదంగా వ్యవహరించారు.

భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు వారి సొంతం దానితో పాటుగా 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు సృష్టించారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే వారు అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ గారు ఆదర్శం కావాలన్నారు.

పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ గారని భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ద సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ గారు ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని తెలిపారు .1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం కల్పించారు.

బాబు జగజ్జీవన్ రామ్ సూచించిన అన్ని వర్గాలకు సమ న్యాయం అనే మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నదన్నారు. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందుతున్నాయి తెలిపారు .మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడి గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణి ఇవన్ని కూడా అన్ని వర్గాలకు సమంగా అందుతున్నాయి. బాబు జగజ్జీవన్ రామ్ గారి ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాని తెలిపారు.

## జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

సంగారెడ్డి

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయనకు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఘన నివాళులు అర్పించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన, అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన చేసిన నిస్వార్థ సేవ గురించి నేటి తరం పిల్లలు తెలుసుకోవాలన్నారు.సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు.ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తామన్నారు.

## సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ అవిరళ కృషి ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

తిరుపతి,

సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంచెలంచెలుగా ఎదిగి సుదీర్ఘకాలం పాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖామంత్రిగా కొనసాగిన సందర్భంలో దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అహర్నిశలూ కృషి చేశారన్నారు. అలాగే రక్షణ శాఖా మంత్రిగా వున్నపుడు బంగ్లాదేశ్ సమస్యను చాకచక్యంగా పరిష్కరించారని తెలిపారు. సంస్థ ఉద్యోగులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని, బాబూ జగ్జీవన్ రామ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నేటి యువత సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

# అలేఖ్య పికిల్స్ పై మీమ్స్...

రాజమండ్రి, ఏప్రిల్ 5,

మాట తూటా లాంటిది. ప్రతి మాట ఆలోచించి మాట్లాడాలి. కొన్ని మాటలు జీవితం మీద కోలుకోలేని దెబ్బ తీస్తాయి. ప్రస్తుతం అలేఖ్య చిట్టీ పికెల్స్ వ్యవహారం ఇలాగే ఉంది. ధర ఎక్కువ అన్న పాపానికి నోటికి వచ్చినట్లుగా మాట్లాడ్డం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తం అవుతోంది. మగాళ్లను పర్సనల్ గా టార్గెట్ చేయడం, ఆడాళ్లను పాచి పని చేసుకోవాలంటూ కించపరచడంపై మండిపడుతున్నారు. ఇంత కాలం ఆమె తన వ్యాపారాన్ని ఏ నెటిజన్స్ మీద ఆధారపడి నిర్వహించిందో, ఇప్పుడు అదే కస్టమర్స్ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. అసలు ఏం జరిగిందో అలేఖ్య అక్క సుమ, చెల్లి రమ్య వివరణ ఇచ్చినప్పటికీ నెటిజన్లు లైట్ తీసుకుంటున్నారు. వాళ్లు చెప్పే మాటల్లో పసలేదని కొట్టి పారేస్తున్నారు. ఇక అలేఖ్య తన పచ్చళ్ల వ్యాపారాన్ని విస్తరించుకునేందుక చీప్ ట్రిక్స్ ప్లే చేసిందనే విమర్శలు ఉన్నాయి. అదేదో మహేష్ బాబు సినిమాలో తమన్నా ఫ్యామిలీ అమ్మే స్వీట్స్ తింటే లోకంలో లేని లాభాలు కలిగినట్లు.. అలేఖ్య పికెల్స్ తిన్న వారికి ఏకంగా ప్రెగ్నెన్సీలు రావడం, పెళ్లిళ్లు కుదరడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. తన బిజినెస్ ను పెంచుకునేందుకు కొంత మందికి డబ్బులు ఇచ్చి ఫేక్ కామెంట్స్ పెట్టించుకుంటుందని పలువురు విమర్శిస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా రెండు కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. “మీ రొయ్యల పచ్చడి తిన నా భార్యకు గర్భం వచ్చింది. స్వచ్ఛమైన నాన్ వెజ్ ఊరగాయలు అందిస్తున్న అలేఖ్య పికెల్ వారికి ధన్యవాదాలు” అని ఓ వ్యక్తి కామెంట్ చేశాడు. దీనికి అలేఖ్య సిస్టర్ రమ్య “రియల్లీ?? కంగ్రాట్స్, సో హ్యాపీ ఫర్ యు” అంటూ రిప్లై ఇచ్చింది. అటు మరో కస్టమర్ “మీ పికెల్ తిన్న వెంటనే మా చెల్లికి పెళ్లి ఫిక్స్ అయ్యింది మేడం. అందరూ అలేఖ్య చికెన్ పికెల్స్ కొనండి” అని కామెంట్ పెట్టింది. ఈ కామెంట్స్ నెట్టింట తెగ వైరల్ అయ్యాయి.ఇక ఈ కామెంట్స్ ను చూసి నెటిజన్లు, మీమర్స్ ఓ రేంజ్ లో కామెంట్స్ పెట్టారు. వారి కామెంట్స్ ను షేర్ చేస్తూ.. కొంత మంది ఫన్నీగా కామెంట్స్ పెడుతుంటే, మరికొంత మంది వెకిలిగా కామెంట్స్ చేస్తున్నారు. “రొయ్య పచ్చడి తింటే ప్రెగ్నెన్సీ వచ్చిందా? అంటే రొయ్య కడుపు చేసిందా?” అంటూ ప్రశ్నిస్తున్నారు. “రొయ్య పచ్చడి తిని గర్భం వచ్చిందంటే.. తొమ్మిది నెలల తర్వాత రొయ్య పుడుతుందేమో?” అని మరికొంత మంది ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. “మీద దగ్గర మ్యాటర్ లేకపోయినా, మీ భార్య ప్రెగ్నెంట్ కావాలంటే.. ఆలేఖ్య చిట్టి పికెల్స్ నుంచి రొయ్యల పచ్చడి ఆర్డర్ పెడితే సరిపోతుంది” అని మరో వ్యక్తి కామెంట్ చేశాడు. అటు అలేఖ్య చిట్టి పికెల్స్ చికెన్ పచ్చడి తిన్న వెంటనే తన చెల్లికి పెళ్లి ఫిక్స్ అయ్యిందన్న కామెంట్ పైనా నెటిజన్లు జోరుగా ట్రోల్స్ చేస్తున్నారు.

అసలేం జరిగిందంటే

మనం పడే కష్టం.. చిన్న తప్పుతో తుడిచిపెట్టుకుపోతుంది. ప్రస్తుతం అలేఖ్య పికిల్స్ పరిస్థితి అలాగే ఉంది. ఆమె తన నాన్ వెజ్ పచ్చళ్ల వ్యాపారాన్ని ఈ స్థాయికి తీసుకురావడానికి ఎంతో కష్టపడింది. సోషల్ మీడియా ద్వారా తన వ్యాపారాన్ని సక్సెస్‌ఫుల్‌గా సాగిస్తోంది. అయితే, సోషల్ మీడియా మనల్ని ఎంత పైకి ఎత్తుతుందో.. అంతే త్వరగా మనల్ని కింద పడేస్తుంది. పొగిడిన వాళ్లే తిట్టే పరిస్థితి వస్తుంది. మొన్నటి వరకు అమ్మాయిలకు ఆదర్శంగా నిలిచిన అలేఖ్య.. తన ఆగ్రహాన్ని.. నోటిని అదుపులో పెట్టుకోలేకపోవడం వల్ల భారీ మూల్యమే చెల్లిస్తోంది. చివరికి తన వ్యాపారాన్ని మూసేయాల్సిన పరిస్థితికి వచ్చింది.కస్టమర్‌పై ఆమె బూతులతో నోరుపాడేసుకోవడం వల్ల.. సోషల్ మీడియాలో విపరీతమైన నెగిటివిటీని ఎదుర్కొంటోంది. ఇప్పటికే అలేఖ్య అక్క సుమి (సుమ) ఆ బూతులు తిట్టింది తాను కాదని క్లారిటీ ఇచ్చింది. తాజాగా అలేఖ్య చెల్లి రమ్య కూడా క్లారిటీ ఇచ్చింది. ఆ బూతులు తిట్టింది తన అక్క అలేఖ్య అని చెబుతూ వీడియో రిలీజ్ చేసింది. ఇంతకీ ఆమె ఈ వీడియోలో ఏం చెప్పిందంటే..?అసలు ఏం జరిగిందో తెలియకుండా చాలా మంది సోషల్ మీడియాలో తమను తిడుతున్నారని రమ్య ఆవేదన వ్యక్తం చేసింది.“అలేఖ్య చిట్టీ పికెల్స్ ఆడియో బయటకు వచ్చింది. చాలా కాంట్రవర్సీ అవుతోంది. న్యూస్ ఛానెల్స్ లో, మీమర్స్ బాగా వైరల్ చేస్తున్నారు. అసలు ఏం జరిగింది? అనేది నేను చెప్పాలి అనుకుంటున్నాను. ఒక ఆడపిల్ల అంత దారుణంగా బూతులు ఎలా తిడుతుంది? అని చాలా మంది అంటున్నారు. దానికి కారణం ఏంటని ఎవరూ ఆలోచించడం లేదు. వన్ సైడ్ గా ఆలోచించి జడ్జ్ చేస్తున్నారు. మాకు రోజు వందల కొద్దీ మెసేజ్ లు చాలా బ్యాడ్ గా వస్తున్నాయి. చాలా మంది పచ్చి బూతులు తిడతారు. వాటిని డిలీట్ చేస్తాం. కొంత మందిని బ్లాక్ చేస్తాం. కానీ, ఆడియో విషయంలో పొరపాటు జరిగింది. మా అక్కను తిట్టిన వ్యక్తికి పెట్టాల్సిన మెసేజ్ పొరపాటు వేరే అబ్బాయికి పెట్టింది. దాన్ని వెంటనే డిలీట్ చేసింది. కానీ, అతడు దాన్ని తనకే పంపించారు అని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ విషయం ముందే చెప్దాం అనుకున్నాం. కానీ, మా వాట్సాప్ కు 35 వేల మందికి పైగా రిపోర్టు కొట్టారు. వాట్సాప్ ఓపెన్ కాలేదు. అందుకే స్పందించలేకపోయాం. మేం బ్యాడ్ మెసేజ్ చేసిన వ్యక్తికి సారీ చెప్పాం. అతడికి, అతడి కుటుంబ సభ్యులకు కూడా క్షమించమని అడిగాం. పొరపాటుగా మెసేజ్ పెట్టడం వల్లే ఈ వివాదం చెలరేగింది” అని చెప్పుకొచ్చింది.ఇక సోషల్ మీడియా ద్వారా ఎంతో నెగెటివిటీ ఎదుర్కొన్నట్లు రమ్య చెప్పుకొచ్చింది. “చాలా మంది పర్సనల్ గా బూతులతో అటాక్ చేశారు. వారి మీద కేసులు పెట్టాలి అనుకున్నాం. కానీ, యువకుల జీవితాలను ఇబ్బందుల్లో పెట్టకూడదని కేసులు పెట్టలేదు. మమ్మల్ని మరీ దారుణంగా తిట్టే వాళ్లను చాలా మందిని బ్లాక్ చేశాం. మరీ కోపం కలిగిస్తే ఎవరైనా తిడతారు. మా అక్క కూడా అలాగే తిట్టింది. మేం ముగ్గురం అమ్మాయిలం. మాకు చెప్పుకోవడానికి ఎవరూ లేరు. మా నాన్న చనిపోయినప్పుడు కూడా కొంత మంది బూతులు తిట్టారు. మా అమ్మానాన్నలను తిడితే తట్టుకోలేకపోయాం. ఎవరైతే మా అక్కను టార్గెట్ చేసి తిట్టారో, వారిని మాత్రమే తను తిట్టింది. అమాయకులు ఎవరినీ తిట్టలేదు. ఇప్పటికైనా అర్థం చేసుకోండి” అని రమ్య చెప్పుకొచ్చింది.

## దండి సత్యాగ్రహానికి నేటితో 95 ఏళ్లు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

1930 ఏప్రిల్ 6 న అరేబియా సముద్ర తీరంలోని దండిలో పిడికెడు ఉప్పును చేతిలోకి తీసుకుని.. బ్రిటిష్ చట్టాలను ఉల్లంఘిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహోజ్వల ఘట్టమిది.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, స్వపరిపాలన, స్వీయ నిర్ణయాలు.... ఇలాంటి పెద్దపెద్ద మాటలు సామాన్యుడికి ఏం అర్థమవుతాయి?

కానీ ఈ మహోన్నత లక్ష్యాలను అందుకోవాలంటే అదే సామాన్యుడు పోరాటం చేయక తప్పదు. మరి వారిని కార్యోన్ముఖుల్ని చేయాలంటే ఏం చేయాలి?.. ఇవీ మహాత్మా గాంధీ మదిని తొలుస్తున్న ఆలోచనలు..! ఆ కార్యసాధకుని కళ్ల ముందు కనిపించింది అద్భుత ఆయుధం. సాధారణ ఉప్పు. ఆ ఉప్పునే నిప్పు కణికగా మార్చి పోరు బాటన సాగడానికి మహాత్ముడు వ్యూహం రచించారు. బ్రిటిష్ ప్రభుత్వం ఉప్పుపై పన్నును భారీగా పెంచింది. దాని తయారీపైనా ఆంక్షలు పెట్టింది. మన నోట్లో మట్టికొట్టే ఈ నిర్ణయం ఒక్కటి చాలు.. బ్రిటిష్ ప్రభుత్వం ఎందుకు వద్దో ప్రజలకు తెలియజెప్పడానికి! పోరులో వారిని భాగస్వాములను చేయడానికి!!

ఏప్రిల్ ఆరో తేదీ ఉదయం 6.30 గంటలకు మహాత్ముడు దండిలో పిడికెడు ఉప్పును పట్టుకొని బ్రిటిష్ సామ్రాజ్య పునాదులు కదిలిస్తున్నట్టు ప్రకటించారు. అప్పటికే ఆయన పాదయాత్ర ప్రపంచం దృష్టిని ఆకర్షించడంతో ఎంతో మంది పాత్రికేయులు అక్కడికి చేరుకున్నారు. న్యూస్ రీళ్లూ తీశారు. దాదాపు అర లక్ష మంది ప్రజలు వచ్చారు. ‘రఘుపతి రాఘవ రాజారాం’ భజనతో ఆ ప్రాంతం మార్మోగింది.

ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ తీరం లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగపడింది

## గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్

నల్లగొండ

భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.నల్గొండ జిల్లా నకిరికల్ పట్టణంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్పూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ ... కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే ‘బాబూజీ’ గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు...

==================================చీచీచీ

## అకాల వర్షాలతో పంట నష్టం -జిల్లా కలెక్టర్ హామీ.

యాదాద్రి

యాదాద్రి జిల్లాలో కురిసిన అకాల వర్షం,ఈదురు గాలులు, వడగళ్ల వానతో, నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. తుర్కపల్లి మండలంలోని దయ్యం బండ తండాలో వడగళ్ల వానకు నష్ట పోయిన వరి చేలు ,మామిడి, ఇతర వాణిజ్య పంటలను కలెక్టర్ రైతులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాలలో , క్షేత్రస్థాయిలో పంటలను, తోటలను పరిశీలిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్ట పోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకొని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు.


## ఐదు లక్షల విలువగల 45 పందులను ఎత్తుకెళ్లిన దొంగలు

చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని బుడ్డ దశరథ కి చెందిన 45 పందులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు.

# రోజా వర్సెస్ షర్మిళ

విజయవాడ, ఏప్రిల్ 5, (న్యూస్ పల్స్)

వైఎస్ జగన్ వర్సెస్ వైఎస్ షర్మిల.. ఈ యుద్ధం మొదలై చాన్నాళ్లవుతోంది. ఈ గొడవలో వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ ఎవరివైపు నిలబడ్డారనే విషయం అందరికీ తెలిసిందే. ఆస్తుల గొడవ, కంపెనీ వాటాల గొడవ.. ఇతరత్రా వైరం కాస్తా చివరకు రాజకీయ వైరంగా మారింది. గతంలో వైసీపీని నిలబెట్టేందుకు అన్న జగన్ ని ముఖ్యమంత్రిని చేసేందుకు షర్మిల ఎంత కష్టపడ్డారో, గత ఎన్నికల్లో వైసీపీ పతనాన్ని ఆమె అంతగా కోరుకున్నారు. ఆ



పంతం నెరవేర్చుకున్నారు. ఓటమి తర్వాత కూడా జగన్ తప్పుల్ని ఎత్తి చూపుతూ షర్మిల అనేక సందర్భాల్లో మీడియాతో మాట్లాడారు. తాజాగా ఆమె వివేకా హత్య కేసుని ప్రస్తావిస్తూ.. ఆయన కుమార్తె సునీతకు ప్రాణ హాని ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్ పై బయట ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు షర్మిల. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారని.. అధికారుల్ని కూడా అవినాష్ రెడ్డి బెదిరిస్తున్నారని చెప్పారు. పరోక్షంగా జగన్ పై కూడా ఆరోపణలు చేశారు షర్మిల.ఇన్నాళ్లూ షర్మిల వ్యాఖ్యలకు వైసీపీ నుంచి పెద్దగా కౌంటర్లు ఉండేవి కావు. ఒకవేళ ఫ్యూచర్ లో అన్న, చెల్లెలు కలిసిపోతే తమ సంగతి ఏంటనే భయంతో చాలామంది వైసీపీ నేతలు షర్మిల వ్యాఖ్యలపై స్పందించేవారు కాదు. కానీ ఇప్పుడు తొలిసారిగా మాజీ మంత్రి రోజా, షర్మిల కామెంట్లపై కాస్త ఘాటుగా స్పందించారు. చంద్రబాబు చెప్పుచేతల్లో ఉన్న ఆమె జగన్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. అసూయ, ద్వేషంతో చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారి షర్మిల రాజకీయాలు చేస్తున్నారని అన్నారు రోజా. వివేకాను తామే చంపామని టీవీల్లో చెప్పినవారిని, అసలు హంతకులను అప్రూవర్లుగా మార్చి, వారికి బెయిల్ వచ్చేలా చేసి, వారిని నిరంతరం కాపాడుతున్నారని, హంతకుల్నే ఇప్పుడు హీరోలుగా చూపిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు మేలు చేయాలన్నదే షర్మిల తాపత్రయం అని, అదే ఆమె లక్ష్యం అని, ఆ విషయం ప్రజలకు పూర్తిగా అర్థమవుతోందని చెప్పారామె. చివరికి జగన్ ని ఇబ్బందిపెట్టడమే షర్మిల అసలు గమ్యం అని అన్నారు.

ప్రస్తుతానికి రోజా వ్యాఖ్యలను షర్మిల సీరియస్ గా తీసుకున్నట్టు లేదు. అయితే ఆ వెంటనే షర్మిల మరోసారి జగన్ ని టార్గెట్ చేస్తూ కౌంటర్లివ్వడం విశేషం. వివేకే హత్య కేసులో జగన్ ని పరోక్షంగా టార్గెట్ చేసిన ఆమె, సరస్వతి పవర్ షేర్ల బదిలీ విషయంలో అన్నను నేరుగా టార్గెట్ చేసి మాట్లాడారు. సొంత అమ్మకి బదిలీ చేసిన షేర్లను ఆయన తిరిగి అడుగుతున్నారని విమర్శించారు. తల్లిపై కేసు వేసిన కొడుకుగా.. మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో మిగిలిపోతారన్నారు. జగన్‌కు విశ్వసనీయత ఉందో లేదో ఆ పార్టీ నేతలు ఆలోచించుకోవాలన్నారు.ఆస్తులు కాజేసిన మేనమామ అంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలకు వైసీపీ కౌంటర్లు రెడీ చేస్తోంది. బహుశా ఆ బాధ్యతను పార్టీ నేతలు రోజాకు అప్పగించినట్టున్నారు. ఇప్పటికే చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ అంటూ రోజా, షర్మిలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ రోజా వ్యాఖ్యలకు షర్మిల స్పందిస్తే అప్పుడు అసలు కథ మొదలైనట్టు. ఇప్పటి వరకూ లైటర్ వే లో ఉన్న వాగ్యుద్ధం ఇక చినికి చినికి గాలివానలా మారే ప్రమాదం ఉంది.

## బాబూ జగ్జీవన్ రామ్ చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

ఇబ్రహీంపట్నం

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బాబు జగ్జీవన్ గారి విగ్రహానికి పుష్పార్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గొప్ప నాయకత్వ గుణాలు కలిగి ఉన్న బాబు జగ్జీవన్ రామ్ భారత సమాజంలో సామాజిక న్యాయం స్థాపనకు అపారమైన కృషి చేసిన మహానుభావుడని, ఆయన చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సామాజిక సమానత్వానికి, పేదల అభ్యున్నతికి పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్ జీవితం, భావితరాలకు ప్రేరణగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఓయూలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

సికింద్రాబాద్

ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల వద్ద ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలకు పైగా పలు మంత్రుల శాఖలకు పనిచేసిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు.

## కిడ్నాప్ కేసులో ఆరుగురు అరెస్ట్ రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు,4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ఫ్రూఫ్ టేప్ స్వాదీనం

తిరుపతి

కిడ్నాప్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రెండు కార్లు, 7 సెల్ ఫోన్లు,4 కత్తులు, ప్లాస్టిక్ రోప్, వాటర్ ప్రూఫ్ టేప్ స్వాదీనం చేసుకున్నారు. అలిపిరి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీలత కేసు వివరాలు వెల్లడించారు. మార్చి 28,29, కాసరం రాజేష్ కుటుంబం కిడ్నాప్ అయింది. కాసరం రాజేష్ తల్లికి 1.5 కోట్ల ధనం వస్తుందని తెలుసుకున్న తోటి స్నేహితుడు భార్గవ్,అరుణ్ కుమార్ తో కలసి పక్కా ప్లాన్ వేసారు. అనుమానం రాకుండా ఇవ్వవలసిన 24 లక్షల రూపాయలు ఇస్తానని నమ్మబలికి కుటుంబాన్ని పిలిపించి కిడ్నాప్ చేసారు. అయితే, బాధితుడు రాజేష్ కిడ్నాప్ వ్యవహారాన్ని పసిగట్టి, కిడ్నాపర్ల నుండి తిరగబడి అయితే పల్లె వద్ద తప్పించుకొని 100 కు కాల్ చేసాడు. అప్రమత్తమైన కిడ్నాపర్లు చిత్తూరు వద్ద రాజేష్ తల్లిని వదిలిపెట్టి, కుటుంబాన్ని మరొక చోట వదిలేసి పారిపోయారు. బాధితుడు రాజేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కిడ్నాపర్లను రేణిగుంట-కడప మార్గంలోని కుక్కల దొడ్డివద్ద అరెస్టు చేశారు. నిందితులు జీవకోనక చెందిన సంగీతం భార్గవ్, తిమ్మినాయుడుపాలెం పంచాయతీ కి చెందిన వట్టి కుంట అరున్ కుమార్, .శ్రీకాళహస్తి మండలం, జోగరాజుపల్లి గ్రామంకు చెందిన దామతోటి సాయి కుమార్, రేణిగుంట మండలం , తిమ్మయ్య గుంట గ్రామం కు చెందిన బలిపాకు మణికంఠ, . ఏర్పేడు మండలం, ఇసుకతగేలి హరిజనవాడ కు చెందిన చీరాల ప్రకాష్, పెళ్లకూరు మండలం,చిల్లకూరు హరిజనవాడ కు చెందిన సిరియల గణేష్. కిడ్నాపర్ల వద్ద మత్తును కలిగించే ఇంజక్షన్లు ఉన్నట్లు గుర్తించాం. ఈ కిడ్నాప్ వ్యవహారంలో మత్తు ఇంజక్షన్లు వినియోగించలేదు. అరుణ్ కుమార్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో మర్డర్ కేసు, వారణాసి ఎటిఎం కేసు, రామకుప్పం,సంబేపల్లి లో కిడ్నాప్ కేసులు వున్నాయి. భార్గవ్ పై ఈస్ట్ పోలీస్ స్టేషన్ లోమర్డర్ కేసు, రామకుప్పం కిడ్నాప్ కేసు వుంది. సాయికుమార్ పై దొంగతనం కొట్లాట కేసులు ఉన్నాయి. అరెస్టు చేసిన వారిని రిమాండ్ పంపుతున్నాం. కస్టడీకి తీసుకొని మరింత లోతుగా విచారణ చేస్తామని ఆమె వెల్లడించారు.

## రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసి నడుద్దాం,,,

చమర్తి నీ కలిసిన టిడిపి కౌన్సిలర్లు

రాజంపేట పార్లమెంట్ టిడిపి క్యాంప్ కార్యాలయం,,

రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కి ,రాజంపేట ప్రజలకు మంచి సదుపాయాలు కల్పించేందుకు కలిసి పని చేద్దాం అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మున్సిపల్ కౌన్సిలర్లకు సూచించారు. శనివారం రాజంపేట క్యాంప్ కార్యాలయం నందు పలువురు కౌన్సిలర్లు చమర్తి నీ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేట ప్రజల సౌకర్యార్థం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి రాజంపేట నా అభివృద్ధి పథంలో నడిపించాలంటే అందరం కలిసి నడవవలసిన పరిస్థితి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని, అయితే మన రాజంపేట మున్సిపాలిటీ కూడా అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలంటే అది కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమని, ఏ నాయకుడికైనా తమకు అవకాశం ఇచ్చిన ప్రజలకు న్యాయం చేసినప్పుడే భవిష్యత్తులో మనుగడ ఉంటుందని, అలాగే రాజంపేట మున్సిపాలిటీ నీ గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీరం చేసిందని, అభివృద్ధి పక్కదారి పట్టిందని, కాబట్టి అభివృద్ధి చేసే ప్రభుత్వానికి అండగా నిలిస్తే రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవచ్చని, ప్రజలకు మంచి సేవలు అందిస్తే నాయకులుగా గౌరవం పెరుగుతుందని ఆయన తెలియజేశారు. రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తమ కట్టుబడి ఉన్నామని అందరం కలిసి రాజంపేట మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

==================================

## ప్రవీణ్ పగడాలను అవమానపరచడం సరికాదు

-కేఏ పాల్

మృతి చెందిన ప్రవీణ్ పగడాలను అవమానంపర్చడం సరికాదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ప్రవీణ్ కేసులో జర్నలిస్టులు అతి ఉత్సాహం ప్రదర్శించడంపై ఆయన మండిపడ్డారు. ఐజి వీడియోలు విడుదల చేశారని ఓ జర్నలిస్ట్ చెప్పడం అనంతరం తాను ఎలాంటి వీడియోలు విడుదల చేయలేదని ఐజి స్పష్టం చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రవీణ్ పగడాల కేసును సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇక తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా రేవంతు తన తీరును మార్చుకొని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని హెచ్సీయూ భూములను విక్రయించడం మానుకోవాలని సూచించారు. ఇటీవల కొన్ని సందర్భాలలో తన పేరుని బండి సంజయ్ వ్యాఖ్యానించడంపై కేఏ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అధ్యక్ష పోస్టును నేనే పికించానని హెచ్చరించారు. కలిసి పని చేద్దాం రాష్ట్రంలో అభివృద్ధిని చేద్దామని బండి సంజయ్ కు సూచించారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఓటుకు నోటు కేసులో ఏ 1, ఏ2 లను అరెస్టు చేయిస్తానని అన్నారు

# విస్తరణ... ఇంకా ఉంది...

హైదరాబాద్, ఏప్రిల్ 5

ఈసారి కచ్చితంగా జరుగుతుంది అనుకున్న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా పడిపోయింది.. డైలీ సిరియల్ లా వ్యవహారంనడుస్తోవది. కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు తెరపైకి వచ్చాయి. మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితి మారింది. దీంతో, కొత్త జాబితా కోసం పార్టీ నేతలు మళ్లీ కసరత్తు ప్రారంభించారు, మరో ఇద్దరి పేర్లు చర్చలోకి వచ్చాయి.రాష్ట్ర కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా, సామాజిక, ప్రాంతీయ సమీకరణల ఆధారంగా నలుగురిని ఎంపిక చేసేందుకు గత నెలలో ఢిల్లీ(లో నిర్ణయం జరిగింది. ఉగాది సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌తో సమావేశంలో కూడా విస్తరణ గురించి సూచనలు ఇచ్చారు. కానీ, రాహుల్ గాంధీ కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇప్పటికే కొమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా, ఆయన సోదరుడికి మరోసారి అవకాశం ఇవ్వడం ఎందుకని రాహుల్ ఆరా తీశారు. అయితే, రాజగోపాల్‌కు పార్టీలో చేరినప్పుడే మంత్రి పదవి హామీ ఇచ్చామని నేతలు వివరించినప్పటికీ, తుది నిర్ణయం కోసం వేచి చూడాలని రాహుల్ సూచించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ సంచలనంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, వాటికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సామాజికవర్గాల వారీగా కూడా పలువురు నేతలు ఢిల్లీలో లాబీయింగ్‌ను తీవ్రతరం చేశారు. ఇప్పటివరకు సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వట్టిక శ్రీహరి, వివేక్ పేర్లు ఖరారైనట్లు ప్రచారం జరిగినా, రాహుల్ అభ్యంతరంతో ఈ జాబితాలో మార్పులు సంభవించే సూచనలు కనిపిస్తున్నాయిసీనియర్లు, సామాజిక అంశాలు, జిల్లాల ప్రాతినిధ్యం వంటి అంశాలు తెరపైకి రావడంతో విస్తరణ జరగడానికి బ్రేక్ పడినట్లయింది.

# ఇక మారనున్న దివిసీమ

విజయవాడ, ఏప్రిల్ 5,

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజిల్లా నాగాయలంకలోని క్షిపణి పరీక్షా కేంద్రం నిర్మాణం ఎప్పుడు మొదలుకానుందనే దానిపై ఇప్పటి వరకు స్పష్టత లేదు.పధ్నాలుగేళ్ల కిందట ఆంధ్రప్రదేశ్‌కు మంజూరైన ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడంలో ఆలస్యమైంది. ఓ దశలో గుజరాత్‌కు తరలిపోనుందనే ప్రచారం కూడా జరిగింది.అయితే, ఆరు నెలల కిందట ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరిగిన కేంద్రమంత్రివర్గ భద్రత కమిటీ ఈ ప్రాజెక్టు ఏపీలోనే నిర్మించనున్నట్లు స్పష్టం చేయడంతో ఇక్కడి నుంచి ప్రాజెక్టు వెళ్లిపోతుందనే సందేహాలు తొలగిపోయాయి.ఇక మిస్సైల్ టెస్టింగ్ సెంటర్ నిర్మాణం ఏపీలోనే కానుందనే నిర్ధరణ ఆ కమిటీ సమావేశం తర్వాత వచ్చింది. కానీ, ప్రాజెక్టు శంకుస్థాపన ఎప్పుడంటే మాత్రం దాదాపు ఆరునెలలుగా రాష్ట్ర స్థాయిలో ఎవరూ సరిగ్గా చెప్పడం లేదు. మరోవైపు డిఫెన్స్ వర్గాలు దీనిపై ఏమీ మాట్లాడలేమని అంటున్నాయి.దేశ రక్షణ అవసరాల దృష్ట్యా ఒడిశాలోని బాలాసోర్‌కు తోడుగా మరో మిస్సైల్ టెస్టింగ్ సెంటర్ నిర్మాణం అవసరమని భావించిన కేంద్ర ప్రభుత్వం 2011లో ఆంధ్రప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టును కేటాయించింది. అప్పట్లోనే ఈ కేంద్రం నిర్మాణానికి కృష్ణా జిల్లా దివిసీమలోని నాగాయలంక మండలం గుల్లలమోద గ్రామ పరిధిని అనువైన ప్రాంతంగా గుర్తించారు.ఈ గ్రామం సముద్రతీర ప్రాంతం కావడం, చుట్టుపక్కల ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో జనావాసాలు లేకపోవడంతో క్షిపణి ప్రయోగాలకు అనుకూలంగా ఉంటుందని నిర్ణయించారు.

మిస్సైల్స్ టెస్ట్‌లు చేసిన క్రమంలో శకలాలు సముద్రంలోనే పడిపోతాయనీ, ఎవరికీ ఎలాంటి ప్రమాదం ఉండదనీ పర్యావరణానికి కూడా విఘాతం ఉండబోదని అప్పట్లో నిర్ణయించారు.ఈ క్రమంలో 2012లో ఈ ప్రాజెక్టుకు భూములను కేటాయించాల్సిందిగా డీఆర్‌డీవో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వాన్ని కోరిందిఅయితే, ఆనాడు సమైక్యాంధ్రప్రదేశ్‌లో నెలకొన్న విభజన ఉద్యమాల నేపథ్యంలో భూములపై పాలకులు దృష్టి సారించలేదు. దాంతో దాదాపు ఐదేళ్ల పాటు ఈ ప్రాజెక్టుపై కదలిక రాలేదు.

నాగాయలంక మండలం గుల్లలమోద

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తర్వాత 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు కోసం 381.61 ఎకరాల భూమిని డీఆర్‌డీవో (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్)కు కేటాయించారు.

అయితే ఈ భూములు కేటాయించిన ప్రాంతంలో మడ అడవులు ఉండటంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో నాటి ప్రభుత్వం ఆ భూములకు బదులుగా గణపేశ్వరం పరిధిలోని 381.61 ఎకరాల రెవెన్యూ భూమిని అటవీ శాఖకు అప్పగిస్తూ, జీవో 1352 ఇవ్వడంతో భూ సమస్య తొలగింది.ఆ తర్వాత 2017లోనే కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి తొలి దశ అనుమతులు వచ్చాయి.2018లో సీఆర్‌జెడ్ నుంచి కూడా మినహాయింపు తీసుకున్నారు. 2019లో పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి రెండో దశ అనుమతులు లభించగా, 2020?21లో ఆ స్థలాన్ని డీఆర్‌డీవో స్వాధీనం చేసుకొని ప్రహరీని, ప్రవేశ ద్వారాన్ని, ఓ భవనాన్ని నిర్మించింది.ప్రహరీ, భవనం నిర్మాణం తర్వాత నుంచి అంటే దాదాపు మూడేళ్లుగా ప్రాజెక్టుపై ఎలాంటి పురోగతీ లేకుండా పోయింది. దీంతో ఓ దశలో ఈ ప్రాజెక్టు గుజరాత్‌కి తరలిపోనుందనే ప్రచారం కూడా జరిగింది.గతేడాది 2024 అక్టోబర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ భద్రత కమిటీ నాగాయలంక మండలంలోని గుల్లలమోదలోనే క్షిపణి ప్రయోగ పరీక్షా స్థావరం ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో ఇక ఇక్కడే ఉంటుందనే స్పష్టత వచ్చింది వైఎస్సార్‌సీపీ హయాంలో 2019?24 మధ్య ప్రాజెక్టు జాప్యం, తరలిపోతుందని జరిగిన ప్రచారంపై ఆ ఐదేళ్ల పాటు అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా చేసిన సింహాద్రి రమేశ్ బాబు చెబుతున్నారు.వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే డీఆర్‌డీవో స్థలాన్ని అప్పగించామని, 2021లోనే భవన నిర్మాణాలు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. ఆ ప్రాజెక్టు పనులు మొదలుపెట్టాలని సంబంధిత రక్షణశాఖ అధికారులకు తనతో పాటు ఎంపీ మిథున్ రెడ్డి చాలాసార్లు విజ్ఞప్తి చేశామని తెలిపారు. కారణాలు తెలియదు కానీ, పనులు మాత్రం మొదలు కాలేదని రమేశ్ బాబు తెలిపారు.పనులు ఎవరి హయాంలో జరిగినా ఆ ప్రాంతానికి మేలు జరిగితే చాలని ఆయన అన్నారు.ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే కీలకమైన క్షిపణుల పరీక్షలు ఇక్కడి నుంచే చేస్తారు.అలాగే డీఆర్‌డీవో ఆవిష్కరించే అనేక రకాల మిస్సైల్స్‌ను పరీక్షిస్తారు.దూరప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే బాలిస్టిక్ మిస్సైల్స్‌తో పాటు క్రూజ్ మిస్సైల్స్, యాంటీ మిస్సైల్స్ సిస్టమ్స్ వంటివి పరీక్షిస్తారు.మిస్సైల్ గైడెన్స్ సిస్టమ్స్, ప్రొపల్షన్ సిస్టమ్స్‌తో పాటు అనేక కీలక సాంకేతిక విభాగాలు ఇక్కడ ఏర్పాటు చేస్తారు.మిస్సైల్స్‌ను పరీక్షించిన సందర్భంలో డేటాను విశ్లేషించేందుకు కంప్యూటర్ ఆధారితంగా సిమ్యులేషన్ వ్యవస్థలనూ ఉపయోగించుకుంటారు.ఈ మేరకు ఇక్కడ టెస్టింగ్ అవసరాలకు సంబంధించిన యూనిట్లను, బ్లాక్‌లను నిర్మించాల్సి ఉంది. కాగా, డీఆర్‌డీవో చైర్మన్‌గా 2021లో ఇక్కడికి వచ్చి పరిశీలించిన ప్రస్తుత రక్షణశాఖ సలహాదారు సతీశ్ రెడ్డి క్లారిటీ ఇచ్చారుపనుల మొదలుపై స్పష్టత వచ్చిన తర్వాత వివరంగా మాట్లాడతాననీ, మొత్తంగా క్షిపణి పరీక్షా కేంద్రం నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని ఆయన అన్నారు.వాస్తవానికి ఈ ఏడాది తొలినాళ్లలో జనవరిలో ప్రధాని మోదీ విశాఖపట్నం పర్యటన సందర్భంలోనే ఆయనతో వర్చువల్‌గా ఈ కేంద్రానికి శంకుస్థాపన చేయించడానికి అన్ని ఏర్పాట్లు చేశామనీ, అయితే చివరి నిమిషంలో రద్దు అయిందని మచిలీపట్నం ఆర్డీవో స్వాతి బీబీసీకి తెలిపారు.అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు కావటంతో ఆయనే స్వయంగా వచ్చి శంకుస్థాపన చేస్తారని, అందువల్లనే అప్పుడు వాయిదా పడిందన్న సమాచారం తమకు వచ్చిందని ఆర్డీవో చెప్పారు.ఈ నెలలో అమరావతి పునర్మిర్మాణ పనులకు మోదీ వస్తే అప్పుడేమైనా ఇక్కడికి కూడా వస్తారా.. లేదంటే అక్కడి నుంచే వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారా? అనే దానిపై తమకు ఇంకా స్పష్టత లేదని ఆర్డీవో పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టుతో దివిసీమ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు.ఈ ప్రాజెక్టు తరలిపోతుందన్న ప్రచారంతో ఆందోళన చెందామని కానీ, ఇక్కడే నెలకొల్పుతారని గత అక్టోబర్‌లో స్పష్టత రావడంతో ఎప్పుడు శంకుస్థాపన చేస్తారా అని ఎదురు చూస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎప్పుడు పనులు మొదలు పెడతారనే దానిపై ఇంకా స్పష్టత లేదని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి బీబీసీతో అన్నారు.ప్రాజెక్టు రాకతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెంది, ఎంతోమందికి జీవనోపాధి లభిస్తుందని బాలశౌరి అన్నారు.ప్రాజెక్టుకు సంబంధించిన ఏ సమాచారం కూడా ఇప్పుడు మీడియాకి ఇవ్వలేమని కల్నల్ సమీర్ శర్మ అన్నారు.కాగా, విశాఖ డీఆర్‌డీవో (రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ), ఎన్ఎస్‌టీఎల్ (నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీ) అధికారులు ఈ విషయంపై మాట్లాడేందుకు సుముఖత చూపలేదు.

===================

# బనకచర్లపై సుప్రీంకు టీ సర్కార్

హైదరాబాద్, ఏప్రిల్ 5

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై తెలంగాణ సర్కారు గరం గరం అవుతోంది. ఆ రాష్ట్రంలో నిర్మించనున్న ప్రాజెక్టులపై న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది. దీనిపై స్టాండింగ్ కమిటీ, ఏజీతో నీటిపారుదల శాఖ మంత్రి చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో ఈ కీలక నిర్ణయం వెల్లడించే ఛాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కృష్ణా నదిపై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి నీటి కొరత లేని ఆంధ్రప్రదేశ్ చూడాలని సీఎం చంద్రబాబు కలలుకంటున్నారు. ఈ ఆలోచనలపై తెలంగాణ సర్కారు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. నిబంధనలు పాటించకుండా ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఇష్టం వచ్చినట్టు ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఫుల్ ఫైర్ అవుతోంది. దీన్ని నిలువరించేందుకు ప్రాజెక్టులను అడ్డుకునేందుకు సిద్ధమవుతోంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్,బనకచర్ల ప్రాజెక్టు రూల్స్‌ను అతిక్రమించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తుందని చెప్పి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ మేరకు అధికారులు, ఏజీ, స్టాండింగ్ కమిటీతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంప్రదింపులు జరుపుతున్నారు. తెలంగాణ నీటిని అక్రమంగా వాడుకోవడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకురానున్నారు. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసేలా బనకచర్ల ప్రాజెక్టు ఏపీ రూపొందిస్తోందని ఉత్తమ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని బొల్లపల్లి రిజర్వాయర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ సీమకు తరలిస్తారని వెల్లడించారు. కేంద్ర జల వనరుల సంఘం, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ, ఎపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ఇది 1980లో జీడబ్ల్యూడీటీ ట్రైబ్యునల్ ఉత్తర్వులు, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టాలను అతిక్రమించినట్టేనని అభిప్రాయపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఇప్పటికే తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం స్పందించిందని ఉత్తమ్ వెల్లడించారు. పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖ నిపుణుల కమిటీ ఆదేశాలు జారీ చేసినట్టు వివరించారు. తమ పోరాట ఫలితంగానే ఆ ప్రాజెక్టును ముందున్న స్థితికి తీసుకురావాలని ఆదేశించినట్టు పేర్కొన్నారు. ఆ ప్రాజెక్టు విషయంలో ఇంత జరిగినా ఆంధ్రప్రదేశ్ వెనక్కి తగ్గడం లేదని అందుకే కోర్టుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల భద్రచలం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఉత్తమ్. అందుకే వాటిని ఎన్ని పోరాటాలు చేసైనా అడ్డుకుంటామన్నారు. గత పదేళ్లుగా తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వీటిని సరిగా డీల్ చేయలేదని ఆరోపించారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు చేశాయని అన్నారు. ఇకపై అలా జరగదని స్పష్టం చేశారు.

# వైసీపీకి కొత్త కష్టాలు

విజయవాడ, ఏప్రిల్ 5,

వైఎస్సార్ కాంగ్రెస్పార్టీకి కొత్త కష్టం ప్రారంభమైంది. కేంద్రానికి ఆ పార్టీ వ్యతిరేకమైంది. ఇందుకు వక్ఫ్ సవరణ బిల్లు కారణమైంది. కేంద్ర ప్రభుత్వం గత కొద్ది రోజులుగా ఈ బిల్లు సవరణకు ప్రయత్నిస్తూనే ఉంది. కానీ ఎట్టకేలకు అది సాకారం అయ్యింది. పార్లమెంటు ఉభయ సభల్లో సైతం ఆ బిల్లు ఆమోదం పొందింది. అయితే ఏపీకి సంబంధించి టిడిపి తో పాటు జనసేన మద్దతు తెలిపాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం వ్యతిరేకించడంతో



పాటు వ్యతిరేకంగా ఓటు వేసింది కూడా. సహజంగానే ఇది కేంద్రానికి మింగుడు పడని విషయం. అందుకే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్రం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ లో సైతం ఆందోళన వ్యక్తం అవుతోంది. పాత కేసులను తిరగతోడే అవకాశం ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే వైసీపీపై విరుచుకుపడుతోంది. దీనికి కేంద్రం తోడైతే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.వాస్తవానికి 2014 నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితోఎటువంటి శత్రుత్వం పెంచుకోలేదు. 2014లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. అయితే ఏపీలో మాత్రమే టిడిపిని వ్యతిరేకించింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని పల్లెత్తు మాట అనలేదు. పైగా స్నేహాన్ని కొనసాగించింది. నాడు ప్రత్యక్షంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు కొనసాగించింది బిజెపి. కానీ తెర వెనుక అదే స్నేహం వైసిపి తో సైతం కొనసాగించిందన్న విమర్శ ఉంది. అప్పట్లో అందుకే చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇలా టిడిపి బయటకు వెళ్లిందో లేదో బిజెపితో బాహటంగానే స్నేహం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆ పార్టీ బిజెపికి మిత్రపక్షంగానే కొనసాగింది. అయితే ఎక్కడ అధికారికంగా జరగలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనారిటీల మద్దతు ఉంది. బిజెపితో బహిరంగంగా వ్యవహరిస్తే ముస్లిం మైనారిటీలు దూరం కావడం ఖాయం. దానికి భయపడే మొన్నటి ఎన్నికల్లో బిజెపి పొత్తు ప్రతిపాదనను కూడా జగన్మోహన్ రెడ్డి తిరస్కరించారు. అటు బిజెపి సైతం చివరి వరకు వేచి చూసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోకపోవడంతోనే తెలుగుదేశంతో జతకట్టేందుకు సిద్ధపడింది. అయితే గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాల స్వేచ్ఛ ఇచ్చింది బిజెపి. కానీ అటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈరోజు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం మాత్రం ఆలోచించాల్సిన విషయమే.ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తరువాత లోక్సభ స్పీకర్ ఎన్నిక విషయంలో బిజెపి అడగకముందే మద్దతు ప్రకటించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. చాలా రకాల బిల్లుల ఆమోదానికి మద్దతు ఇచ్చింది కూడా. మొన్నటికి మొన్న డి లిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని స్టాలిన్ నేతృత్వంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశానికి హాజరైతే బిజెపికి వ్యతిరేక ముద్ర పడుతుందని భావించిన జగన్మోహన్ రెడ్డి అటువైపు చూడలేదు. మద్యేమార్గంగా కేంద్రానికి లేఖ రాసి ఊరుకున్నారు. కానీ అటువంటి జగన్మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలకు విప్ జారీచేసి మరి వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించడం అంటే చిన్న విషయం కాదు. దీనిపై బిజెపి అగ్రనేతలు ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ఇకనుంచి జగన్మోహన్ రెడ్డి విషయంలో ఉదాసీనంగా వ్యవహరించకూడదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

=============

# ఆరుగురు కుటుంబ సభ్యులు అదృశ్యం

సికింద్రాబాద్

బోయిన్ పల్లి ఠాణా పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరు మంది వ్యక్తులు అదృశ్యం అయ్యారు. న్యూ బోయిన్ పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసం ఉండే మహేష్, ఉమా దంపతులు తమ ముగ్గురు పిల్లలతో పాటు సంధ్య అనే మరొక కుటుంబ సభ్యురాలు కూడా అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మహేష్ బోయిన్పల్లి లో నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్ గా పనిచేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన బిక్షపతి సోదరి ఉమా వాళ్ళ ఇంటికి నిన్న ఉదయం వెళ్ళింది. మహేష్ ఉమా దంపతులు తమ పిల్లలైన రిషి, చైతు, శివన్ లతో పాటు సంధ్యను కూడా తమతోపాటు బయటకు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆరు మంది కుటుంబ సభ్యులు బయటకు వెళ్లినట్లు ఇంటి యజమాని ఫిర్యాదుదారుడు బిక్షపతి కి చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒకేసారి ఆరు మంది కుటుంబ సభ్యులు ఇంటి నుండి బయటకు వెళ్లి ఆటో బుక్ చేసుకుని బోయిన్పల్లి నుండి ఇమ్లీబన్ బస్ స్టాప్ వరకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఇమ్లీబన్ బస్ స్టాప్ నుండి ఈ ఆరు మంది ఎటు వెళ్లారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యం కింద కేసు నమోదు చేసుకున్న బోయిన్పల్లి పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా ఆరు మంది కుటుంబ సభ్యుల ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మృతి చెందిన బీటెక్ విద్యార్థి

హైదరాబాద్

సీఎంఆర్ కాలేజీలో నిర్వహించిన టోర్నమెంట్లో క్రికెట్ ఆడుతూ ఖమ్మం జిల్లాకు చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి కుప్పకూలాడు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. కళ్ల ముందే తమ స్నేహితుడు మృతి చెందడంతో తోటి విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురైయాడు.

# కనకదుర్గమ్మ వారధిపై రోడ్డు ప్రమాదం

తాడేపల్లి

తాడేపల్లి విజయవాడ కనకదుర్గమ్మ వారధి పై శనివారం తెల్లవారుజామున భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు వెనుక నుండి టాటా ఏస్ వాహనాన్ని ఢీ కొట్టింది. ఘటనలో వారధి రెయిలింగ్ వాల్ డ్యామేజ్ అయింది. టాటా ఏస్ వాహనం నుజ్జు నుజ్జు అయింది. బస్సుకు పాక్షికంగా దెబ్బతిన్నది.

# టన్నెల్ వెంటిలేషన్ పనులు కొనసాగింపు మట్టి తవ్వకాలు వేగవంతం..

## డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగింపు..

## ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

నాగర్ కర్నూలుశనివారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సొరంగం లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి పర్యవేక్షించారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎల్ ఎల్ బీసీ సొరంగనీ లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ,నిరంతరాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఊవె అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ,సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు.శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగిస్తున్నట్లు, వివరించారు .ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పూర్తి సహాయాన్ని అందిస్తాం

బద్వేలు

బద్వేల్ నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పలు చోట్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారని తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులు ధైర్యంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని, రైతుల కోసం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు. ఇప్పటికే నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను సైతం ఆదేశించినట్లు పేర్కొన్నారు. మరియు ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడుతో మాట్లాడడం జరిగింది త్వరలోనే రైతులకు న్యాయం చేయాలని కోరడమైనది.

# ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డుల దరఖాస్తుకు అవకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 5,

తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ కేవైసీ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. వాస్తవానికి మార్చి 31 తేదీ వరకే ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం మరో నెల పొడిగింపు ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఊరట కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకత నిర్ధారించడంతో పాటు అనర్హులకు కార్డుల ఏరువేతపై కేంద్రం ఫోకస్ చేస్తుంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద రేషన్ కార్డుదారులకు పలు రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉచిత బియ్యం అందిస్తున్నాయని తెలిసిందే. మార్చి 31లోగా ఈకేవైసీ పూర్తి చేయని వారికి రేషన్ కార్డులు రద్దు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సర్వర్ల ప్రాబ్లమ్ ఉండటం, లబ్దిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమం దూరం కావొద్దని భావించి కేంద్రం ఏప్రిల్ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెలాఖరులోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు గతంలో పలుమార్లు గడువు పొడిగించింది. ఇటీవల ఏప్రిల్ 30 తేదీ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. ఈకేవైసీ ప్రక్రియ కోసం డెడ్ లైన్ పొడిగించడం ఇది నాలుగోసారి అని, ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్న వారికి ఇక భవిష్యత్తులోకి గడువు పొడిగింపు ఉందని కేంద్రం స్పష్టం చేసింది. పారదర్శకత కోసం, అక్రమాలు అరికట్టేందుకు చేసే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోవడం లబ్ధిదారుల నిర్లక్ష్యమని అధికారులు అంటున్నారు. ఏప్రిల్ 30 తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేసుకున్న రేషన్ కార్డుదారులు మాత్రమే ప్రయోజనాలు పొందనున్నారు. తరువాత ఈకేవైసీ పూర్తి చేసుకోని రేషన్ కార్డు దారులకు బియ్యం, సహా రేషన్ సరుకులు అందించరు. అలాంటి రేషన్‌కార్డులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది.

ఈ ఈకేవైసీ ప్రక్రియను డీలర్లను సంప్రదించి పూర్తి చేయవచ్చు. గడువు ముగుస్తుందని మార్చి నెలాఖరులో రేషన్ షాపులకు క్యూ కట్టడం, ఆన్ లైన్ పోర్టల్ లో ప్రయత్నించడంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ప్రభుత్వం మరో నెలల రోజులు ఈకేవైసీ గడువు పొడిగించింది. రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించి వ-ఐజఅ ప్రక్రియను సులభంగా చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. చివరి తేదీ వరకు ఎదురుచూడకుండా వీలు చూసుకుని, సాధ్యమైనంత త్వరగా రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని కార్డు రద్దు అవకుండా, లేక రేషన్ సరుకులు నిలుపుదల చేయకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా తప్పకుండా ఈకేవైసీ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరులోగా చేసుకుని లబ్ధిదారులు కేంద్రం, రాష్ట్రం అందిస్తున్న ప్రయోజనాలను పొందాలని సూచించారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ నెల నుంచి సన్న బియ్యం అందిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిసిందే. కొత్త రేషన్ కార్డులకు సైతం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని.. అప్లికేషన్లు పరిశీలించి జారీ చేస్తూనే ఉంటామన్నారు. రెండు రకాలుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది ప్రభుత్వం. ఇదివరకే ఉన్న వారి కార్డులను సైతం అప్ డేట్ చేసి ఏటీఎం, పాన్ కార్డు తరహాలో ఉండే కార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల తెలిపారు.

# నల్లగొండ జిల్లాలో జోరుగా నకిలీ మద్యం

నల్లగొండ ఏప్రిల్ 5 (న్యూస్ పల్స్)



నాన్‌డ్యూ టీ పెయిడ్(ఎన్‌డిపి)మద్యం విక్రయాలకు అడ్డా బ్రాండెడ్ బాటిల్స్ మూతలు తీయడం.. తక్కు వ ధర లిక్కర్ కలవడం.. మళ్ళీ యధావిధిగా బా టిల్స్ తయారు చేయడం.. ఇదంతా కొందరు ని పుణులు చేసే పని. ఈ తతంగాన్ని గతంలో పోలీసులు ఛేదించారు. కట్టడిచేసే ప్రయత్నం చేశా రు. కానీ ఇప్పుడు ఏకంగా స్పిరిట్, అందులో క లిపే లిక్విడ్స్‌తోనే బ్రాండెడ్ మద్యం తయారీ చే స్తున్నారు. ఇందులో నైపుణ్యత సాధించిన కొం దరు కేటుగాళ్ళు స్పిరిట్‌ను ఖరీదైన లిక్కర్‌లో నింపి యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని మారుమూల వైన్స్‌షాపు లు, బెల్ట్‌షాపులను టార్గెట్‌గా చేసుకొని నకిలీ మ ద్యం దందా సాగిస్తున్నారు. గత కొన్నేళ్ళుగా ఈ దందా సాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. వ్యవసాయ క్షేత్రాలు, తోటలను అడ్డాగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా నకిలీమ ద్యం తయారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తయారీకి పెట్టుబడి పెట్టడం.. తయారుచేసిన బాటిల్స్ పెద్దమొత్తంలో తరలిస్తూ విజయవాడకు చెందిన ఓ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచా రం.నల్లగొండ జిల్లాలోని కనగల్, నాంపల్లి మం డలాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు విజయవాడ కు చెందిన సూత్రధారితో చేతులు కలిపి దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వేసి మెరుపుదాడులు చేయడంతో నకిలీ మద్యం దందా వ్యవహారం బట్టబయలైంది. కనగల్ మండలం, యడవల్లికి చెందిన ఓ పార్టీ నేత భార్గవ్ ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ఆయన నుంచి సమాచారం సేకరించి నాంపల్లి మండలం, గానుగుపల్లిలో పండ్ల వ్యాపారి రమేష్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో దాడులు చేసి 1500 లీటర్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో దాచిన స్పిరిట్‌ను పట్టుకున్నారు. ఈ వ్యవహారాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకొని అసలు సూత్రధారులు, పాత్రధారులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీగంతా లాగి అసలు డొంకను కదిలించేందుకు కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. స్పిరిట్‌తో బ్రాండెడ్ మద్యం తయారీ చేస్తున్నట్లు కేటుగాళ్ళు ఒప్పుకోవడం.. వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకే విక్రయాలు చేసినట్లు చెప్పడంతో ఖరీదైన మందు తాగిన మందుబాబులు తాము తాగింది స్పిరిటా? అంటూ భయపడిపోతున్నారు.వ్యవసాయ క్షేత్రాలు, బత్తాయితోటలను సేఫ్‌జోన్‌లుగా ఎంచుకున్న కేటుగాళ్ళు స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారీ చేస్తున్నారు. జిల్లాలోని పలుప్రాంతాల్లో ఈ దందా సాగుతున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్ మండలంలో.. మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి, మర్రిగూడ, చండూరు తదితర ప్రాంతాల్లో దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. లోతైన గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో స్పిరిట్‌ను ఉంచి అవసరమైనప్పుడు బయటకు తీస్తూ లిక్కర్ తయారుచేయడం.. అక్కడి నుండి గుట్టుచప్పుడు కాకుండా వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకు సప్లయి చేస్తున్నట్లు పోలీసు విచారణలో వెల్లడైనట్లు సమాచారం.ఎన్‌డిపి మద్యం.. నకిలీమద్యం.. సీసాల మూతలు పీకి నీళ్ళు కలిపి మందు తయారు చేయడం.. నాటుసారా తయారీ.. వంటి ఘటనలు జరుగకుండా ఎక్సైజ్ శాఖ నిరంతరం నిఘా పెట్టాలి. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కట్టడిచేసే పనిలో నిమగ్నం కావాలి. కానీ తాజా పరిస్థితులు చూస్తుంటే నల్లగొండ జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనితీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ మద్యం తయారీని గుట్టురట్టు చేసే వరకు ఎక్సైజ్ శాఖ ఏమాత్రం శ్రద్ధ వహించకపోవడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. తయారీదారులు.. విక్రయదారులపై తూతూ మంత్రంగా దాడులు చేసి 'మమ' అనిపిస్తున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో స్పిరిట్, లిక్విడ్స్‌తో పెద్ద మొత్తంలో బ్రాండెడ్ బాటిల్స్ తయారుచేస్తుంటే ఎక్సైజ్ అధికారులు మొద్దునిద్రపోతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి నకిలీ మద్యం తయారీని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అనంతగిరిలో 500 ఏళ్ల నాటి శిలాశాసనాలు

వికారాబాద్, ఏప్రిల్ 5, (

భారత దేశం అనేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు పుట్టినిల్లు. దేశాన్ని పాలించిన అనేక మంది రాజులు దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. అయితే వాటికి సంబంధించిన ఆనవాళ్లు అప్పుడప్పుడు బయట పడుతున్నాయి. తాజాగా తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల జిల్లా అనంతగిరిలోని నరసింహులగుట్ట వద్ద భారత పురావస్తు సర్వే సంస్థ బృందం 1517 అఇ నాటి 500 సంవత్సరాల పురాతన తెలుగు శిలా శాసనాన్ని కనుగొంది. ఈ శాసనం స్థానిక హిందూ దేవతలను స్తుతిస్తూ, అనంతగిరి కొండపై విష్ణు ఆలయ నిర్మాణాన్ని నమోదు చేస్తుందని అధికారులు వెల్లడించారు. ఈ ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్‌లోని లంకమల రిజర్వ్ ఫారెస్ట్‌లో 800 నుండి 2000 సంవత్సరాల నాటి శాసనాలు కనుగొన్న కొన్ని నెలల తర్వాత జరిగింది. ఈ సర్వేలో మెగాలిథిక్ కాలం (ఇనుప యుగం) నాటి శిలా కళాఖండాలు కూడా బయటపడ్డాయి. మూడు శిలా ఆశ్రయాలు కనుగొనబడ్డాయి, వీటిలో ఒకదానిలో జంతువులు, రేఖాగణిత నమూనాలు, మానవ బొమ్మలతో కూడిన చరిత్రపూర్వ చిత్రాలు ఉన్నాయిఈ చిత్రాలు 2500 ఃఅ నుంచి 2వ శతాబ్దం మధ్య కాలానికి చెందినవని, ఎరుపు ఓచర్, కయోలిన్, జంతువుల కొవ్వు, పిండిచేసిన ఎముకల వంటి సహజ పదార్థాలతో రూపొందినవని తెలిపారు. ఇటీవలి కాలంలో ఇది అతిపెద్ద పురావస్తు ఆవిష్కరణగా పరిగణించబడుతోంది. తెలంగాణ రాష్ట్రం శాసనాలు, శిలా కళల పరంగా సుసంపన్నమైన చరిత్రను కలిగి ఉంది. గత ఏడాది వికారాబాద్‌లోని కంకల్ గ్రామంలో చాళుక్య కాలం నాటి మూడు శాసనాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో తెలుగులో తెలిసిన అతి పురాతన శాసనం కీసరగుట్ట శాసనం, అలాగే కరీంనగర్‌లోని బొమ్మలగుట్ట, వరంగల్‌లో 9వ శతాబ్దం నాటి శాసనాలు కూడా ఉన్నాయి.ఈ కొత్త ఆవిష్కరణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి దోహదపడతాయి. అనంతగిరి శాసనం మరియు లంకమల చిత్రాలు ప్రాంతీయ చరిత్రలోని విభిన్న కోణాలను వెలికితీస్తాయి. అ ఐ ఈ పరిశోధనలను కొనసాగిస్తూ, ఈ ప్రాంతాల్లో మరిన్ని ఆసక్తికర విషయాలను కనుగొనే అవకాశం ఉందని భావిస్తోంది. ఈ శాసనం గురించి ఖచ్చితమైన వివరాలు అంటే దానిలోని కంటెంట్, దాన్ని ఎవరు వేయించారు, లేదా దాని ప్రాముఖ్యత ఏమిటి అనే విషయాలు ఇంకా పూర్తిగా వెల్లడి కాలేదు. ఇది తెలుగు లిపి మరియు భాషా వాడకంలోని పరిణామాన్ని అర్థం చేసుకోవడానికి దోహదపడవచ్చు.

# ఎల్బీ నగర్ లో సీసీ కెమెరాలు ప్రారంభించిన రాచకొండ సీపీ

ఎల్బీ నగర్

రాచకొండ కమిషనరేట్ ను సేఫ్ అండ్ సెక్యూరిటీ కమిషనరేట్ గా తీర్చిదిద్దడంలో భాగంగా ఎల్బీనగర్ జోన్ లో ఒకేరోజు 860 కమ్యూనిటీ సీసీ కెమెరాలు ప్రారంభించారు రాచకొండ సిపి సుధీర్ బాబు, మరొ కొద్ది రోజుల్లో మరో 400 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్థామన్నారు, రాచకొండ కమిషనరేట్ లో కమ్యూనల్ ప్రాబ్లమ్స్ ఎక్కువగా వస్తున్నందున్న 119 దేవాలయాల్లో కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఏదైనా నేరం జరిగినప్పుడు నేర విచారణ సులభమై నిందితులను పట్టుకోవచ్చని రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు...

# మంత్రి పదవిపై మరోసారి గళం విప్పిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మరోసారి మంత్రి పదవిపై స్పందించారు. ప్రతి జిల్లాకు ఒక మంత్రి పదవి ఉండాలని రాహుల్ గాంధీని కోరాను. తన మంత్రి పదవికి ఏమైనా సామాజిక వర్గాలు అడ్డుగా ఉంటే తాను రాజీనామా చేయడానికి సిద్ధమన్నారు మల్రెడ్డి రంగారెడ్డి.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ప్రతి పేద కుటుంబం సన్నా బియ్యం తినాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్ధానాల్లో ఆరు పథకాలు చెప్పినట్లుగా ప్రజలకు అందచేస్తున్నది. రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేసిన ఘనత కేసిఆర్ ది. త్వరలో అర్హులైన పేదలకు ఇల్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే. ఇది ప్రజా పాలాన. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి గింజ పేదలకు చెందాలి. అధికార యంత్రాంగం మొత్తం రేషన్ పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

# బద్వేల్ లో ఘనంగా బాబు జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలు

బద్వేలు స్వాతంత్ర సమరయోధుడు, మొట్టమొదటి భారత ఉప ప్రధాని 40 సంవత్సరాలుగా ప్రజాసేవ కోసం దళిత గిరిజన వెనుకబడిన తరగతుల కోసం అంబేద్కర్ రాజ్యాంగ లో కల్పించిన దళితుల హక్కుల కోసం పోరాడిన బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా కడప జిల్లా బద్వేల్ పట్టణంలో దళిత హక్కుల పోరాట సమితి, రజక వృత్తిదారుల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానుయేలు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ రజక వృత్తుల దారుల సమైక్య జిల్లా నాయకులు పొంగూరు నాగరాజు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో 1973లో ఎమ్మెల్యేగా గెలిచి అప్పటినుంచి చనిపోయినంత వరకు దళిత గిరిజన వెనకబడి తరగతుల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి జగజ్జీవన్ రామ్ అని వారు కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్క దళిత గిరిజన వెనుకబడిన తరగతుల వారు పయనించాలని ఆయన జయంతి సందర్భంగా రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను అరికట్టే దానికి అందరం కలసి,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, అదేవిధంగా రాజ్యాధి కారాన్ని సాధించుకోవాలని వారన్నారు.

# అకాల వర్షాలు నేలకొరిగిన అరటి తోటలు,

**వడగండ్లు, గాలులతో కూడిన వర్షాలకు అరటి అతలాకుతలం,**
**లక్షలాది రూపాయలు నష్టం**
**లబో దిబోమంటున్న రైతన్నలు,**
**ఆత్మహత్యలే శరణ్యమంటున్నబాధితులు,**
**అధికారులు పంటతోటలు పరిశీలించి తగు నష్ట**

**పరిహారం చెల్లిచాలని వేడుకొంటున్నరైతులు,**

బద్వేలు: బద్వేల్ నియోజకవర్గం లో కురిసిన అకాల వడగండ్లు గాలులతో కూడిన వర్షాలకు వందలాది ఎకరాలలో అరటి తోటలు నేలమట్టమయ్యాయి వివరాలలోకి వెళితే కడప జిల్లా అవధూత కాశి నాయన మండలం లోని సావి శెట్టి పల్లి గ్రామంలో రైతులు సుమారు వెయ్యి ఎకరాలు అరటి తోటలు సాగు చేశారు గురువారం రాత్రి కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంట పూర్తిగా నేలమట్టమయ్యాయి దీంతో ఆ గ్రామంలోని రైతులు లబోదిబో అంటున్నారు కోతకు వచ్చిన ఈ దిశలో పంట పూర్తిగా నేలపాలు కావడం తో రైతుల బాధలు వర్ణనాతీతం చంద్ర ఓబుల రెడ్డి అనే ఓ రైతుకంగా 14 ఎకరాల లో అరటి పంటను సాగు చేసి సుమారు 20 లక్షల పైగా పెట్టుబడి పెట్టాడని ఇప్పుడు పంట పూర్తిగా నేలపాలు అయిందని ఆ రైతు గోడును వెళ్ళబోసుకున్నాడు రెండు రోజులు వర్షాలు రాకుండా ఉండి ఉంటే తను పెట్టిన పెట్టుబడిన వచ్చేదని ఇప్పుడు ఏమి చేయాలని అప్పులు చేసి సాగు చేసిన పంట చేతికి రాక నేలపాలు కావడంతో ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అప్పు ఇచ్చినవారు తమ అప్పులు వడ్డీలతో సహా కట్టమని వెంటపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తీరా చూస్తే నోటికి వచ్చిన ఈ పంట నేడో రేపో కోతలు కోసి చేసిన అప్పులు తీర్చుకోవచ్చని ఆనందంగా ఉన్న ఆ రైతు రాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయారు ఈ పంట నష్టపోయిన అటు ప్రభుత్వ అధికారులు ఇటు పాలకపక్ష నాయకులు స్పందించి ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు

# ఇంటర్ పేపర్ కరెక్షన్స్‌లో కీలక మార్పులు

హైదరాబాద్, ఏప్రిల్ 5,

తెలంగాణలో ఇంటర్ ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఇంటర్మీడియట్ బోర్డు జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా జవాబుపత్రాల మూల్యాంకనంలో ఈసారి ముందస్తు పునఃపరిశీలన చేయాలని బోర్డు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ ఫలితాలు వెలువడిన తర్వాత మార్కులు సరిగా రాలేదని, లెక్చరర్లు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో క్షుణ్ణంగా పునఃపరిశీలన చేయించనున్నట్లు బోర్డు వర్గాలు తెలిపాయి. దీంతో విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉంటుందని వారంటున్నారు. ఏప్రిల్ 10 నాటికి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుంది. ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణలో ఇంటర్ ప్రధాన పరీక్షలు మార్చి 20తో ముగిసిన సంగతి తెలిసిందే. అయితే బ్రిడ్జ్ కోర్సు, అన్ని సబ్జెక్టుల పరీక్షలు మార్చి 25తో పూర్తయ్యాయి. ఇప్పటికే ప్రధాన సబ్జెక్టులకు సంబంధించి జవాబుపత్రాల మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. పరీక్షల మొదట్లో ప్రశ్నపత్రాల్లో చిన్నచిన్న తప్పులు దొర్లినా... ఆ తర్వాత అన్ని సబ్జెక్టుల పరీక్షలు సజావుగా జరిగాయి. పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది.రాష్ట్రంలో అగ్రికల్చర్, ఫార్మ, ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన 'టీజీఎప్‌సెట్-2025' పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పరీక్షల ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగా... అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేయాలని ఇంటర్ లక్ష్యంగా పనిచేస్తోంది.గతేడాది మార్చి 19 నాటికి ఇంటర్ పరీక్షలు పూర్తికాగా.. ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా దాదాపు అదే తేదీలో ఫలితాలు వెలువడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

మూల్యాంకనం సాగుతోందిలా..

? ఇంటర్ పత్రాల మూల్యాంకనం కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా మూల్యాంకనం ప్రక్రియ చేపట్టనున్నారు. మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత.. ఫలితాలను విడుదల చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 19 స్పాట్ వ్యాల్యుయేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాదాపు 14 వేలమంది సుమారు 60 లక్షల జవాబుపత్రాలను దిద్దాల్సి ఉంటుంది.

? సమాధాన పత్రాలను పలు స్థాయిల్లో పరిశీలిస్తారు. ఆ తర్వాతే మార్కులను ఖరారు చేస్తారు. రోజుకు ఒక్కో అధ్యాపకుడు 40 సమాధాన పత్రాలను మాత్రమే మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. వారిని అసిస్టెంట్ ఎగ్జామినర్ అంటారు.

? పరీక్షలో ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానాలను నిపుణులు మూల్యాంకన ప్రక్రియ కోసం పంపుతారు. వీటి ఆధారంగా అసిస్టెంట్ ఎగ్జామినర్ జవాబుపత్రాలను పరిశీలించి మార్కులు వేస్తారు. కొన్ని పరిమితుల మేరకు విచక్షణాధికారంతో మార్కులు వేయవచ్చు. తర్వాత ఆ జవాబుపత్రం చీఫ్ ఎగ్జామినర్‌కు వెళ్తుంది. వారు మార్కులను, మూల్యాంకన తీరును పరిశీలిస్తారు.

? తర్వాతి దశలో జవాబుపత్రం సబ్జెక్టు నిపుణుల వద్దకు వెళ్తుంది. ఎక్కడైనా పొరపాటు ఉంటే నిపుణులు సరిచేస్తారు. ప్రతీ ప్రక్రియ, ప్రతీ మార్పును చీఫ్ ఎగ్జామినర్ రికార్డు చేస్తారు. ఇన్ని దశలు దాటిన తర్వాత మార్కులు బోర్డుకు వెళతాయి. మూల్యాంకన సమయంలో ఇచ్చిన కోడ్‌ను ఇంటర్ బోర్డ్‌లో డీకోడ్ చేస్తారు. ఆ విద్యార్థి మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

? సాఫ్ట్‌వేర్‌పై ట్రయల్ రన్ చేస్తారు. కొందరు విద్యార్థుల మార్కులను నమోదు చేసి.. సాంకేతిక లోపాలేమైనా ఉన్నాయా.. అని మానవ వనరుల ద్వారా పరిశీలిస్తారు. ఇలా మొత్తం 4 రౌండ్లు ట్రయల్ జరుపుతారు. ఎలాంటి సమస్య లేకపోతే.. తుది దశ ఫలితాలను నమోదు చేస్తారు.

? జవాబుపత్రాల మూల్యాంకనం ఇవాళ ప్రారంభమై నెల రోజుల పాటు కొనసాగుతుంది. మే మొదటి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది. మూల్యాంకనం ప్రక్రియను ఈసారి ఆధునిక పద్ధతుల్లో చేపట్టబోతున్నారు. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డ్ కార్యాలయానికి ప్రతీ కేంద్రాన్ని అనుసంధానం చేస్తున్నారు.

? ఈసారి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. మూల్యాంకనం చేసే అధ్యాపకులు ఏ సమయంలో వస్తున్నారు.. ఎప్పుడు కేంద్రం నుంచి వెళు తున్నారనే వివరాలను రికార్డు చేస్తారు.

? ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులు లేని అధ్యాపకులనే మూల్యాంకనం కోసం ఎంపిక చేయాలని.. జిల్లా అధికారులకు తెలంగాణ ఇంటర్ బోర్డ్ ఆదేశాలిచ్చింది.

? ఫస్ట్, సెకెండ్ ఇయర్ కలిపి మొత్తం 9లక్షల 96వేల 971 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. వీరందరి అన్ని సబ్జెక్టులు కలిపి సుమారు 60 లక్షల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాల్సిఉంది.

? స్పాట్ వ్యాల్యుయేషన్ జరిగే 19 కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో ఈసారి మూల్యాంకనం ఉండబోతోంది. ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

==========================

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

కన్నెపల్లి, ఏప్రిల్ 5): పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీని ప్రారంభించారు. కన్నెపల్లి మండల కేంద్రంతో పాటు జన్కాపూర్, జజ్జరవెల్లి, టేకులపల్లి, వీరాపూర్, ముత్తాపూర్, నాయకునిపేట, మెట్‌పల్లి, లింగాల గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో



సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు, మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయలు ప్రారంభించారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి, మాజీ సర్పంచు చంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

: వేమనపల్లి, నీల్వాయి, కేతనపల్లి, ముల్కలపేట, దస్నాపూర్, సుంపుటం, జిల్లెడ , లక్ష్మీపూర్ గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ రమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్‌కు మార్, కాంగ్రెస్ నాయకులు సాబీర్ ఆలీ, ముల్కల సత్యనారాయణ, గాలి మధు, ఒడిల రాజన్న, తోకల రాంచందర్, పూర్ణచంద్రరెడ్డి, పురుషోత్తం పాల్గొన్నారు.

: మండలంలో గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అధికారులు, నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాధం లక్ష్మీనారాయణ, తహసీల్దార్ బికర్ణ దాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధవరపు నర్సింగరావు, కన్నెపల్లి మండల అధ్యక్షుడు రామాంజనే యులు, మాజీ ఎంపీటీసీ దుర్గం ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

: మండలంలో 13 రేషన్ షాపులు ఉండగా కొత్తపల్లి గ్రామంలోని రేషన్ మినహా 12 రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైందని తహసీల్దార్ సదానందం తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ అంజమ్మ, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు చేకుర్తి సత్యనారాయణరెడ్డి, పోడేటి రవి, మాజీ సర్పంచు గద్దె రాంరెడ్డి పాల్గొన్నారు.

# కాళ్లు విరిచి.. వాహనాల్లో కుక్కి..

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 పశువుల అక్రమ రవాణా జిల్లాలో జోరుగా సాగుతోంది. వేలాదిగా తరలిస్తూ.. మాఫియా సొమ్ము చేసుకుంటోంది. ముడుపుల మత్తులో అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారు. ముఠాలుగా ఏర్పడి.. వాహనాల్లో కుక్కి, కాళ్లు విరిచి మరీ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పోలీసులు, అటవీ అధికారుల కంట పడకుండా కొత్తమార్గాలు అన్వేషిస్తూ.. తుపాకులగూడెం బ్యారేజీ మీదుగా రాత్రివేళల్లో ఛత్తీస్‌గఢ్ నుంచి వాహనాల్లో హైదరాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్నారు.

ముఠాలుగా ఏర్పడి..

కొన్ని ప్రాంతాల వారు ముఠాలుగా ఏర్పడి దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా నర్సంపేట, ములుగు జిల్లా జంగాలపల్లి, మల్లంపల్లి, ఏటూరునాగారం మండలం రామన్నగూడెం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రం, వరంగల్, పరకాల, తదితర ప్రాంతాల నుంచి పశువుల వ్యాపారులు ముఠాలుగా ఏర్పడుతున్నారు. ఇందులో డీసీఎం వాహనదారులది ఒక ముఠా అయితే, బొలేరో వాహనదారులది మరొక ముఠా. రామన్నగూడేనికి చెందిన ఓ వ్యక్తి ఏకంగా ఐదు బొలేటరో వాహనాలు కొనుగోలు చేసి ఇదే దందాను కొనసాగిస్తున్నాడు. ఇతర ప్రాంతాల నుంచి ఎవరైనా వచ్చినా.. సంబంధిత వ్యక్తికి చెప్పకుండా వెళితే వెంటనే పోలీసులకు సమాచారం వెళుతుంది. ఆ వ్యక్తిని సంప్రదిస్తే వాహనానికి రూ.2,500 నుంచి రూ.3 వేల వరకు తీసుకుని దగ్గరుండి దాటిస్తాడు. అటవీ శాఖ చెక్‌పోస్టులో ప్రతి వాహనానికీ రూ.వెయ్యి చొప్పున సమర్పించుకుని వెళుతున్నట్లు తెలిసింది.

పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపారు. నిత్యం వాహన తనిఖీలు చేపడుతున్నాం. ఎవరైనా రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు చెప్పాలన్నారు.

అమానవీయంగా..

మూగజీవాలనే కనీస జాలి కూడా ఉండటంలేదు. ఒకదానిపై ఒకటి కదలలేనిస్థితిలో ఉంచి హింసిస్తున్నారు. ఒక వాహనంలో 20 నుంచి 30 పశువులను కుక్కుతూ.. అమానవీయంగా తరలిస్తున్నారు. లోడు చేసే క్రమంలో అవసరమనుకుంటే వాటి కాళ్లు కూడా విరుస్తున్నట్లు సమాచారం. ఇంత క్రూరంగా అన్నదాతల ఆపద్బాంధవులను కబేళాలకు తరలిస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం దిగదుడుపు చర్యలకు పాల్పడుతోంది.

ఛత్తీస్‌గఢ్‌లోని పలు గ్రామాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి రాష్ట్ర సరిహద్దు వాజేడు, వెంకటాపురం, చర్ల మండలాల గ్రామాలు, అటవీ ప్రాంతాలకు తరలిస్తారు. కొన్ని పశువులు పోగైన తర్వాత వాహనాల్లో లోడు చేసుకుని హైదరాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. కొనుగోలు చేసిన వాటిని దారి వెంట తీసుకొస్తున్న క్రమంలో రోడ్డు వెంట వెళ్లే పశువుల గుంపు కనిపిస్తే వాటిలో కలుపుకొని వస్తున్నట్లు సమాచారం.

# చకచకా సాగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 5: మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరున్న రామగుండం మెడికల్ హబ్‌గా మారుతోంది. సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్, జెన్‌కో ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు వీటిపై ప్రత్య క్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో పని చేసే కార్మికులు ఉన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలు, కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించడమే లక్ష్యంగా 2023లో సింగరేణి సంస్థ రూ.520కోట్ల నిధులతో



మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టింది. దీనికి అనుబంధంగా రూ.142 కోట్లతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని స్థలంలో 362 పడకలతో ఐదు అంతస్థుల భవనంతోపాటు 50 పడ కల క్రిటికల్ కేర్ యూనిట్‌ను నిర్మిస్తోంది. ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గతేడాది మార్చి 9న ఐదు అంతస్థుల భవన నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈయేడు ఆగస్టు నెల చివరి కల్లా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేయడంతో పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే మూడు అంతస్థుల నిర్మాణం పూర్తయి గోడల నిర్మాణం జరుగుతుంది. ఏప్రిల్, మేలో మరో రెండు అంతస్థుల భవనాన్ని పూర్తి చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

రోజుకు 1500మందికి పైగా ఓపీ సేవలు

మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన తరువాత అన్నీ విభాగాల్లో వైద్య సేవలు అందుతుండడంతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రోగుల తాకిడి పెరిగింది. రోజుకు 1500 నుంచి 1700వరకు ఓపీ వస్తుండగా ఇన్‌పేషెంట్లు కూడా భారీగానే పెరుగుతున్నారు. ఛత్తీస్‌గఢ్, సిర్వంచ ప్రాంతాలతోపాటు పెద్దపల్లి, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, లక్సెట్టిపేట, చెన్నూరు, కోటపల్లి, మహాముత్తారం, మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరితో పాటు ఇతర మండలాల నుంచి కూడా భారీగా రోగులు వస్తూ ఇక్కడ చికిత్స పొందుతున్నారు. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రెసిడెంట్ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, నర్సింగ్ కళాశాల అందుబాటులో ఉండడంతో పాటు గతంలో కంటే వైద్య సేవలు మెరుగుగా లభించడంతో రోగుల తాకిడి పెరిగింది.

ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే మరిన్ని సేవలు...

ఐదు అంతస్థుల భవన నిర్మాణం పూర్తయితే మరిన్ని ఎమర్జెన్సీ సేవలు లభించనున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎమర్జెన్సీ, ఐసీయూ, అవుట్ పేషెంట్ విభాగం, బ్లడ్ శాంపిల్ కలెక్షన్, రేడియో డయోగ్నోస్టిక్ సెంటర్, మొదటి అంతస్థులు అవుట్ పేషెంట్, అడ్మినిస్ట్రేషన్, బ్లడ్ ట్రాన్సేషన్, రెండవ అంతస్థులు జనరల్ మెడిసిల్, రిసర్చ్ మెడిసిన్, ఎంఐసీయూ, మూడవ అంతస్థులో జనరల్ సర్జరీ, ఎంఐసీయూ, 4వ ఫ్లోర్‌లో ఆర్థోపెడిక్, పోస్ట్ ఆపరేటివ్ ఆర్థో, పెయిడ్ రూమ్స్, సింగిల్, డబుల్స్ రూమ్స్, 5వ అంత స్థులో పోస్టు ఆపరేటివ్, ఆర్ఐసీయూ, ఎన్ఐసీయూ, ఓటీలు, ప్రీ ఆపరేటివ్, పోస్టు ఆపరేటివ్ రికవరీ, స్టెప్‌డౌన్ ఐసీయూ, సెంట్రల్ ల్యాబ్, ఎంఆర్ఐ, సిటీ స్కాన్‌లను కూడా నెలకొల్పనున్నారు.

పాథలాజీ విభాగం...

ఇప్పటికే 362పడకలతో సేవలందిస్తున్న ఆసుపత్రిలో దీనికి అనుగు ణంగా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో రూ.2కోట్ల వ్యయంతో పాథలాజీని ఏర్పాటు చేస్తున్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఇటీవల గుండెపోటు మరణాల సంఖ్య పెరగడంతో కార్డియో విభాగాన్ని అందుబాటులోకి తీసువస్తున్నారు. ఒకప్పుడు గుండె పోటు వస్తే కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వైద్య సేవల కోసం పరుగులు పెట్టే వారు. ఇప్పుడు అన్నీ వైద్య సేవలను ఇక్కడికే అందుబాటులోకి తీసుకువచ్చి ఉస్మానియా, గాంధీ, ఎంజీఎం తరహాలో వైద్య సేవలను అందించడానికి నిర్మాణాలను రూపొందిస్తున్నారు.

రామగుండాన్ని మెడికల్ హబ్‌గా తీర్చిదిద్ది ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఐదు అంతస్థుల భవన నిర్మాణం పూర్తయితే 767పడకలు అందబాటులోకి వచ్చి అన్నీ డిపార్ట్ మెంట్ల వైద్యులు ఉంటారు. శస్త్ర చికిత్సలతో పాటు ఎమర్జెన్సీ కేసులను కూడా అందుబాటులోకి వస్తాయి. నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశా లలు ఇప్పటికే నెలకొల్పాం. త్వరలో దంత వైద్య కళాశాల కూడా అందుబా టులోకి తీసుకువచ్చి మరిన్ని వైద్యసేవలు అందిస్తాం.




# బాలికలకు అభయం.. పోక్సో

వరంగల్ క్రైం, న్యూస్‌టుడే: పోక్సో చట్టం.. బాలికలకు రక్షణ కల్పిస్తుంది. స్వేచ్ఛాయుత జీవితానికి అభయమిస్తుంది. లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడేవారి తాట తీస్తుంది. కామాంధుల పట్ల కఠినంగా వ్యవహరిస్తుంది. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 2012లో తీసుకొచ్చింది. ఈ విషయాన్నే ఇటీవల విడుదలైన కోర్ట్ సినిమాలో చెప్పారు. ప్రతి ఒక్కరూ.. ముఖ్యంగా ఆడపిల్లలున్న తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రంగా విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంది.

చట్టం ప్రకారం..

బాలికలపై అత్యాచారం చేస్తే బీఎన్‌ఎస్ 64, వేధింపులకు గురిచేస్తే బీఎన్‌ఎస్ 74, నిర్భయతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేస్తారు.. ఏసీపీ, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు విచారణ జరుపుతారు. నేరం రుజువైతే పదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష పడుతుంది. ఈ కేసులను విచారించేందుకు ప్రత్యేకంగా పోక్సో కోర్టులు ఏర్పాటయ్యాయి.

వీటిపై అవగాహన తప్పనిసరి..

18 ఏళ్ల లోపు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు.

బాలిక అంగీకారంతోనైనా సరే.. ఆమె శారీరక సంబంధం పెట్టుకుంటే అత్యాచారం కిందే పరిగణిస్తారు.

అదే సమయంలో పోక్సో సెక్షన్ నిరూపించే బలమైన సాక్ష్యాధారాలు ఉండాలి.

చట్టాలు చేయడమే కాదు.. అందరికీ అర్థమయ్యేలా వివరించడం ప్రభుత్వాల బాధ్యత

లైంగిక విద్యపై పాఠశాల స్థాయి నుంచే అవగాహన కల్పించాలి.

పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. కోర్టులో నేరం రుజువైతే కఠిన శిక్షలు పడతాయి. కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఉన్నాయి. చాలా మంది బాలికలు బంధువులు, తెలిసిన వారిచే వేధింపులకు, అత్యాచారాలకు గురవుతూ ఉంటారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారు.

# ఎట్టకేలకు మోక్షం

మంచిర్యాల, ఏప్రిల్ 5 గోదావరి వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టలు కట్టాలనే ప్రతిపాదనకు ఎట్టకేలకు మోక్షం లభించింది. జిల్లా కేంద్రంలోని రాళ్లవాగులో కరకట్టల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. కరకట్టల నిర్మాణం పూర్తయితే ఇన్నేళ్లుగా ముంపు బాధలు పడుతున్న జిల్లా కేంద్రంలోని పలు కాలనీల ప్రజలకు ఆ బాధలు తప్పుతాయి. వర్షాకాలంలో రాళ్లవాగు ఉప్పొంగి ఏడెనిమిది కాలనీలు నీట మునుగుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకున్న నీటిపారుదలశాఖ అధికారులు వాగుకు ఇరువైపులా కరకట్టల నిర్మాణానికి ప్రతిపాదనలను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అందజేశారు. వరద రక్షణ గోడల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు, భూసేకరణ అవసరం అవుతుండగా తలకు మించిన భారంగా భావించిన కేసీఆర్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది.

రెండు సంవత్సరాలుగా ముంపు....

వరుసగా రెండు సంవత్సరాలుగా జూలైలో కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలో జనజీవనం అతలాకుతలం అవుతోంది. 2022 జూలై 13న కుండపోతగా వర్షం కురవడంతో జిల్లా కేంద్రంలోని వాగులు పొంగిపొర్లి గోదావరి ఉప్పొంగింది. వాగుల్లో నీరు ఎదురెక్కి గృహాల్లోకి చేరింది. అర్ధరాత్రి ఒక్కసారిగా వరదలు రావడంతో ప్రజలు తేరుకొనేలోపే కాలనీలు నీట మునిగాయి. భారీ వరదల కారణంగా ఏడెనిమిది కాలనీలు 48 గంటల పాటు నీటిలోనే మగ్గాయి. తిరిగి గత సంవత్సరం జూలైలో కురిసిన వర్షాలకు మళ్లీ ఆయా కాలనీలు నీట మునిగాయి. దీంతో ముందస్తుగా ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న అధికార యంత్రాంగం పునరావాస కాలనీలను ఏర్పాటు చేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

రాళ్లవాగులో మునిగిన కాలనీలు.....

భారీ వర్షాల కారణంగా గోదావరి ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో పరివాహక ప్రాంతాలు నీట మునిగాయి. నదిలో చేరే అవకాశం లేక రాళ్ల వాగు, తోళ్లవాగుల్లో వరదనీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి, పోటు కమ్మాయి. జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు బ్యాక్ వాటర్ కారణంగా పాత మంచిర్యాల, రెడ్డి కాలనీ, ఎల్ఐసీ కాలనీ, రాంనగర్, ఎన్టీఆర్ నగర్, బైపాస్ రోడ్డు, ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో పెద్దమొత్తంలో ఇళ్లు మొదటి అంతస్థు వరకు నీట మునిగాయి. అలాగే తోళ్లవాగు నీరు కూడా నివాస గృహాల దరిదాపుల్లోకి చేరింది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు గత సంవత్సరం ఆగస్టు 22, 23 తేదీల్లో సర్వే జరిపి నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో పుట్టిన రాళ్లవాగు అటవీ ప్రాంతం గుండా ప్రవహించి జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. స్థానిక ఆర్‌ఆర్ నగర్, కార్మెల్ హైస్కూల్, గౌతమీనగర్, రెడ్డి కాలనీ, పాత మంచిర్యాల, రాంనగర్, ఎన్టీఆర్ కాలనీల మీదుగా ప్రవహించి గోదావరిలో కలుస్తుంది. గత జూలైలో కురిసిన వర్షాల కారణంగా రాళ్లవాగులో 139.20 మీటర్ల ఎత్తున నీరు ప్రవహించినట్లు అధికారులు గుర్తించారు. పాత మంచిర్యాల వంతెన వద్ద 48006.35 క్యూసెక్కుల నీరు వాగు గుండా ప్రవహించినట్లు నిర్ధారణకు వచ్చారు. అలాగే తోళ్లవాగుపై ఉన్న చింతల చెరువు నుంచి వరద తాకిడి పెరగడంతో నివాస గృహాల్లోకి నీరు చేరింది.

మంచిర్యాల పట్టణంలోని రాళ్లవాగుకు కరకట్టల నిర్మాణం చేపట్టడం ద్వారా వరదను నివారించడానికి పట్టణంలోని కార్మెల్ స్కూల్ బ్రిడ్జి నుంచి 5.7 కిలోమీటర్ల పొడవున 140 మీటర్ల ఎత్తుతో ఇరువైపులా కరకట్టలు నిర్మించాలని.. అలాగే గోదావరి నది ఎడమవైపు ఒడ్డున రాళ్లవాగు కలిచే చోట రెండు కిలోమీటర్ల పొడవున కూడా కరకట్ట నిర్మాణం చేపట్టవలసి ఉండగా, ఆ మేరకు నివేదిక తయారు చేశారు. ఇందు కోసం ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం సుమారు రూ. 234 కోట్ల 86 లక్షల 33 వేలు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో కరకట్టల నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు సుమారు రూ. 200 కోట్ల 86 లక్షలు వెచ్చించాల్సి రాగా, కరకట్టల నిర్మాణానికి రూ. 20 కోట్ల 21 లక్షల 31వేలు, సీవోటీ ఎక్సవేషన్, పూడిక ఖర్చు రూ. 2 కోట్ల 48 లక్షల 43 వేలు, కరకట్ట రివిట్‌మెంట్‌కు రూ. 5 కోట్ల 25 లక్షల 51 వేలు, జీఎస్టీ, సీనరేజ్ చార్జీలు, డీఎంఎఫ్టీ, ఎస్ఎంఎఫ్, తదితరాలకు రూ. 6 కోట్ల 91 లక్షల 44 వేలు ఖర్చవుతుందని అంచనా వేశారు. వాగు మధ్య నుంచి ఇరువైపులా 65 ఫీట్ల వెడల్పుతో కరకట్టలు నిర్మించాల్సి ఉంది. ఇదిలా ఉండగా తోళ్లవాగులో రూ. 25 లక్షల అంచనా వ్యయంతో పూడిక తీత పనులు చేపట్టడం ద్వారా కరకట్టలు నిర్మించాల్సిన అవసరం లేకుండానే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని అధికారులు ప్రతిపాదించారు.ఎమ్మెల్యే చొరవతో....రాళ్లవాగు బ్యాక్ వాటర్ కారణంగా మంచిర్యాల పట్టణం నీట మునుగుతుండటంతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు కరకట్టల నిర్మాణం చేపట్టవలసిందిగా గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కాళ్లు విరిచి.. వాహనాల్లో కుక్కి..

ఏటూరునాగారం, పశువుల అక్రమ రవాణా జిల్లాలో జోరుగా సాగుతోంది. వేలాదిగా తరలిస్తూ.. మాఫియా సొమ్ము చేసుకుంటోంది. ముడుపుల మత్తులో అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారు. ముఠాలుగా ఏర్పడి.. వాహనాల్లో కుక్కి, కాళు విరిచి మరీ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పోలీసులు, అటవీ అధికారుల కంట పడకుండా కొత్తమార్గాలు అన్వేషిస్తూ.. తుపాకులగూడెం బ్యారేజీ మీదుగా రాత్రివేళల్లో ఛత్తీస్‌గఢ్ నుంచి వాహనాల్లో హైదరాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్నారు.

ముఠాలుగా ఏర్పడి..

కొన్ని ప్రాంతాల వారు ముఠాలుగా ఏర్పడి దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా నర్సంపేట, ములుగు జిల్లా జంగాలపల్లి, మల్లంపల్లి, ఏటూరునాగారం మండలం రామన్నగూడెం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రం, వరంగల్, పరకాల, తదితర ప్రాంతాల నుంచి పశువుల వ్యాపారులు ముఠాలుగా ఏర్పడుతున్నారు. ఇందులో డీసీఎం వాహనదారులది ఒక ముఠా అయితే, బొలేరో వాహనదారులది మరొక ముఠా. రామన్నగూడేనికి చెందిన ఓ వ్యక్తి ఏకంగా ఐదు బొలేటరో వాహనాలు కొనుగోలు చేసి ఇదే దందాను కొనసాగిస్తున్నాడు. ఇతర ప్రాంతాల నుంచి ఎవరైనా వచ్చినా.. సంబంధిత వ్యక్తికి చెప్పకుండా వెళితే వెంటనే పోలీసులకు సమాచారం వెళుతుంది. ఆ వ్యక్తిని సంప్రదిస్తే వాహనానికి రూ.2,500 నుంచి రూ.3 వేల వరకు తీసుకుని దగ్గరుండి దాటిస్తాడు. అటవీ శాఖ చెక్‌పోస్టులో ప్రతి వాహనానికీ రూ.వెయ్యి చొప్పున సమర్పించుకుని వెళుతున్నట్లు తెలిసింది.

పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపారు. నిత్యం వాహన తనిఖీలు చేపడుతున్నాం. ఎవరైనా రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు చెప్పాలన్నారు.

అమానవీయంగా..

మూగజీవాలనే కనీస జాలి కూడా ఉండటంలేదు. ఒకదానిపై ఒకటి కదలలేనిస్థితిలో ఉంచి హింసిస్తున్నారు. ఒక వాహనంలో 20 నుంచి 30 పశువులను కుక్కుతూ.. అమానవీయంగా తరలిస్తున్నారు. లోడు చేసే క్రమంలో అవసరమనుకుంటే వాటి కాళ్లు కూడా విరుస్తున్నట్లు సమాచారం. ఇంత క్రూరంగా అన్నదాతల ఆపద్బాంధవులను కబేళాలకు తరలిస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం దిగదుడుపు చర్యలకు పాల్పడుతోంది.

ఛత్తీస్‌గఢ్‌లోని పలు గ్రామాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి రాష్ట్ర సరిహద్దు వాజేడు, వెంకటాపురం, చర్ల మండలాల గ్రామాలు, అటవీ ప్రాంతాలకు తరలిస్తారు.

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), ఏప్రిల్ 05: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు బాబూజీ: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## -ఘనంగా డా. జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు







వైఎస్ఆర్ జిల్లా, ఏప్రిల్ 5 (భారత శక్తి): సామాజిక వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయనకు దేశం యావత్తు నీరాజనాలు అర్పిస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాలులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ అనితా దీప్తి,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్" గా పరిగణించడం జరిగిందన్నారు. సమతా దివస్ అంటే సమానత్వం అని అన్నారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్లో వివిధ మంత్రిత్వ శాఖలో సేవలందించారన్నారు. జాతీయ భద్రత, ఆహార భద్రత నెలకొల్పడంలో ఆయన పాత్ర వెలకట్టలేని దన్నారు. పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కోరారు. స్వాతంత్ర్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ స్ఫూర్తితో జిల్లాలో సుస్థిర అభివృద్ధి కోసం అధికారులు పాటుపడాలని సూచించారు. విద్యార్థులు డా. బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిదాయకంగా తీసుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలన్నారు. జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చి వివిధ మంత్రిత్వ శాఖల్లో సుదీర్ఘ కాలం సేవలందించి యావత్ భారతావనికే ఆదర్శప్రాయంగా డా. బాబూ జగ్జీవన్ రామ్ నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ గొప్ప ఆలోచనలతో కష్టపడి ముందుకెళితేనే ఉన్నత స్థానంలోకి అడుగిడతామని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. భారత ఉపప్రధాని స్థాయికి ఎదిగారంటే ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం అని చెప్పవచ్చన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగించుకుని విద్యార్థులు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జిల్లా కలెక్టర్,అధికారులు,వివిధ సంఘాల నేతలతో కలసి డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం జనార్ధన,పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా,ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు జేవి రమణ, జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక అధ్యక్షుడు అవ్వరు మల్లికార్జున, లోక్ జనశక్తి పార్టీ ప్రతాపరెడ్డి, మహాజన పార్టీ అధ్యక్షుడు సంగటి మనోహర్, దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె రామాంజులు, దళిత మిత్ర సంఘం సభ్యులు స్వామినాథన్ రిపబ్లిక్ పార్టీ అధ్యక్షులు వై రమేష్, బాబు జగ్జీవన్ సమతా పార్టీ అధ్యక్షుడు డి.జయచంద్ర,సాంఘిక సంక్షేమ శాఖా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సాధన హై స్కూల్ 24 వ వార్షికోత్సవ వేడు కలు



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఏప్రిల్05:

వరంగల్ కాశిబుగ్గలోని సాధన హై స్కూల్ నందు శనివారం 24 వ వార్షికోత్సవ వేడుకల్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ కూరపాటి విజయలక్ష్మిమోహన్ మీడియాతో మాట్లాడుతూ వార్షికోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు క్లాసికల్, సాప్రదాయ వస్త్రదారణతో ప్రతిభను కనపరిచినట్లు తెలిపారు. ఈ సంవత్సరం మా స్కూలు 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మా స్కూల్లో చేరుతున్న ప్రతి పిల్లవాడికి 25% ఫీజు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తల్లి గాని తండ్రి గాని లేదా తల్లిదండ్రులు ఇద్దరు లేని విద్యార్థులు ఏ క్లాసులో చేరిన కూడా పదో తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందన్నారు. నర్సరీ, ఎల్కేజీ,యూకేజీ పిల్లలకు ఉచిత ట్రాన్స్పోర్ట్ ఇస్తున్నామని,గత 24 సంవత్సరాలుగా మేము పదో తరగతి నందు 100శాతం రిజల్ట్ సాధిస్తు భవిష్యత్తులో కూడా 100శాతం రిజల్ట్ తొ మీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం మా స్కూల్లో చేర్పించాల్సిందిగా మిమ్మలను కోరుతున్నామన్నారు. విద్యార్థులకు మంచి విద్యాభ్యాసాన్ని సంస్కారాన్ని నేర్పడానికి మా స్కూలు ఉపాధ్యాయులు ఎల్లప్పుడు కృషి చేస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాసుల కోసం కక్కుర్తి



, వరంగల్ -వరంగల్ క్రైం, ఎంజీఎం ఆసుపత్రి: వారికి ఏ వ్యాధీ ఉండదు. ఆసుపత్రుల్లోనూ చేరరు. అయినా ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నట్లు.. ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుని రూ.లక్షల్లో ఖర్చు చేసినట్లు నకిలీ బిల్లులు సృష్టిస్తారు. వాటితో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కి దరఖాస్తు చేసి రూ.లక్షల్లో ప్రజాధనాన్ని పక్కదారి పట్టిస్తారు. తాజాగా హనుమకొండ సుబేదారిలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు కొందరు అక్రమార్కులు సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసినట్లు గుర్తించిన అధికారులు ఆ ఆసుపత్రిని బ్లాక్ లిస్టులో పెట్టారు.

సీఐడీ విచారణ

గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పలు ఆసుపత్రులు నకిలీ బిల్లులు సృష్టించి సీఎంఆర్ఎఫ్ నిధులు కొట్టేశారనే ఆరోపణలపై ఏడాది కిందట సీఐడీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం అలా నిధులను దుర్వినియోగం చేసిన 28 ఆసుపత్రులను గుర్తించి వాటిని బ్లాక్ లిస్టులో చేర్చారు. అందులో మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో ఒక్కో ఆసుపత్రితో పాటు హనుమకొండ జిల్లాలో రోహిణి ఆసుపత్రిపైనా కేసు నమోదు చేశారు. వాటిని బ్లాక్ లిస్టులో పెట్టారని తెలియకపోవడంతో కొంత మంది బాధితులు అక్కడ చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేయడంతో అవి తిరస్కారానికి గురవుతున్నాయి.

మరికొన్నింటిలోనూ..

ఉమ్మడి జిల్లాలో ఓ మోస్తారు ఆసుపత్రులే 1500 వరకు ఉన్నాయి. చిన్నా చితక క్లినిక్లు వీటికి అదనం. ఇందులో త్రినగరిలోనే 800 వరకు ఉంటాయి. ఇందులో 45 ఆసుపత్రుల్లో మాత్రమే ఆరోగ్య శ్రీ ద్వారా బాధితులకు చికిత్స అందిస్తున్నారు. మిగిలినవి నగదు సహిత చికిత్సలే చేస్తున్నాయి. కొన్ని ఆసుపత్రుల్లోని ఆపరేటర్లు, ప్రజాప్రతినిధుల వద్ద పనిచేస్తున్న పీఏలతో కుమ్మక్కై వారికి (ప్రజాప్రతినిధులు) తెలియకుండానే సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసి నిధులు కాజేస్తున్నారు. కొన్నింటిలో ఆసుపత్రి యజమాన్యమే నేరుగా అక్రమాల్లో భాగస్వామ్యం అవుతోంది. నగరంలో సుమారు పది ఆసుపత్రిల్లో ఈ విధమైన నిధుల గోల్మాల్ జరుగుతోందని గతంలో జరిగిన సీఐడీ అధికారుల విచారణ సందర్భంగా దృష్టికి వచ్చిందని.. త్వరలోనే వాటిపైనా క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చని సమాచారం.

ప్రస్తుతం పకడ్బందీగా..

సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు పక్కదారి పడుతున్నాయని ప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా ఫిర్యాదులు రావడంతో తాజాగా దరఖాస్తులు ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలని.. ఆఫ్లైన్లో ఇస్తే డబ్బులు రావని సర్కారు ఇటీవలే తేల్చిచెప్పింది.

ఓ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న బాధితుడు అసలు బిల్లులతో ఆన్లైన్లో దరఖాస్తు చేస్తే, అతడు ఎవరి సిఫార్సు నమోదు చేశారో సంబంధిత ప్రజాప్రతినిధి లాగిన్కు ఆ దరఖాస్తు వెళుతుంది. ప్రజాప్రతినిధి బాధితుడి దరఖాస్తుకు ఓకే చెబితేనే అది సీఎంఆర్ఎఫ్ విభాగానికి బదిలీ అవుతుంది. లేదంటే తిరస్కరణకు గురవుతుంది.

ఈ వివాదం ఇలా ఉండగా.. సీఎంఆర్ఎఫ్ మోసానికి, తమ ఆసుపత్రికి ఎలాంటి సంబంధం లేదని రోహిణి ఆసుపత్రి పర్యవేక్షకుడు సుధాకర్రెడ్డి వెల్లడించారు.

# గంజాయి విక్రయదారుల ముఠా అరెస్ట్

## కాలేజీ యువకులు విద్యార్థులు టార్గెట్గా గంజాయి విక్రయం

## నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పీ రవికుమార్ హెచ్చరించారు. శనివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గుంటూరు అర్బన్ అదనపు ఎస్పి రవికుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. మరో ఇద్దరూ పరారీలో ఉన్నట్లు చెప్పారు. త్వరలో వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని అడిషనల్ ఎస్పి రవికుమార్ అన్నారు. 1.2 కేజీల గంజాయి, ఎండిఎంఏ సింథటిక్ డ్రగ్ 8.71 గ్రాములను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన సరుకు మొత్తం విలువ 1,10,000 వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి ఒక కెటిఎమ్ బైకు ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు .ఎవరైనా గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. కేసు దర్యాప్తులో పాల్గొని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మంగళగిరి గ్రామీణ సీఐ శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లను, ఎస్పీ అభినందించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ కుమార్, శేఖర్, చలమారావు, సాగర బాబు పాల్గొన్నారు.

# దేశానికి ఎనలేని సేవలు చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్

భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన మహోన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను తుడా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడే కాకుండా దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు అన్నారు

# వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు ప్రమోషన్స్ కల్పించండి.

## డి.టి.సి.పి.ని కోరిన సెక్రటరీలు

వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేజేషన్ సెక్రటరీలకు సీనియారిటీ లిస్ట్ రూపొందించి ఉద్యోగోన్నతి కల్పించాలని టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్. జే.విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు ను రాష్ట్ర వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీల అసోసియేషన్ నాయకులు కోరారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డిటిసిపి ని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పూర్ణచంద్ర సాయి, కో ఆర్డినేటర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియారిటీ లిస్ట్ సిద్ధం చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలని, ట్రేసర్ పే స్కేల్ వర్తింపజేయాలని, తమను సాంకేతిక బాధ్యతలకు పరిమితం చేయాలని, రేషనలైజేషన్ ప్రక్రియపై ఉద్యోగుల్లో ఉన్న అపోహలను నివృతి చేసి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. ఈ విషయాల పట్ల సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో కార్పొరేషన్ అధ్యక్షులు చల్లా గణేష్ కుమార్, లక్ష్మి ప్రియ, వెంకటేశ్వర్లు, ప్రేమచంద్, గోపీకృష్ణ, కవిత, యుగంధర్, అనిల్, హైదర్ అలీ తదితరులు ఉన్నారు.

# కోదాడ పీఎస్ ప్రంగణంలో భారీ అగ్ని ప్రమాదం

సూర్యాపేట

కోదాడ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. చెత్తను కాల్చేందుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గాలి వాటానికి వాహనాలకు నిప్పు రవ్వలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసారు.




# పంత్‌కు రూ.12 లక్షలు.. రెండోసారి దిగ్వేశ్‌కు భారీ జరిమానా

ముంబయి ఇండియన్స్‌ను చిత్తు చేసిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కు షాక్ తగిలింది. ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషభ్ పంత్‌తోపాటు యువ స్పిన్నర్ దిగ్వేశ్ రాఠికి జరిమానా విధిస్తూ ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. లఖ్‌నవూలోని అటల్ బిహారీ వాజ్‌పేయీ ఏకనా స్టేడియం వేదికగా మ్యాచ్ జరిగింది. పంత్‌కు రూ.12 లక్షలు జరిమానా విధించగా.. యువ బౌలర్ దిగ్వేశ్ వరుసగా రెండోసారి ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ ఆగ్రహానికి గురికావడం గమనార్హం.

"లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సారథి రిషభ్ పంత్ కు జరిమానా విధించాం. స్లో ఓవర్ రేట్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆర్టికల్ 2.22 ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పంత్‌కు రూ. 12 లక్షలు జరిమానా విధించాం" అని ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ తెలిపింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 'స్లో ఓవర్ రేట్' కారణంగా జరిమానా ఎదుర్కొన్న మూడో సారథి రిషభ్ పంత్. ఇంతకుముందు హార్దిక్ పాండ్య, రియాన్ పరాగ్‌పై ఫైన్ పడింది.

దిగ్వేశ్ ఖాతాలో 3 డీమెరిట్ పాయింట్లు

ముంబయిపై లఖ్‌నవూ విజయం సాధించడంలో దిగ్వేశ్ రాఠి ) కీలక పాత్ర పోషించాడు. నాలుగు ఓవర్ల స్పెల్‌లో ఒక్క వికెట్ తీసి 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు. కీలకమైన నమన్ ధీర్ (46)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. దీంతో అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. అయితే, నమన్‌ను ఔట్ చేసిన తర్వాత కూడా 'సంతకం' చేసినట్లుగా సంబరాలు నిర్వహించడంపై మ్యాచ్ రిఫరీ ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 2.5 కోడ్ ఆఫ్ కండక్ట్ లెవెల్ 1 నేరం కిందకు వస్తుందని.. దీంతో అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించినట్లు కమిటీ వెల్లడించింది. ఇప్పటికే పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లోనే ఇలానే వ్యవహరించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఒక డీమెరిట్ పాయింట్ వచ్చింది. ఇప్పుడీ ఘటనతో మరో రెండు డీమెరిట్ పాయింట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో అతడి ఖాతాలో 3 డీమెరిట్ పాయింట్లు ఉన్నట్లైంది.

# అమ్మా.. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్నా: రిపోర్టర్ ఫోన్ ఎత్తిన లాంగర్

సొంత మైదానంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ () అద్భుత విజయం సాధించింది. ముంబయి ఇండియన్స్‌ను 12 పరుగుల తేడాతో మట్టికరిపించింది. మ్యాచ్ అనంతరం లఖ్‌నవూ కోచ్ జస్టిన్ లాంగర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ఈసందర్భంగా మైక్‌లు ఉంచిన టేబుల్ పైనే ఓ రిపోర్టర్ ఫోన్ ఉంది. అప్పుడే కాల్ వచ్చింది. ఆ జర్నలిస్ట్ పర్మిషన్ తీసుకున్న లాంగర్ ఆ ఫోన్ కాల్‌కు సమాధానం ఇస్తూ.. "అమ్మా.. ఇప్పుడు 12.08 గంటలైంది (శుక్రవారం అర్ధరాత్రి). నేను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్నా" అని చెప్పడంతో అంతా నవ్వేశారు.





మయాంక్ విషయంలో..

" జాతీయ క్రికెట్ అకాడమీలో మయాంక్ యాదవ్ కోలుకుంటున్నాడు. అతడి బౌలింగ్ వీడియోలను చూశా. 90 నుంచి 95 శాతం ఎఫిషియన్సీతో బౌలింగ్ చేశాడు. అతడి రన్నప్ బాగుంది. మయాంక్ మళ్లీ మైదానంలోకి దిగితే ఐపీఎల్‌కే కాకుండా.. భారత క్రికెట్ జట్టుకు ప్రయోజనం. మయాంక్ కంటే వేగంగా బంతులేసే బౌలర్ టీమ్ఇండియాలో లేరని భావిస్తున్నా. అందుకే, అతడి గురించి ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుతున్నారు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పనితీరు చాలా బాగుంది. మా జట్టులో అవేశ్ ఖాన్, ఆకాశ్ దీప్ వంటి బౌలర్లు ఉన్నారు. తప్పకుండా మయాంక్ కూడా జట్టుతోపాటు త్వరలోనే చేరతాడని భావిస్తున్నా" అని వెల్లడించాడు.

రాఠి మా కీలక బౌలర్: రిషభ్ పంత్

యువ బౌలర్ దిగ్వేశ్ రాఠి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అతడిపై కెప్టెన్ రిషభ్ పంత్ ప్రశంసల వర్షం కురిపించాడు. "పిచ్ చాలా బాగుంది. ఇంతకుముందు విభిన్నమైన పిచ్‌పై ఆడాం. అయితే, ఎలాంటి వికెట్‌పైనైనా ఆడేందుకు ఎప్పుడూ సిద్ధమే. మిచెల్ మార్ష్ అద్భుతమైన ఆరంభం ఇచ్చాడు. ఆ తర్వాత మిడిలార్డర్ ఆడుతోంది. పరిస్థితికి అనుగుణంగా ఆడాం. దిగ్వేశ్ రాఠి మాకు కీలక బౌలర్. యువ క్రికెటర్ ఇలాంటి ప్రదర్శన చేయడం నిజంగా అద్భుతం" అని పంత్ (%=అంస్త్రుఎష్ట్ర ౖఖుత్%) వెల్లడించాడు.

# రోహిత్ ఎందుకు లేడు?




లఖ్‌నవూ: ఈ ఐపీఎల్‌లో వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (%=శీష్ట్రఙ్ రాష్ట్రుతీఎఖ%).. శుక్రవారం లఖ్‌నవూతో మ్యాచ్‌లో ఆడలేదు. నెట్స్‌లో సాధన చేస్తుండగా మోకాలికి బంతి తగలడంతో అతను అందుబాటులో లేకుండా పోయాడని జట్టు వర్గాలు తెలిపాయి. కానీ నిజంగా అదే కారణమా, లేక రోహిత్‌పై వేటు వేశారా అన్న అనుమానాలు అభిమానుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ సీజన్ తొలి మూడు మ్యాచ్‌ల్లో రోహిత్ వరుసగా 0, 8, 13 పరుగులే చేశాడు. గత మ్యాచ్‌లో అతణ్ని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించగా వైఫల్యంలో మార్పు లేకపోయింది. ఈ నేపథ్యంలో రోహిత్‌ను పక్కన పెట్టారేమో అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. తర్వాతి మ్యాచ్‌కు రోహిత్ అందుబాటులోకి వస్తే కానీ ఈ సందేహాలకు తెరపడవు.

# దిల్లీతో మ్యాచ్.. సీఎస్కే తరఫున యువ ఓపెనర్ ఎంట్రీ?

ఐపీఎల్ 2025 సీజన్‌లో ) తాము ఆడిన తొలి మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన చెన్నై సూపర్ కింగ్స్‌ ు వరుసగా రెండు ఓటములు ఎదురయ్యాయి. ఇప్పుడు మళ్లీ సొంత మైదానం చెపాక్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో పైకి రావాలనే లక్ష్యంతో సిద్ధమవుతోంది. ఇప్పటికే ధోనీ ( మళ్లీ సారథ్యం బాధ్యతలు చేపడతాడని వార్తలు వచ్చాయి. రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా ఈ మ్యాచ్‌లో ఆడే అవకాశం లేదు. దీంతో దిల్లీ క్యాపిటల్స్‌తో పోరుకు తాత్కాలికంగా ధోనీ కెప్టెన్సీ నిర్వహిస్తాడని సమాచారం. అయితే, రుతురాజ్ గైర్హాజరు కావడంతో బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు చేసే అవకాశం లేకపోలేదు.



వన్‌డౌన్‌లోకి త్రిపాఠి


గత మూడు మ్యాచుల్లోనూ రుతురాజ్ ( వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఓపెనర్‌గా వచ్చిన రాహుల్ త్రిపాఠి మాత్రం ఇక్కడ ఆకట్టుకోలేదు. దీంతో అతడిని వన్‌డౌన్‌లోకి పంపించి.. యువ ఆటగాడు 17 ఏళ్ల ఆయుష్ మాత్రేను ఓపెనర్‌గా పంపించాలని సీఎస్కే భావిస్తున్నట్లుంది. అప్పుడు రచిన్ రవీంద్రతో కలిసి ఆయుష్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాల్సి ఉంటుంది. మరోవైపు ఈసారైనా ధోనీ ముందువరుసలోకి వస్తాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. అతడు కనీసం ఆరో స్థానంలోనైనా బ్యాటింగ్‌కు వస్తే బాగుంటుందని ఇప్పటికే పలువురు మాజీలు సూచించారు. శివమ్ దూబెపై మరోసారి నమ్మకం ఉంచే అవకాశం ఉంది. గత మ్యాచుల్లో అతడు స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించలేదు. స్పిన్ కీలకంగా మారే చెన్నై పిచ్‌పై సీఎస్కే నూర్ అహ్మద్, రవీంద్ర జడేజా, అశ్విన్‌తో బరిలోకి దిగడం ఖాయమే. రచిన్ రూపంలో మరో స్పిన్ ఆల్‌రౌండర్ ఎలానూ ఉన్నాడు. పేసర్ జేమీ ఓవర్టన్ పవర్‌ప్లేలో భారీగానే పరుగులు ఇచ్చాడు. దీంతో అతడిని పక్కన పెట్టి సామ్ కరన్‌ను మళ్లీ తీసుకొనే ఆలోచనలో సీఎస్కే ఉన్నట్లు తెలుస్తోంది.

# 2025: అంచనాలు ఎక్కువ.. ఆట తక్కువ

ఐపీఎల్ 2025 సీజన్‌లో యువ క్రికెటర్లు చెలరేగుతుంటే.. సీనియర్లు మాత్రం వెనకబడిపోయారు. టీమ్ఇండియా టాప్ ప్లేయర్ల గణాంకాలను చూస్తుంటే ఇట్టే అర్థమైపోతుంది. తాజాగా రోహిత్ శర్మనే బెంచ్‌పై పెట్టే పరిస్థితి ఎదురైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు నిరాశపరిచిన 'స్టార్ల'పై ఓ లుక్కేద్దాం.

రూ.27 కోట్ల ఆటగాడు

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరను దక్కించుకున్న క్రికెటర్ రిషభ్ పంత్.




లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు సారథిగా వచ్చాడు. అంతకుముందు దిల్లీకి కెప్టెన్సీ చేసిన సంగతి తెలిసిందే. అతడిని రిటైన్ చేసుకోకపోవడంతో మెగా వేలంలోకి వచ్చాడు. లఖ్‌నవూ రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు నాలుగు మ్యాచుల్లో ఎల్ఎస్‌జీ రెండింట్లో విజయం సాధించింది. మరో రెండు మ్యాచుల్లో ఓడింది. అన్ని మ్యాచుల్లోనూ అతడు చేసిన పరుగులు మొత్తం కూడా 20 దాటలేదు. వరుసగా 0, 15, 2, 2.. ఇవీ పంత్ చేసిన రన్స్. ఒక దశలో లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా కూడా తీవ్రంగా మందలించినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు నికోలస్ పూరన్ దూకుడుగా ఆడుతుంటే.. పంత్ మాత్రం తన స్థాయికి తగ్గట్లు రాణించడం లేదు. ముమ్ముందు సరైన ప్రదర్శన ఇవ్వకపోతే కెప్టెన్సీ నుంచి తప్పించే అవకాశం లేకపోలేదు.

హిట్‌మ్యాన్‌కే చోటు లేదు

రోహిత్ శర్మ క్రీజ్‌లోకి వచ్చాడంటే పవర్ ప్లేలో ముంబయి ఇండియన్స్ స్కోరు దూసుకుపోతుందని అభిమానులు భావిస్తారు. అందుకుతగినట్టుగానే వచ్చీరావడంతోనే బౌండరీలతో హిట్‌మ్యాన్ విరుచుకుపడేవాడు. కానీ, గత సీజన్‌తోపాటు ఈసారి కూడా అతడి బ్యాట్ పరుగులు చేసేందుకు ఇబ్బంది పడుతోంది. ముంబయి నాలుగు మ్యాచులు ఆడగా.. తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో రోహిత్ ఆడలేదు. తొలి మూడు మ్యాచుల్లో రోహిత్ చేసిన పరుగులు 21. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోరు 13. ఒక మ్యాచ్‌లో కనీసం పరుగుల ఖాతా కూడా తెరవలేదు. టీమ్ఇండియాలో అతడి భవిష్యత్తుపై చర్చ జరుగుతున్న వేళ ఇలాంటి ప్రదర్శన చేస్తుండటం అభిమానులను ఇంకా టెన్షన్‌కు గురిచేస్తోంది. ఫామ్‌లో లేకుండా ఇంకెంతకాలం నెట్టుకొస్తాడనేది పలువురి విమర్శ.

యశస్వి.. ఇలాగైతే ఎలా..?

గతంలో ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన యశస్వి జైస్వాల్‌కు టీమ్ఇండియాలో చోటు దక్కింది. భారత్ తరఫున దూకుడుగా ఆడిన యశస్వి జైస్వాల్ వచ్చే టీ20 ప్రపంచ కప్‌లో 'రోహిత్' ప్లేస్‌ను భర్తీ చేస్తాడని అంతా భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఐపీఎల్ 18వ సీజన్ బరిలోకి దిగిన యశస్వి తేలిపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. రాజస్థాన్ రాయల్స్ తరఫున మూడు మ్యాచుల్లో చేసిన పరుగులు 1, 29, 4. ఓపెనర్‌గా పవర్‌ప్లేలో దూకుడు ప్రదర్శించే క్రమంలో వికెట్‌ను సమర్పించేస్తున్నాడు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. ఇలాగే కొనసాగితే యశస్విపై వేటు పడినా ఆశ్చర్యపోనక్కర్లేదు. టీమ్ఇండియా భవిష్యత్తు సారథిగానూ యశస్వి పేరు చర్చకొస్తున్న వేళ.. ఇలాంటి ఆటతీరుతో స్థానం కూడా కష్టమేననేది క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం. తీవ్ర పోటీ నేపథ్యంలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కఠిన నిర్ణయాలు తీసుకొనేందుకు ఏమాత్రం వెనకడుగు వేయడు.

ఒక్క మ్యాచ్‌లోనే..

ఐపీఎల్ వేలంలో రూ.23.75 కోట్లు వెచ్చించి మరీ కోల్‌కతా నైట్‌రైడర్స్ వెంకటేశ్ అయ్యర్‌ను తీసుకుంది. తీరా అతడు సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై (60 పరుగులు 29 బంతుల్లో) మినహా తొలి రెండు మ్యాచుల్లో ఘోరంగా విఫలమయ్యాడు. సింగిల్ డిజిట్‌కే పరిమితమై నిరాశపరిచాడు. ఎస్ఆర్‌హెచ్‌తో మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ తన వైఫల్యాన్ని తక్కువ చేసేందుకు ప్రయత్నించాడు. అయితే, దూకుడుగా ఆడే క్రమంలో వికెట్ కోల్పోవడం సహజమే. కానీ, భారీ మొత్తం సొంతం చేసుకున్నప్పుడు ప్రతి మ్యాచ్‌లోనూ కనీస ఆటతీరును ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో వెంకటేశ్ అయ్యర్ మెరుగైతే 'కెప్టెన్సీ' దక్కే ఛాన్స్ లేకపోలేదు. ఈ సీజన్‌లోనే ఆ బాధ్యతలు చేపట్టాల్సింది. కానీ, అజింక్య రహానె సీనియారిటీని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంలో వెంకటేశ్‌కు అవకాశం ఇవ్వలేదు. మెరుగైన ఆటతీరు ప్రదర్శిస్తే తప్పకుండా సారథ్యం దక్కనుంది.

'సెంచరీ' మురిపెం సరిపోతుందా?

బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయిన తర్వాత ఇషాన్ కిషన్ ముంబయి నుంచి హైదరాబాద్‌కు మారిపోయాడు. తన సత్తా ఏంటో చాటి మళ్లీ టీమ్ఇండియాలోకి రావాలనేది అతడి ఉద్దేశం. అందుకు తగినట్లుగానే మొదటి మ్యాచ్‌లోనే సెంచరీ (106)తో మెరిశాడు. ఆ తర్వాతే అసలు కథ మొదలైంది. ఇటు సన్‌రైజర్స్ వరుసగా ఓటములను చవిచూడగా.. ఇషాన్ కిషన్ కూడా సింగిల్ డిజిట్‌కే పరిమితమై నిరాశపరిచాడు. గత మూడు మ్యాచుల్లో అతడు వరుసగా 0, 2, 2 పరుగులు మాత్రమే చేశాడంటే నమ్మగలమా? బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌పై ఎవరైనా పరుగులు చేస్తారు. ఓపెనర్లు విఫలమైనప్పుడు, పిచ్ బౌలింగ్‌కు సహకరిస్తున్నప్పుడు క్రీజ్‌లో నిలదొక్కుకొని రాణిస్తేనే ఆ ఆటగాడికి అసలైన విలువ. ఈ విషయంలో ఇషాన్ కిషన్ మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతానికైతే అతడి స్థానానికి ఏ ఢోకా లేదు. ఇలాగే కొనసాగితే మాత్రం టీమ్ఇండియాలోకి రావాలన్న అతడి ఆలోచనకు తెరపడినట్లే.

# యాడ్ సైజ్‌లోనే 'క్షమాపణలు' ప్రచురించారా?.. పతంజలిని ప్రశ్నించిన సుప్రీం



తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించిన కేసులో బహిరంగ క్షమాపణలు చెబుతూ దినపత్రికల్లో ప్రకటనలు ఇచ్చామని ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి ఆయుర్వేద మంగళవారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఉత్పత్తులకు సంబంధించి ఇచ్చే యాడ్‌ల సైజులోనే క్షమాపణల ప్రకటన ఇచ్చారా? మరి ముందే ఎందుకు ప్రచురించలేదు? అంటూ ప్రశ్నలు సంధించింది.పతంజలి కేసు విచారణ సందర్భంగా ఆ కంపెనీ తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ మంగళవారం వాదనలు వినిపించారు. 67 పత్రికల్లో ప్రకటనలు ఇచ్చామని, అందుకోసం కోసం రూ.10 లక్షలు ఖర్చు చేసినట్లు కోర్టుకు వెల్లడించారు. దీనిపై జస్టిస్ హిమా కోహ్లీ స్పందిస్తూ.. "క్షమాపణలను ప్రముఖంగా ప్రచురించారా? గతంలో ఉత్పత్తుల యాడ్‌లలో ఉపయోగించిన ఫాంట్‌నే వాడారా? అదే సైజ్‌లో క్షమాపణలను పబ్లిష్ చేశారా?" అని ప్రశ్నించారు. అలాగే రూ.లక్షలు ఖర్చు చేశామన్న రోహత్గీ వాదనపై స్పందిస్తూ.. "తమకు సంబంధం లేదు" అని న్యాయమూర్తి అన్నారు. ఈ నేపథ్యంలో క్షమాపణలు చెబుతూ పెద్ద పరిమాణంలో మరోసారి అదనపు ప్రకటనలు ప్రచురిస్తామని రోహత్గీ కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ధర్మాసనం ఏప్రిల్ 30కి వాయిదా వేసింది. కోర్టు ధిక్కార అంశాన్ని సైతం అప్పుడే విచారిస్తామని పేర్కొంది. పత్రికల్లో వచ్చిన క్షమాపణల ప్రకటనలను రెండు రోజుల్లోగా సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి పై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో ఆ సంస్థను మందలించింది. దీంతో ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో సంస్థ తరఫున న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు. కానీ, వాటిని ఉల్లంఘించడంతో కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ఇప్పటికే రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణ పలుమార్లు కోర్టుకు బేషరతు క్షమాపణలు చెప్పారు. కోర్టుకు వాటిని అంగీకరించకపోగా.. చర్యలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే పత్రికల్లో ప్రకటనల ద్వారా పతంజలి క్షమాపణలు ప్రచురించింది.

# రిలయన్స్ టర్నోవర్ రూ.10 లక్షల కోట్లు

"అన్ని విభాగాలు బలంగా రాణించాయి. దీంతో పలు మైలురాళ్లను కంపెనీ సాధించగలిగింది. పన్నుకు ముందు లాభాల విషయంలో రూ.లక్ష కోట్లను అధిగమించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచిందని చెప్పడానికి సంతోషిస్తున్నా. డిజిటల్ రిటైల్ విభాగాల్లో మంచి జోరు కనిపిస్తోంది. "రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీరిలయన్స్ ఇండస్ట్రీస్ మార్చి త్రైమాసిక నికర లాభంలో పెద్దగా మార్పు కనిపించకపోయినా.. వార్షిక లాభంలో మాత్రం రికార్డులు తిరగరాసింది. ముడి చమురు, పెట్రోరసాయనాల వ్యాపారాలు గణనీయంగా రాణించడంతో పాటు.. టెలికాం, రిటైల్ విభాగాల్లో జోరు కొనసాగడం ఇందుకు నేపథ్యంగా నిలిచింది.



త్రైమాసికం వారీగా..2023-24 జనవరి-మార్చిలో రిలయన్స్ ఏకీకృత నికర లాభం రూ.18,951 కోట్లు (ఒక్కో షేరుకు రూ.28.01)గా నమోదైంది. 2022-23 ఇదే త్రైమాసిక లాభం రూ.19,299 కోట్ల (ఒక్కో షేరుకు రూ.28.52) తో పోలిస్తే ఈసారి అతి స్వల్పంగా తగ్గింది. త్రైమాసికం వారీగా అంటే అక్టోబరు-డిసెంబరు లాభం రూ.17265 కోట్లతో పోలిస్తే పెరిగింది.త్రైమాసిక ఎబిటా (వడ్డీ, పన్నులు, తరుగుదల, తనఖాకు ముందు లాభం) 14.3% పెరిగి రూ.47,150 కోట్లుగా నమోదైంది. అన్ని వ్యాపారాల్లో వృద్ధి కనిపించడంతో కార్యకలాపాల ఆదాయం సైతం 11% పెరిగి రూ.2.64 లక్షల కోట్లకు చేరింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికిగత ఆర్థిక సంవత్సరం (2023-24) పూర్తి కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే రిలయన్స్ ఇండస్ట్రీస్ రికార్డులు సృష్టించింది. నికర లాభం రూ.69,621 కోట్లుగా నమోదైంది. ఇప్పటిదాకా ఏ ఆర్థిక సంవత్సరంలో అయినా సంస్థ ఆర్జించిన అత్యధిక లాభం ఇదే. 2022-23లో లాభం రూ.66,702 కోట్లుగా ఉంది. టర్నోవరు కూడా రూ.10 లక్షల కోట్లకు చేరింది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. 2022-23లో రూ.9.74 లక్షల కోట్లుగా ఉన్న టర్నోవరు, 2023-24లో 2.6% పెరిగి రూ.10 లక్షల కోట్లుగా నమోదైంది.

పెరిగిన జియో వినియోగదార్లురిలయన్స్ జియో వినియోగదార్లు 2023 డిసెంబరు చివరకు 47.09 కోట్లుగా ఉండగా.. 2024 మార్చి ఆఖరుకు 48.18 కోట్లకు చేరారు. సగటు వినియోగదారు ఆదాయం (ఆర్పు) పెద్దగా మార్పు లేకుండా రూ.181.7గా నిలిచింది. మార్చి త్రైమాసికంలో జియో ఇన్ఫోకామ్ నికర లాభం 12% వృద్ధితో రూ.5,583 కోట్లకు చేరుకుంది. స్థూల ఆదాయం 13% పెరిగి రూ.33,835 కోట్లకు చేరగా.. కార్యకలాపాల ఆదాయం 13.4% వృద్ధితో రూ.28,871 కోట్లకు పెరిగింది. డేటా రద్దీ 40.9 బిలియన్ జీబీలుగా నమోదైంది. డిసెంబరు త్రైమాసికంలో ఇది 38.1 బిలియన్ జీబీలుగా ఉంది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి జియో రూ.21,424 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. 2022-23లో రూ.19,124 కోట్ల లాభాన్ని ప్రకటించింది. దేశవ్యాప్తంగా జియో 5జీ వినియోగదార్ల సంఖ్య 10.8 కోట్లకు పైగా నమోదైంది. చైనా వెలుపల అతిపెద్ద 5జీ వినియోగదార్లున్న ఆపరేటరు జియోనే.జియో ప్లాట్‌ఫామ్స్ పూర్తి ఆర్థిక సంవత్సర ఆదాయం 11.6% వృద్ధితో రూ.1,09,558 కోట్లకు చేరింది.జియో ఎండీల్లో ఒకరైన సంజయ్ మశ్రువాలా(76) రాజీనామా చేసినట్లు కంపెనీ తెలిపింది. ఈయన ధీరూభాయ్ సమయం నుంచీ కంపెనీలో ఉన్నారు.రూ.3 లక్షల కోట్లకు 'రిటైల్' స్థూల ఆదాయంజనవరి-మార్చిలో రిటైల్ వ్యాపారంలో లాభం, అంతక్రితం ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 11.7% పెరిగి రూ.2,698 కోట్లకు చేరుకుంది. కొత్త స్టోర్లు 562 జతకావడంతో మొత్తం సంఖ్య 18,836కు చేరుకుంది. 2023-24 మొత్తంమీద రిటైల్ వ్యాపార స్థూల ఆదాయం రూ.3 లక్షల కోట్లను అధిగమించింది. మార్చి త్రైమాసికంలో ఆదాయం 10.6% పెరిగి రూ.76,627 కోట్లకు చేరుకుంది.చమురు విభాగంలో..రిలయన్స్ ప్రధాన వ్యాపారమైన చమురు రిఫైనింగ్-పెట్రోరసాయనాల వ్యాపారం(ఓ2సీ) ఆదాయం నాలుగో త్రైమాసికంలో 11% పెరిగి రూ.1,42,634 కోట్లకు చేరుకుంది. ఎబిటా 3% వృద్ధి చెందింది. చమురు-గ్యాస్ ఎబిటా 47.5% పెరిగి రూ.5,606 కోట్లకు చేరుకుంది. కేజీ-డి6 బ్లాక్‌లో ప్రస్తుతం రోజుకు 30 మిలియన్ ఘనపు మీటర్ల గ్యాస్, 23,000 బ్యారెళ్ల చమురు ఉత్పత్తి అవుతోంది.అప్పులు పెరిగాయ్2023 డిసెంబరు చివరకు కంపెనీకి రూ.3.11 లక్షల కోట్ల రుణాలుండగా.. 2024 మార్చి ఆఖరుకు ఇవి రూ.3.24 లక్షల కోట్లకు పెరిగాయి. నికర రుణాలు ఏడాది కిందటితో పోలిస్తే రూ.1.25 లక్షల కోట్ల నుంచి రూ.1.16 లక్షల కోట్లకు తగ్గాయి.

# ఆధ్యాత్మిక పర్యటనలకు చలో.. చలో

దిల్లీ: భారతీయులు తరచుగా ఆధ్యాత్మిక పర్యటనలకు వెళుతున్నట్లు మేక్‌మైట్రిప్ ఇండియా రూపొందించిన నివేదికలో తేలింది. అయోధ్య, ఉజ్జయిని, బద్రినాథ్ లాంటి ఆధ్యాత్మిక ప్రదేశాల వివరాల కోసం, ఇంటర్నెట్‌లో వెతకడం పెరిగిందని పేర్కొంది. తనకున్న 10 కోట్ల మంది క్రియాశీలక వార్షిక వినియోగదార్ల అభిప్రాయాలు, పర్యాటక ధోరణుల ఆధారంగా సంస్థ ఈ నివేదిక రూపొందించింది. దీని ప్రకారం...ఏడాదికి మూడు సార్లకు మించి పర్యాటక ప్రదేశాల్లో విహరిస్తున్న వారి సంఖ్య 25% పెరిగింది. పుణ్యక్షేత్రాలకు వెళ్లి రావాలన్న ఆసక్తి పెరగడం ఇందుకు ఓ కారణం. 2021తో పోలిస్తే 2023లో ఆధ్యాత్మిక ప్రదేశాల కోసం అన్వేషించిన వారి సంఖ్య 97% పెరిగింది. ముఖ్యంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఈ ధోరణి ఎక్కువగా ఉంది.2022తో పోలిస్తే 2023లో అయోధ్య కోసం అన్వేషించిన వారి సంఖ్య 585% పెరగడం గమనార్హం. ఉజ్జయిని, బద్రినాథ్ క్షేత్రాల వివరాల కోసం అన్వేషించిన వారి సంఖ్య కూడా వరుసగా 359%, 343% శాతం పెరిగింది.వారాంతపు సెలవు దినాల్లో పర్యటించేందుకూ ఎక్కువ మంది ఇష్టపడుతున్నారు. 2022తో పోలిస్తే 2023లో జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ కోసం అన్వేషించిన వారి సంఖ్య 131% పెరిగింది.



ఊటీ, మున్నార్ లాంటి హిల్ స్టేషన్లు కూడా పర్యాటకులకు ప్రాధాన్య ఎంపికలుగా మారాయి.అంతర్జాతీయ ప్రదేశాల కొస్తే.. ఎక్కువ మంది అన్వేషించిన వాటిల్లో తొలి మూడు స్థానాల్లో దుబాయ్, బ్యాంకాక్, సింగపూర్ ఉన్నాయి. మన దేశం నుంచి ఎక్కువ దూరం ప్రయాణించే పర్యాటక ప్రదేశాల విషయంలో లండన్, టొరెంటో, న్యూయార్క్ ముందు వరసలో ఉన్నాయి. హాంకాంగ్, అల్మటీ (కజకిస్తాన్), పారో (భూటాన్), బాకు (అజర్‌బైజాన్), డా నాంగ్ (వియత్నాం), టిబిలిసి (జార్జియా) లాంటి ప్రాంతాలపైనా ఇటీవల ఆసక్తి పెరుగుతోంది.

# గుంపులో స్మార్ట్‌ఫోన్లు కొట్టేస్తే.. చిన్న ట్రిక్‌తో పట్టేశాడు..



స్మార్ట్‌ఫోన్ లేనిదే రోజు గడవని పరిస్థితి. కేవలం ఫోన్ నంబర్లే కాదు.. మన వ్యక్తిగత, ఆర్థిక సమాచారమూ అందులోనే ఉంటోంది. మన అశ్రద్ధ వల్ల స్మార్ట్‌ఫోన్ పోతే.. దానికి ఎవర్నీ నిందించక్కర్లేదు. ఒకవేళ ఎవరైనా ఉద్దేశపూర్వకంగా మన స్మార్ట్‌ఫోన్లు కొట్టేస్తే.. బాధపడాల్సి వస్తుంది. పైగా వందల మంది గుమిగూడినచోట అలాంటిదేమైనా జరిగితే ఇక వాటిపై ఆశలు వదులుకోవాల్సిందే. అంతమంది గుమిగూడిన చోట కూడా కొట్టేసిన ఫోన్లను సింపుల్ ట్రిక్‌తో కనిపెట్టి రెండు ఫోన్లను పొందగలిగాడు ఓ టెక్ ఇన్‌ఫ్లూయెన్సర్. ఇంతకీ ఏం జరిగింది? అంతమందిలో ఉన్నా తన ఫోన్లను ఎలా కనిపెట్టగలిగాడు?టెక్ ఇన్‌ఫ్లూయెన్సర్లలో ఒకరైన షారుక్.. గతేడాది రంజాన్ సందర్భంగా జరిగిన ఘటనను తాజాగా పంచుకున్నాడు. తన భార్యతో దిల్లీలోని జామా మసీదుకు ఇఫ్తార్ విందుకు వెళ్లినప్పుడు జరిగిన సంఘటన మొత్తాన్ని వివరించాడు. రెండు ఫోన్లు ఎలా పోగొట్టుకున్నదీ.. వాటిని ఎలా తిరిగి పొందిందీ తెలిపాడు. వరుస ట్వీట్లలో దాన్ని వివరించాడు.వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు!"2023 ఏప్రిల్ 15న దిల్లీలోని రంజాన్ నెల సందర్భంగా జామా మసీదుకు నేనూ, నా భార్య ఇఫ్తార్ విందుకు వెళ్లాం. చుట్టూ ఇసుకేస్తే రాలనంత జనం. మా దగ్గర మూడు ఫోన్లు ఉన్నాయి. ఐఫోన్ 13, షావోమి సివి2, రెడ్‌మీ కే50 అల్ట్రా. మూడు ఫోన్లనూ బ్యాగ్‌లో ఓ జిప్‌లో పెట్టాం. కాసేపటి తర్వాత చూస్తే బ్యాగు తెరిచి ఉంది. అందులో ఐఫోన్, షావోమి ఫోన్లు మాయమయ్యాయి. చూసిన వెంటనే 'దొంగా.. దొంగా. నా ఫోన్లు ఎవరో కొట్టేశారు' అంటూ గట్టిగా అరిచా. అయినా ఫలితం లేకపోయింది. అక్కడే ఉన్న అధికారులకు వెంటనే సమాచారం చేరవేశా. నాకు సాయం చేయకపోగా.. 'మీలాంటి వాళ్ల కోసమే మైక్‌లో చెప్తుంటాం. మమ్మల్ని పట్టించుకుంటేగా' అంటూ మాపైనే తిరిగి అరిచారు.

ఏం చేశానంటే? తొలుత ఐఫోన్‌కు కాల్ చేశా. స్విచ్ఛాఫ్ అని వచ్చింది. తర్వాత ఇంకో ఫోన్‌కు కాల్ చేశా. ఆ ఫోన్ ఆన్‌లోనే ఉంది. ఆ ఫోన్‌ను ఆపలేకపోయారు. షట్‌డౌన్ కన్ఫర్మేషన్ ఫీచర్‌ని ఎనేబుల్ చేసుకోవడమే దానికి కారణం. ఈ ఫీచర్ ఆన్‌లో ఉన్నప్పుడు స్విచ్ఛాఫ్ చేయాలంటే పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే. దీంతో ఆ ఫోన్‌ను అలానే ఉంచేశారు. వెంటనే నా దగ్గర ఉన్న వేరే మొబైల్‌లో 'ఫైండ్ మై డివైజ్ ' ఫీచర్ ఓపెన్ చేశాను. అందులో చూస్తే... మొబైల్ లొకేషన్ అదే మసీదు ప్రాంగణంలో చూపించింది. ఫైండ్ మై డివైజ్‌లో మిస్ అయిన మొబైల్ సెలక్ట్ చేసుకొని.. ట్యాప్ సౌండ్ క్లిక్ చేశా. దీంతో ఆ ఫోన్ మోగడం మొదలైంది. ఆ సౌండ్‌ను సైలెంట్ చేయాలన్నా అవతలి వారికి కుదరదు.ఆ ఫోన్ నుంచి శబ్దం గట్టిగా వస్తూనే ఉండటంతో... వెంటనే ఆఫోన్‌కి కాల్ చేశా. అప్పటివరకు ఫోన్ ఎత్తని వ్యక్తి.. తర్వాత చేసేది లేక కాల్ ఎత్తి.. మసీదు గేట్ నంబర్ 2 దగ్గరకు వచ్చి రిసీవ్ చేసుకోవాలని చెప్పాడు. నేను వెళ్లగానే రెండు ఫోన్లూ నా చేతికిచ్చాడు.'కిందపడిపోతే తీసుకున్నా' అని చెప్పాడు. నా ఫోన్లు నాకు దొరికేసరికి నేనూ ఏం మాట్లాడలేదు. కాస్త ఓపిగ్గా ఆలోచించడం మూలంగానే నా ఫోన్లు నాకు దొరికాయి. అదే ఆ దొంగ కాస్త తెలివైనవాడు అయితే నా ఫోన్లు అంతే!" అంటూ పోస్ట్ పెట్టాడు. 'బాగా చెప్పావ్ బ్రో' అంటూ ఒకరు.. 'ఈ ట్రిక్ రివీల్ చేసి లేనిపోని ఐడియాలు ఇవ్వకు బ్రో' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# ఆరోగ్య బీమా ప్రీమియం భారం కాకుండా

ఆర్థిక ప్రణాళికలో ఆరోగ్య బీమా పాలసీ ఎంతో కీలకంగా మారింది. ఊహించని వైద్య ఖర్చులను తట్టుకునేందుకు పూర్తి స్థాయి ఆరోగ్య బీమా పాలసీ అనివార్యం అవుతోంది. మరోవైపు ఈ పాలసీల ప్రీమియం ఏటా 10-15 శాతం వరకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రీమియం భారం కాస్త తగ్గించుకునేందుకు ఉన్న మార్గాలేమిటో తెలుసుకుందాం.ఆరోగ్య బీమా పాలసీని చిన్న వయసులోనే తీసుకోవడం ఎప్పుడూ ముఖ్యం. అప్పుడు బీమా ప్రీమియం తక్కువగా ఉంటుంది. పైగా యువతకు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉండటం చాలా అరుదు. సాధారణంగా వైద్య పరీక్షల అవసరమూ లేకుండానే పాలసీ ఇస్తారు. ఆరోగ్య బీమా పాలసీ పునరుద్ధరణ సమయంలోనూ ప్రీమియం పెంపు స్వల్పంగా ఉంటుంది. ముందుగానే పాలసీ తీసుకుంటే.. చాలా ఏళ్ల వరకూ తక్కువ ప్రీమియానికే పాలసీ తీసుకునే అవకాశం ఉంటుంది.చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఆసుపత్రికి వెళ్లడం అవసరంగా మారుతోంది. ఒక్కసారి ఆసుపత్రికి వెళ్లినా.. రూ.5,000 వరకూ ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఇలాంటప్పుడూ బీమా పరిహారం ఇచ్చేలా ఓపీడీలాంటి అనుబంధ పాలసీలను ఎంచుకోవాలి. స్వల్పంగా ప్రీమియం పెరిగినా, తర్వాత వచ్చే ప్రయోజనాలు అధికంగానే ఉంటాయి.



ఆరోగ్య బీమా పాలసీకి చెల్లించిన ప్రీమియానికి సెక్షన్ 80డీ కింద ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది. సొంతంగా, కుటుంబానికి అంతటికీ తీసుకున్న పాలసీకి చెల్లించిన ప్రీమియానికి గరిష్ఠంగా రూ.25,000 వరకూ పన్ను మినహాయింపు క్లెయిం చేసుకోవచ్చు. తల్లిదండ్రుల కోసం (సీనియర్ సిటిజన్లు) పాలసీ తీసుకున్నప్పుడు రూ.50 వేల వరకూ క్లెయిం చేసుకోవచ్చు. ఇలా పన్ను ఆదా వల్ల మిగిలిన మొత్తాన్ని ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియాన్ని చెల్లించేందుకు వాడుకోవాలి.మీ అవసరం, బడ్జెట్‌కు తగిన పాలసీని ఎంచుకోవాలి. రూ.5లక్షల పాలసీని ఎంచుకునేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న వాటన్నింటినీ పరిశీలించాలి. మీ బడ్జెట్ అనుమతించిన మేరకు ప్రీమియం చెల్లించాలి. అధిక ప్రీమియం పాలసీలను తీసుకోవాల్సిన అవసరమేమీ లేదు. అదే సమయంలో చెల్లింపుల చరిత్ర చూసుకోవడమూ మర్చిపోవద్దు. అవసరం లేని అదనపు సౌకర్యాలను ఎంచుకోవద్దు. దీనివల్ల ప్రీమియం పెరుగుతుంది.ఆరోగ్యకరమైన జీవన శైలి ఉన్నవారికి బీమా సంస్థలు ప్రీమియంలో రాయితీనిస్తున్నాయి. వెల్‌నెస్ ప్రోగ్రాంల పేరుతో ఈ ప్రయోజనాలను అందిస్తున్నాయి. వీటిని పరిశీలించవచ్చు. ఇందులో భాగంగా ఆరోగ్య పరీక్షల్లోనూ రాయితీలు లభిస్తాయి. పాలసీ పునరుద్ధరణ సమయంలోనూ కొంత తగ్గింపు వర్తిస్తుంది.ఆసుపత్రిలో చేరినప్పుడు చికిత్స ఖర్చులో కొంత మొత్తాన్ని భరించే విధంగానూ పాలసీని ఎంచుకోవచ్చు. సాధారణంగా ఇది 10-20 శాతం వరకూ ఉంటుంది. ఇలా ఎంచుకున్న పాలసీలకు ప్రీమియం తక్కువగా ఉంటుంది. సాధ్యమైనంత వరకూ వీటిని తీసుకోకపోవడమే మంచిది. తీసుకున్నా 10 శాతానికి మించి సహ చెల్లింపు ఉండకూడదు.మార్కెట్లో ఉన్న అన్ని పాలసీలనూ ఒకసారి పోల్చి చూసుకోండి. అందులో నుంచి మీ అవసరాలకు తగిన పాలసీని ఎంచుకునే ప్రయత్నం చేయండి. ముఖ్యంగా పాలసీ తీసుకునేటప్పుడు మీ ఆరోగ్య వివరాలు, ఆహార అలవాట్ల గురించి ఎలాంటి దాపరికం లేకుండా తెలియజేయడం మర్చిపోవద్దు.పునరుద్ధరణ సమయంలో ఇతర సంస్థలకు మారేందుకు ప్రయత్నించవచ్చు. కొన్ని బీమా సంస్థలు అదే పాలసీని తక్కువ ధరకు అందిస్తామని చెబుతుంటాయి. అన్ని షరతులూ మీకు అనుకూలంగా ఉంటే.. ప్రీమియం తక్కువగా వసూలు చేస్తున్న సంస్థకు మారొచ్చు. ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే ఈ నిర్ణయం తీసుకోవాలి.సూపర్ టాపప్ పాలసీలను ఎంచుకోవడం ద్వారా తక్కువ ప్రీమియానికే అధిక మొత్తంతో పాలసీని తీసుకునేందుకు వీలవుతుంది. మీ ప్రాథమిక పాలసీ రూ.5లక్షలు ఉంటే.. అక్కడి నుంచి సూపర్ టాపప్ పాలసీని తీసుకునే విషయాన్ని పరిశీలించాలి.

# వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు!

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ తన ప్లాట్‌ఫామ్‌ను ఆల్-ఇన్-వన్‌గా రూపుదిద్దేందుకు ప్రయత్నిస్తోంది. ఆ దిశగా కొత్త కొత్త ఫీచర్లు జోడిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) సదుపాయాన్ని తీసుకొచ్చిన ఈ యాప్.. మరో కొత్త ఫీచర్‌కు సిద్ధమవుతోంది. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు, వీడియోలు, ఫైల్స్‌ను షేర్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. అంటే ఇకపై నెట్‌వర్క్‌తో సంబంధం లేకున్నా మీ డాక్యుమెంట్లను పంపించొచ్చన్నమాట.సాధారణంగా నెట్‌వర్క్ సదుపాయం లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్‌ఇట్, నియర్ బై షేర్ వంటి అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, సినిమాలు పంపిస్తుంటారు. అచ్చం ఆ తరహా సేవల్నే వాట్సప్ అందుబాటులోకి తేనుంది. దీనివల్ల ఎటువంటి ప్రత్యేక యాప్ వినియోగించాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లను మరింత వేగంగా సురక్షితంగా పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడనుంది. ఈ ఫీచర్ ఎనేబల్ చేసుకోవాలంటే వాట్సప్ సిస్టమ్ ఫైల్, ఫొటోల గ్యాలరీ యాక్సెస్ లాంటి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. డీజీసీఏమీరు పంపించాలనుకుంటున్న వ్యక్తి మొబైల్ బ్లూటూత్ కనెక్ట్ అయ్యేంత దగ్గర్లో ఉంటేనే ఆఫ్‌లైన్ షేరింగ్‌కు వీలవుతుంది. బ్లూటూత్ ఆన్ చేసి దగ్గర్లోని వాట్సప్ యూజర్ పరికరాన్ని గుర్తించి ఫైల్ సెండ్ చేయాలి. అవతలి వ్యక్తి అనుమతి ఇస్తేనే ఈతరహా షేరింగ్ సాధ్యమవుతుంది. వద్దనుకుంటే ఆఫ్ చేసే సదుపాయం కూడా ఉంది. వాట్సప్ ద్వారా వివిధ రకాల ఫైల్స్‌ను పంపడాన్ని సులభతరం చేయడం కోసం ఈ ఫీచర్‌ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు వాట్సప్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందించే 'వాబీటా ఇన్ఫో' తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలోనే ఉంది. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి రానుంది.

# : ఒకడు లైట్ వేస్తాడు.. మరొకడు అడ్డంగా వెళ్తాడు.. థియేటర్‌లో ఇవన్నీ భరించాల్సిందే



థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకుడి దృష్టి మరలకుండా చేయడం అతి పెద్ద సవాల్ అని, ప్రస్తుతం ఫిల్మ్ మేకర్స్ అందరూ ఈ పరిస్థితి ఎదుర్కొంటున్నారని నటుడు మాధవన్ అభిప్రాయపడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమా మేకింగ్, ప్రస్తుత పరిస్థితులు తదితర విషయాలపై మాట్లాడారు.

''ఒకప్పుడు వేము సినిమా చూడటానికి థియేటర్‌కు వెళ్తే, ఇంటర్వెల్‌లో తినడానికి పెద్దగా ఆప్షన్స్ ఉండేవి కావు. అయితే పాప్‌కార్న్ లేదంటే సమోస. ఇప్పుడు మీకు కావాల్సినన్ని ఎంపికలు ఉన్నాయి. అప్పట్లో కుటుంబంతో కలిసి సినిమా చూడటమనేది ఎంతో వైవిధ్యంగా ఉండేది. థియేటర్‌కు వెళ్లిన దగ్గరి నుంచి పార్కింగ్, జనాలను తోసుకుంటూ టికెట్ కొనడం, మన ఫ్యామిలీని ఎవరూ నెట్టకుండా రక్షణగా నిలబడటం, ఇంటర్వెల్‌లో పాప్‌కార్న్ తీసుకురావడం వరకూ ఎన్నో దశలు ఉండేవి. సినిమా చూసి, బయటకు వచ్చిన తర్వాత అదొక అద్భుతమైన అనుభూతిగా అనిపించేది''

''ప్రస్తుతం థియేటర్‌లో ఈ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పోటీ ప్రపంచాన్ని తట్టుకోవడానికి ఇంటర్వెల్‌లో మీ దగ్గరకే మెనూ వస్తుంది. థియేటర్‌లో కూర్చొని ఉంటే సడెన్‌గా ఏదో ఒక పక్క మొబైల్ ఫోన్ ఫ్లాష్ లైట్ వెలుగుతూ ఉంటుంది. నచ్చిన ఆహారం అందించడానికి మెనూ కార్డుతో థియేటర్ సిబ్బంది వస్తారు. పాప్‌కార్న్ నుంచి పానీపూరీ వరకూ అన్నీ తీసుకొస్తున్నారు. పానీపూరి వస్తే, అది ఏ పానీతో చేశారో చూడటానికి మళ్లీ ఫ్లాష్ లైట్ వేస్తారు. మీరు సినిమా చూడాలంటే వీటన్నింటినీ భరించాలి. ఇదే సమయంలో మూవీ ఏమాత్రం ఆకట్టుకోలేకపోయినా, మనతో వచ్చిన తల్లిదండ్రులు 'మనీ వేస్ట్' అంటూ ఏదో ఒకటి మాట్లాడటం మొదలు పెడతారు. సినిమా క్లైమాక్స్‌కు వచ్చే సరికి పార్కింగ్ ఏరియా నుంచి బయటపడాలన్న ఉద్దేశంతో ఒక్కొక్కరూ లేచి సినిమా చూస్తున్న మిగిలిన వారికి అడ్డంగా వెళ్తూ ఇబ్బంది కలిగిస్తారు. ఇన్ని ఇబ్బందుల మధ్య సినిమా ఏ మాత్రం మెప్పించకపోయినా, ప్రేక్షకులు అస్సలు క్షమించరు''

''ప్రస్తుతం చిన్నారులు ఆసాంతం సినిమా చూసేలా చేయడం అన్నింటికన్నా పెద్ద సమస్య. కె-పాప్ కల్చర్ వారిపై ప్రభావం చూపుతోంది. చాలామంది పిల్లలు కొరియన్ భాష నేర్చుకుంటున్నారు. వాళ్లు ఏ మాట్లాడుతున్నారో నాకర్థమవుతుంది. తల్లిదండ్రులకు అర్థం కాకుండా చాలా మంది సీక్రెట్ కోడ్‌లో మాట్లాడుకుంటున్నారు. మన సంస్కృతిలోకి కొరియన్ పాప్ ఎలా వచ్చింది? దాని కోసం మన ప్రేక్షకులను ఎలా కోల్పోతున్నాం? వాళ్లకూ మనకూ కథ చెప్పే విధానంలో ఉన్న తేడా ఏంటి? ఇలాంటి ప్రశ్నలతో నా బుర్ర హీటెక్కిపోతూ ఉంటుంది'' అని మాధవన్ ప్రస్తుత పరిస్థితుల గురించి చెప్పుకొచ్చారు. తాజాగా ఆయన నటించిన 'టెస్ట్' నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. సిద్ధార్థ్, నయనతార కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి శశికాంత్ దర్శకత్వం వహించారు.

# నా ఆస్తులు తాకట్టు పెట్టిమరీ ఆ సినిమా తీశాను: మోహన్‌బాబు



ట్రోలింగ్‌లను తాను పట్టించుకోనని అన్నారు నటుడు మోహన్‌బాబు (. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన బాల్యం, కెరీర్ గురించి పంచుకున్నారు. జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చినట్లు తెలిపారు. ట్రోల్స్ చేసేవారిని ఉద్దేశించి మాట్లాడారు. 'కన్నప్ప' సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

''నేను చూసిన తొలి సినిమా 'రాజమకుటం'. ఎవరికీ చెప్పకుండా 4 కి.మీ. నడుచుకుంటూ వెళ్లి ఆ సినిమా చూశా. దాసరి నారాయణరావు నాకు సినిమాల్లో మొదటి అవకాశం ఇచ్చారు. 1975లో స్వర్గం-నరకం సినిమాతో విలన్‌గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాను. అప్పటినుంచి ఇప్పటివరకూ కొనసాగుతున్నాను. 'ప్రతిజ్ఞ' సినిమాతో నిర్మాతగా మారాను. నా బ్యానర్‌ను ప్రారంభించింది సీనియర్ ఎన్టీఆరే. చంద్రబాబునాయుడు ఆ ప్రారంభోత్సవానికి క్లాప్ కొట్టారు. అదే బ్యానర్‌పై సీనియర్ ఎన్టీఆర్ హీరోగా నా ఆస్తులు అన్నీ తాకట్టు పెట్టిమరీ 'మేజర్ చంద్రకాంత్' తీశాను. అన్నగారు (ఎన్టీఆర్) వద్దు అని వారించారు. మొండిగా ఆ సినిమా తీశాను. సక్సెస్ అయ్యాను''

''రాజకీయాలు నాకు సెట్ అవ్వవు. నేను కోరుకున్నవి అన్నీ జరిగాయి. దేవుడి ఆశీస్సులతో మంచి పాత్రలు వస్తే నటిస్తూ.. పిల్లలతో సరదాగా ఉండాలనుకుంటున్నాను. సినిమా ఫెయిల్యూర్ వేరు.. నటుడిగా ఫెయిల్ కావడం వేరు. నేను నటుడిగా ఎప్పుడూ ఓడిపోలేదు. దాదాపు 560 సినిమాలు చేశాను. ఇప్పుడు నా పిల్లలు నటిస్తున్నారు. నేను అరుదుగా చేస్తున్నాను. ఒక్కొక్కరికీ కోపం ఒక్కోవిధంగా ఉంటుంది. నాకు ఆవేశం ఎక్కువే. గతాన్ని తవ్వుకోవడం వల్ల ఉపయోగం ఉండదు. నేను ఎప్పుడూ ఇతరులకు అపకారం చేయలేదు. నన్ను ఎంతోమంది మోసం చేశారు. అప్పటినుంచే ఆవేశం వచ్చింది. నా ఆవేశం నాకు నష్టాన్ని కలిగించింది''

''నేను ట్రోలింగ్‌లను పట్టించుకోను. పక్కవారు నాశనం అవ్వాలని ఎప్పుడూ కోరుకోకూడదు. అలా కోరుకుంటే వాళ్లకంటే ముందు మనం నాశనం అవుతాం. ఒకరిని మార్చాలని ఎప్పుడూ భావించకూడదు. అందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటాను. ట్రోలింగ్ చేయడం వల్ల వాళ్లకు ఏం ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. నేను ఈ విషయంలో ఎవరినీ నిందించను. దేవుడి దయ వల్లే 'కన్నప్ప' సినిమాలో అవకాశం వచ్చింది. ఈ సినిమా ఆయన ఆశీస్సులతోనే పూర్తయింది. నా దృష్టిలో ప్రజలే ప్రత్యక్ష దేవుళ్లు'' అని మోహన్‌బాబు చెప్పారు.



# అందుకే నేను 'అదుర్స్ 2' చేయడం లేదు : ఎన్టీఆర్

%''ఒక చిత్రాన్ని పెద్ద హిట్ చేశాక.. దాని సీక్వెల్‌తో మరింత గొప్పగా ప్రేక్షకుల్ని రంజింపజేయడం చాలా కష్టం. కానీ, ఈ ఘనతను 'మ్యాడ్ స్క్వేర్'తో కల్యాణ్ శంకర్ సాధించాడు'' అన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. విజయవంతమైన సినిమా 'మ్యాడ్'కు కొనసాగింపుగా కల్యాణ్ శంకర్ తెరకెక్కించిన చిత్రమే 'మ్యాడ్ స్క్వేర్'. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. సూర్యదేవర నాగవంశీ సమర్పణలో హారిక సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ వేడుకకు హీరో ఎన్టీఆర్ (%చీ=%) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''నవ్వించడం చాలా గొప్ప వరం. మనకి ఎన్ని కష్టాలు, బాధలున్నా.. ఓ మనిషి వచ్చి నవ్వించాడంటే వాటి నుంచి బయట పడతాం కదా అనిపిస్తుంది. కాకపోతే అలా నవ్వించగలిగే మనిషి అరుదుగా దొరుకుతారు. అలాంటి వ్యక్తి ఈరోజు దర్శకుడు కల్యాణ్ శంకర్‌గా మనకు దొరికాడు. తనలో.. తన రచనలో ఓ స్వచ్ఛత ఉంది. ఈ చిత్రంలో తండ్రి పాత్రలో మురళీధర్ గౌడ్ అద్భుతంగా నటించారు. లడ్డూ పాత్రను విష్ణు కాకుండా మరొకరు చేసుంటే ఇది ఇంత పెద్ద హిట్ అయ్యేది కాదేమో. నాకు సంగీత్‌ను చూసినప్పుడల్లా వాళ్ల నాన్న శోభన్ గుర్తొస్తారు. తన విజయాన్ని ఆయన ఇక్కడే ఉండి ఆస్వాదిస్తున్నారని నమ్ముతున్నా. ఏ నటుడికైనా కామెడీని పలికించడం చాలా కష్టమైన పని. అందుకే నేను 'అదుర్స్ 2' చేయడం లేదు (%ూఁస్త్రబతీం% 2). ఇప్పుడు మళ్లీ అంతగా కామెడీని పలికించగలనా లేదా? అని భయపడుతున్నా. కానీ, ఈ సినిమాలో రామ్ నితిన్ అద్భుతమైన కామెడీ పండించాడు.

2011లో నాకు పెళ్లైనప్పుడు నార్నె నితిన్ (%ఛ్ధితీఅవ చీఞ్ష్త్రఱఅ%) చిన్న పిల్లాడు. తను అప్పట్లో సరిగ్గా మాట్లాడేవాడు కాదు. అలాంటి తను తొలిసారి ధైర్యం చేసి నా ముందుకొచ్చి 'బావ నేను యాక్టర్ అవుతాన'ని చెప్పాడు. వెంటనే నేనూ అంతే ధైర్యంగా నా సపోర్ట్ ఉండదని చెప్పేశా. అయితే తన కెరీర్ విషయంలో నన్నెప్పుడూ ఓ భయం వెంటాడేది. కానీ, నితిన్ ఎప్పుడూ నన్నేమీ అడగలేదు. తన కాళ్లపై తాను నించున్నాడు. చాలా ఆనందంగా ఉంది. తనకి మంచి భవిష్యత్తు ఉంది. బ్రహ్మానందం, ఎమ్మెన్ నారాయణ, ధర్మవరపు సుబ్రహ్మణ్యం తర్వాత నేను బాగా ఇష్టపడే హాస్యనటుడు సునీల్. తను లేకపోతే ఈ 'మ్యాడ్ 2' లేదు. నేను త్వరలో సూర్యదేవర నాగవంశీ నిర్మాణంలో ఓ సినిమా చేయనున్నా. దాన్ని ఆయనే త్వరలో ప్రకటిస్తాడు. 'దేవర' సినిమాని ఆదరించినందుకు.. మీ భుజాలపై మోసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నేనెప్పుడూ మీకోసమే కష్టపడుతుంటా. కచ్చితంగా 'దేవర 2' ఉంటుంది. ప్రశాంత్ నీల్ చిత్రం వల్ల దానికి కాస్త గ్యాప్ ఇచ్చామంతే'' అన్నారు. అనంతరం దర్శకుడు త్రివిక్రమ్ 'మ్యాడ్ 2' బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

హీరో నార్నె నితిన్ మాట్లాడుతూ.. ''ఈ చిత్రం చూశాక మా బావ నాకొక మాట చెప్పారు. నీలో ఈజ్ పెరిగిందన్నారు. దానికి దర్శకుడు కల్యాణ్ శంకర్‌తో పాటు సహ నటులు సంగీత్, రామ్, సునీల్, విష్ణు తదితరులు అందించిన సహకారమే కారణం'' అన్నారు. దర్శకుడు కల్యాణ్ శంకర్ (%మీఘస ూనఋతీవ ఱఅతీవఫ-శీతీ%) మాట్లాడుతూ.. ''నాగవంశీ లేకపోతే నేను లేను. చినబాబు లేకపోతే ఈ సినిమా లేదు. ఎడిటర్ నవీన్ నూలి లేకపోతే ఇంత పెద్ద హిట్ లేదు'' అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాధాకృష్ణ, భీమ్స్ సిసిరోలియో, సంగీత్ శోభన్, రామ్ నితిన్, రెబా మోనికా జాన్, ప్రియాంక జవాల్కర్, సునీల్, రాంప్రసాద్, విష్ణు, కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ పనికిమాలిన ట్రోఫీల కంటే ఈ చీర విలువైంది: కంగనా రనౌత్



ముంబయి: బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ (%ీ్వయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం చివరకు మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. బాక్సాఫీస్ కలెక్షన్స్‌ను పక్కనపెట్టి తమ చిత్రానికి ప్రేక్షకుల ప్రశంసలు దక్కాయని కంగన తరచూ చెబుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆమె తమ చిత్రాన్ని ప్రశంసిస్తూ ఒక వ్యక్తి రాసిన లేఖను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. అతడు పంపిన బహుమతి తనకెంతో విలువైందన్నారు.

భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితాన్ని ఆధారంగా చేసుకొని రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఎన్నో వివాదాలు ఎదుర్కొని ఎట్టకేలకు జనవరి 17న ఇది థియేటర్లలో విడుదలైంది. దీనిపై పలువురు భిన్న అభిప్రాయాలు వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఓటీటీ వేదికగా అందుబాటులో ఉన్న ఈ చిత్రంపై నిత్యానందం అనే వ్యక్తి ప్రశంసల వర్షం కురిపించాడు. ఇలాంటి పవర్‌ఫుల్ సబ్జెక్ట్‌ను ఎలాంటి బెరుకు లేకుండా రూపొందించిన కంగనను మెచ్చుకున్నాడు. ఆమెకు బహుమతిగా ఒక కాంచీవరం చీరను పంపినట్లు పేర్కొన్నాడు. అతడు రాసిన లేఖను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసిన కంగన.. ఆ బహుమతి తనకు ఎంతో విలువైందన్నారు. ''ఎమర్జెన్సీ'ని రూపొందించినందుకు నేనొక అద్భుతమైన చీరను పొందాను. పనికిమాలిన ఆ ట్రోఫీల కంటే ఈ చీర ఎంతో ఉత్తమమైనది'' అని రాసుకొచ్చారు.

బాలీవుడ్‌లో నిర్వహించే అవార్డుల కార్యక్రమాలను ఉద్దేశించి కంగన ఈవిధమైన వ్యాఖ్యలు చేయడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ ఆమె ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. అర్హులకు అవార్డులు ఇవ్వరని ఆమె ఇప్పటికే పలు సందర్భాల్లో విమర్శించారు. అవార్డుల కార్యక్రమాల్లోనూ బంధుప్రీతికే (నెపోటిజం) మొగ్గు చూపుతారని ఆమె అన్నారు.

# ప్రేమపై అభిప్రాయాన్ని పంచుకున్న శ్రీలీల



ఎప్పుడూ అభిమానులతో టచ్‌లో ఉంటారు నటి శ్రీలీల (%ాతీవవశ్రీవవశ్రీఖ%). తరచుగా తన ఫొటోలు, ఫన్నీ వీడియోలను పంచుకుంటుంటారు. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా ఫ్యాన్స్‌తో ముచ్చటించారు. 'ఆస్క్ మీ ఏ క్వశ్చన్' పేరుతో ఫాలోవర్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకునే వ్యక్తి ఎవరు?

శ్రీలీల: మా అమ్మ. నాకు సంబంధించిన ప్రతి విషయాన్ని తనే చూసుకుంటుంది.

పరీక్షలు వస్తున్నాయి ఏమైనా టిప్స్ చెబుతారా?

శ్రీలీల: సోషల్ మీడియాకు దూరంగా ఉండండి. ఎక్కువ రివిజన్ చేసుకోండి. గతంలో అడిగిన ప్రశ్నలను ప్రాక్టీస్ చేయండి. చాట్ జీపీటీ సలహాలు తీసుకోండి.

స్కిన్ కేర్ టిప్స్ చెబుతారా?

శ్రీలీల: మెటిమలు రావడం సాధారణం. వాటి గురించి దిగులు పడకండి.

ప్రేమపై మీ అభిప్రాయం ఏంటి?

శ్రీలీల: మీరు ప్రేమ కనుగొంటే.. గాలి కూడా చొరపడనంత గట్టిగా దాన్ని పట్టుకోండి.

# పొట్ట కుడివైపు నొప్పికి కారణం?

ఇక్కడ కొంత స్పష్టత అవసరం. ఆకలి ఎలా ఉంది? సాధారణంగానే ఉందా, పూర్తిగా మందగించిందా? రెండో విషయం, బరువు ఏమైనా తగ్గిపోయారా? ఈ రెండు లక్షణాలు కనుక ఉంటే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. ముట్లు ఆగిపోయి అయిదేండ్లు దాటింది కాబట్టి, ఒవేరియన్ మాస్ (అండాశయ కణుతుల్లాంటివి) ఏమైనా ఉందా అనేది పరీక్షించాలి. అందుకు, అల్ట్రాసౌండ్ స్కాన్ చేయించుకోవాలి. ఫలితాల్లో తేడా కనిపిస్తే కొన్ని రక్తపరీక్షలు రాస్తారు. అవీ చేయించుకోండి. ఈ సమయంలో కణుతులు ఏర్పడే అవకాశం ఉంది. ఒక వేళ కణితి ఉంటే, అది ఏ రకమన్నది రక్త పరీక్షలో తేలుతుంది.



దాదాపు 75 శాతం కణుతులు క్యాన్సర్‌కు సంబంధించినవి కాకపోవచ్చు. మిగతా 25 శాతమే ప్రమాదకరం. వెంటనే మంచి గైనకాలజిస్టును సంప్రదిం చండి. ఏం భయం లేదు.

# గుండె నుంచి చర్మం వరకు.. గుడ్డుతో బోలెడు ప్రయోజనాలు..

గుడ్డు.. వెరీగుడ్ ఫుడ్. తక్కువ ఖరీదైనది.. ఎన్నో పోషకాలు కలిగి ఉన్నది. దీనిలో అతి తక్కువగా 78 క్యాలరీలు ఉంటాయి. గుడ్డులో విటమిన్ ఏ, బీ2, బీ5, బీ12, ఫోలేట్, ఫాస్పరస్, సెలీనియం ఉండి మనకు కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి. అన్ని వయసుల వారు తినే ఏకైక ఆహారం ఇది. పచ్చసొనలో ఉండే కొలెస్ట్రాల్ అన్ని రకాల జీవక్రియలకు ఉపయోగపడుతుంది. వీటిని తినడం ద్వారా స్ట్రోక్, కార్డియాక్ మరణాలు, కార్డియోవాస్కులార్ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ నివారణకు తెల్ల సొన ఎంతో తోడ్పడుతుంది. ఉదయం వేళ గుడ్డును అల్పాహారంగా తీసుకుంటే ఊబకాయం నుంచి బయటపడొచ్చు.



గుడ్లలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు ఆకలికాకుండా మనల్ని ఉంచడంలో సాయపడుతుంది. శరీరం బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు పెరగాలనుకునే వారు కూడా గుడ్లను తినొచ్చు.

విటమిన్ డీ దొరుకుతుంది..

గుడ్డు సొనలో విటమిన్ డీ ఉంటుంది. విటమిన్ డీ.. ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. కండరాల పనితీరును ప్రోత్సహించడంలో కూడా సాయపడుతుంది.

మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది..

ఇది మెదడును అభివృద్ధి చేయడంలో సాయపడుతుంది. నాడీ వ్యవస్థ ప్రభావవంతంగా పనిచేయడంలో తోడ్పడుతుంది. ఇందులో లభించే కోలిన్, లూటిన్ మంటలను తగ్గిస్తాయి. జ్ఞాపకశక్తి సమస్యలను దూరం చేస్తాయి.

రోగనిరోధక వ్యవస్థ మెరుగవుతుంది..

గుడ్లలో లభించే సెలీనియం, విటమిన్‌ఏ, బీ12, జింక్ కారణంగా రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. మనకు సత్వరమే శక్తి అందాలంటే గుడ్లు తినాలి.

గుండెకు ఎంతో ఆరోగ్యం..

గుడ్లు తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది. గుడ్డులోని కోలిన్ గుండె జబ్బులకు కారణమయ్యే అమినో యాసిడ్ హోమోసిస్టీన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. అంతేకాకుండా శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది.

గర్భిణులకు మంచిది..

గర్భిణులు నిత్యం గుడ్లు తప్పనిసరిగా తీసుకోవడం అలవర్చుకోవడం ద్వారా ఫోలిక్ యాసిడ్ అందుతుంది. ఫోలిక్ యాసిడ్ పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది. అయితే, పూర్తిగా ఉడికినవి మాత్రమే తినాలి.

కళ్ల ఆరోగ్యం మెరుగు..

కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఆహారంలో గుడ్లను చేర్చుకోవడం అత్యుత్తమం. గుడ్లలో ఉండే లూటిన్, జియాక్సంతిన్ కండరాల క్షీణతను, కంటి శుక్లం సమస్యలను నివారించడంతోపాటు కంటి చూపును మెరుగుపరుస్తుంది.

చర్మానికి మంచిది..

గుడ్లు తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఆరోగ్యకరమైన చర్మాన్ని కూడా వృద్ధి చేస్తుంది. ఇది కణజాలం విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. చర్మానికి అవసరమైన తేమను అందిస్తుంది.

చివరగా..

ఫ్రై చేసిన గుడ్లు తినాలా లేక ఉడకబెట్టిన గుడ్లు తినాలా..? పచ్చి కోడిగుడ్డు తినొచ్చా..? అని చాలా మందిలో ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమవుతుంటాయి. అయితే, బాగా ఉడకబెట్టిన గుడ్లను తినడమే చాలా మంచిది. పచ్చిగా తింటే బయోటిన్‌తో కలిసిపోయి దాన్ని శరీరం వినియోగించుకోకుండా అడ్డుకుంటుంటుంది. పచ్చ సొన, తెల్ల సొన రెండూ తిన్నా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే, మందులతో పెరిగే ఫారం కోడి గుడ్లను తినడం తగ్గించాలి. ఇకపోతే గుడ్డు పెంకుకు అందులోని పోషకాలకు ఎలాంటి సంబంధం ఉండదని గుర్తుంచుకోవాలి.

# బాల్యానికి.. కీళ్ల నొప్పులు!

బడి వయసు బాలబాలికల్లో ముప్పై శాతానికిపైగా కీళ్ల నొప్పులతో బాధపడుతున్నట్టు తాజా అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలో పిల్లల్లో కీళ్ల నొప్పుల లక్షణాలు, చికిత్సపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నారులలో కనిపించే ప్రధాన సమస్యలివి.. గ్రోయింగ్ పెయిన్స్ మూడు నుంచి ఏడేండ్ల చిన్నారుల్లో మోకాళ్లు, కాళ్లు, తల, ఛాతీలో నొప్పిగా, పొడుస్తున్నట్లుగా ఉండే సమస్యను 'గ్రోయింగ్ పెయిన్'గా పిలుస్తారు. ఇది సాయంత్రం లేదా రాత్రివేళల్లో తలెత్తి.. తెల్లారేసరికి మాయమైపోతుంది.



ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్లలో నొప్పి లేదా వాపు ఉంటే.. 'జువెనైల్ ఇడియోపతిక్ ఆర్థరైటిస్' అంటారు. ఇది పిల్లల కదలికలు, శారీరక పటుత్వంపై ప్రభావం చూపిస్తుంది. సమస్యను సకాలంలో గుర్తించి, చికిత్స అందించకపోతే.. ఎముకల పెరుగుదల మీద దుష్ప్రభావం పడుతుంది. తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

ల్యుకేమియా

రక్తం, అస్థిమజ్జకు వచ్చే క్యాన్సర్ ఇది. ఈ వ్యాధి ప్రధానంగా ఎముకలు, కీళ్ల నొప్పులకు కారణమవుతుంది.

లూపస్

రోగ నిరోధక శక్తి క్షీణతకు సంబంధించిన ఆటోఇమ్యూన్ రుగ్మత ఇది. చాలావరకు, అమ్మాయిల్లో టీనేజ్‌లో వస్తుంది. జ్వరం, వెంట్రుకలు రాలిపోవడం, కీళ్లనొప్పులు, వాపులు, అలసట, చర్మం, ముక్కు మీద దద్దుర్లు ప్రధాన లక్షణాలు.

పశువులను పీడించే పిడుదుల నుంచి వ్యాపించే బొరేలియా బర్గ్‌డార్ఫెరి అనే బ్యాక్టీరియా ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్ ఇది. పిడుదులు కుట్టడం ద్వారా పిల్లలకు వ్యాపిస్తుంది. కీళ్లనొప్పులు, అలసట, జ్వరం, వణుకు, ముఖ పక్షవాతం (ఫేషియల్ పెరాలసిస్) ప్రధాన లక్షణాలు. పరిస్థితి తీవ్రతను బట్టి డాక్టర్లు రక్త పరీక్షలు చేయిస్తారు. ఎక్స్‌రే తీయిస్తారు. ఈ నొప్పులకు ఎసిటామినాఫెన్ లేదా ఐబుప్రొఫెన్ లాంటి పెయిన్ కిల్లర్లు కొంత ఉపశమనాన్ని ఇస్తాయి. కాలి, తొడ కండరాలను సాగదీసే వ్యాయామాలను చేయిస్తారు.

# కిడ్నీ కిల్లర్స్

నొప్పిని తగ్గిస్తాయనో, హానికర సూక్ష్మజీవులను నాశనం చేస్తాయనో.. రోగులు దీర్ఘకాలం పాటు ఉపయోగించే పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ ప్రాణాంతకంగా మారుతున్నాయి. మూత్రపిండ వ్యాధులకు దారితీస్తున్నాయి. కాబట్టి, ఆ తరహా ఔషధాలు అనివార్యం అయినప్పుడు.. తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా.. మూత్రపిండ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని చెబుతున్నారు వైద్య నిపుణులు.



శరీరంలో ప్రధాన వ్యవస్థ.. మూత్ర పిండాలు. రక్తాన్ని శుద్ధి చేయడంలో, రక్త పోటును నియంత్రించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో లేకపోతే కిడ్నీలు ప్రమాదంలో పడినట్టే. కాబట్టి బీపీ, షుగర్ ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, జీవితకాలం మందులు వాడేవారు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్‌కు అలవాటుపడిన వారు.. తరచూ మూత్ర పిండాల పనితీరును పరీక్షించుకోవడం ఉత్తమం. అందులోనూ, ఈ మధ్యకాలంలో కిడ్నీ వ్యాధులు పెరిగిపోతున్నాయి. డయాలసిస్ రోగుల సంఖ్య కూడా అధికం అవుతున్నది. మనదేశంలో 17 శాతం మందికి కిడ్నీ జబ్బులు ఉన్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఎందుకు వైఫల్యం?

మూత్రపిండాల వైఫల్యానికి తొలికారణం మధుమేహం. రెండో కారణం హైపర్‌టెన్షన్. మూడో కారణం కిడ్నీలో రాళ్లు. ఇవన్నీ కాకుండా.. విచ్చలవిడిగా మందుల వాడకమూ రోగుల పాలిట గండంగా మారుతున్నది. అందులోనూ పెయిన్ కిల్లర్స్ తొలి ముద్దాయిగా నిలుస్తున్నాయి. బీపీ, షుగర్, క్యాన్సర్, హెచ్‌ఐవీ, టీబీ, కాలేయ వ్యాధులు, గుండె రుగ్మతలు, థైరాయిడ్, ఆర్థరైటిస్ హైరిస్క్ రుగ్మతల కేటగిరీలోకి వస్తాయి. ఈ వ్యాధి గ్రస్తులు చాలాకాలం పాటు శక్తిమంతమైన మందులు, పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. అవన్నీ శరీరంపై దుష్ప్రభావం చూపుతాయి. మూత్రపిండాలనూ దెబ్బతీస్తాయి. కాబట్టి, ఆ పరిధిలోకి వచ్చేవారు కనీసం సంవత్సరానికి ఒకసారి కిడ్నీ ఫంక్షనింగ్ టెస్ట్‌లు చేయించుకోవాల్సిందే.

రెండురకాల ప్రభావాలు

మూత్రపిండాలపై మందుల ప్రభావం రెండు రకాలుగా ఉంటుంది. అందులో ఒకటి.. అక్యూట్ కిడ్నీ డిసీజ్, సంక్షిప్తంగా ఏకేడీ. రెండోది.. క్రానిక్ కిడ్నీ డిసీజ్. దీన్నే సీకేడీగా వ్యవహరిస్తారు. తరచూ ఏకేడీకి గురయ్యేవారు సీకేడీ దశలోకి వెళ్లిపోయి అంతిమంగా డయాలసిస్ స్థితికి చేరుకుంటారు. సాధారణంగా, తొంభై రోజుల్లోపు కిడ్నీ సమస్యలతో బాధపడే వారిని ఏకేడీ రోగులుగా పరిగణిస్తారు. తొంభై రోజులు దాటితే సీకేడీ రోగుల కింద లెక్క కడతారు.

అక్యూట్ కిడ్నీ డిసీజ్ (ఏకేడీ)

కొన్నిరకాల మందులు వాడుతున్న సమయంలో మూత్రపిండాల పనితీరు మందగిస్తుంది. అలా రోగి మూత్రపిండాల సామర్థ్యం తగ్గిపోయిన మొదటి ఏడు రోజుల కాలాన్నీ 'అక్యూట్ కిడ్నీ ఇంజురీ'గా పరిగణిస్తారు. ఆ తరువాత నుంచి.. 90 రోజుల లోపు వరకు 'అక్యూట్ కిడ్నీ డిసీజ్' అంటారు. మందులు మానేసిన తర్వాత, అక్యూట్ కిడ్నీ డిసీజ్ రోగుల్లో మూత్రపిండాల పనితీరు మళ్లీ మెరుగుపడవచ్చు.

ఈ మందులు విషాలే..

తాత్కాలికంగా రోగికి ఉపశమనాన్ని కలిగించే కొన్ని ఔషధాలు మూత్రపిండాల విషయంలో మాత్రం.. దీర్ఘకాలంలో విషతుల్యంగా మారుతాయి. ప్రాణాంతకం అవుతాయి.

పెయిన్ కిల్లర్స్.

యాంటిబయాటిక్స్.

ఎసిడిటీ కోసం వాడే పీపీఐఎస్ (ప్రొటాన్ పంప్ ఇన్‌హిబిటార్స్)

నాటు వైద్యం (కషాయాలు, మూలికలు, పసర్లు వంటివి)

హెచ్‌ఐవీ, క్యాన్సర్ ఔషధాలు.

క్రానిక్ కిడ్నీ డిసీజ్(సీకేడీ)

దీర్ఘకాలం నుంచీ కిడ్నీ సమస్యలు ఉన్న రోగి క్రమంగా డయాలసిస్ వైపు వెళ్తాడు. అంటే, మూత్రపిండాల వైఫల్యానికి చేరువ అవుతాడు. మనదేశంలో ఏటా కొత్తగా 2 లక్షల నుంచి 5 లక్షల మంది డయాలసిస్ దశకు చేరుతున్నారు. వీరిలో సంవత్సరానికి 10 వేల మందికి మాత్రమే మూత్రపిండాల మార్పిడి జరుగుతున్నది. మిగిలిన 4.9 లక్షల మంది డయాలసిస్‌పైనే ఆధారపడాల్సి వస్తున్నది. దీనికి ప్రధాన కారణం డయాబెటిస్, హైపర్‌టెన్షన్ తదితర కారణాలతో పాటు విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ వాడటం. దీంతో కిడ్నీలు పూర్తిగా దెబ్బతింటాయి. ఆ ఫలితంగా, అక్యూట్ ఆన్ క్రానిక్ కిడ్నీ డిసీజ్‌కు గురవుతున్నారు. అంటే, పదేండ్ల తర్వాత రావాల్సిన డయాలసిస్ దశ రెండేండ్లకే వచ్చేస్తున్నది.

డయాలసిస్ సంకేతాలివే..

శరీరంలో వ్యర్థ జలాలు పేరుకుపోయి (యూరినిక్ టాక్సిన్స్).. పొటాషియం, ఆమ్లాలు పెరిగిపోయి.. రక్తంలో పోగైన సీరం క్రియాటిన్ శరీరంలోని ఇతర భాగాల పనితీరుమీద దుష్ప్రభావం చూపినప్పుడు.. రక్తంలో విషపూరిత పదార్థాలు అధికమైపోయి, ఆకలి పూర్తిగా మందగించినప్పుడు.. వాటినిడయాలసిస్ సంకేతాలుగా చెప్పవచ్చు.

కిడ్నీల పనితీరు ఆధారంగా..

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మూత్రపిండాల పనితీరు పరీక్షలు చేయించుకోవాలి. ఆ నివేదికల ఆధారంగా నిపుణులు మందుల డోసేజీ నిర్ణయిస్తారు. కిడ్నీలపై చెడు ప్రభావం చూపే మందులను మార్చడమో, డోసేజీ తగ్గించడమో చేస్తారు. అదే సమయంలో..

సీరం క్రియాటిన్

ఈజీఎఫ్ఆర్

యూరినరీ ప్రొటీన్ ఎస్టిమేషన్ .. పరీక్షలు రుగ్మతను బేరీజు వేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి.

రక్తంలో క్రియాటిన్ పెరిగినా, యూరిన్‌లో ప్రొటీన్ పెరిగినా మందులు మార్చాల్సి ఉంటుంది.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు 'నెఫ్రో టాక్సిక్' మందులు వాడకూడదు. ఇవి నేరుగా మూత్రపిండాలను దెబ్బతీసే ఔషధాలు.

వైద్యుడి సిఫారసుతో సంబంధం లేకుండా.. ప్రతి చిన్నదానికి మందులు వాడటం మంచిదికాదు. అందులోనూ పెయిన్ కిల్లర్స్, యాంటిబయాటిక్స్ అస్సలు వాడకూడదు

తరచూ ఎసిడిటీ మందులు (పాంటాప్రొజాల్, ప్యాన్ తదితర మందులు) వేసుకోవడం ప్రమాదకరం.

ఏ వ్యాధి విషయంలో అయినా.. చికిత్సలు, శస్త్ర చికిత్సలకంటే.. ముందస్తు జాగ్రత్తలే ఉత్తమం. ప్రతి రుగ్మతకు ముందూ శరీరం కొన్ని సంకేతాలను పంపుతుంది. వాటిని అర్థం చేసుకోవాలి. జాగ్రత్తపడాలి. జీవనశైలిని మార్చుకోవాలి. దురలవాట్లను వదిలించుకోవాలి. మూత్రపిండాలకు సంబంధించి.. మూత్ర విసర్జనలో వచ్చే మార్పులను గమనంలోకి తీసుకోవాలి. తరచుగా మూత్ర విసర్జన జరిగినా, మూత్రంలో రక్తం కనిపించినా, మూత్రంలో బుడగలు, నురగలు ఎక్కువైనా, కళ్ల చుట్టూ ఉబ్బు ఏర్పడినా.. ప్రమాద సంకేతాలుగానే అర్థం చేసుకోవాలి. తక్షణం వైద్యులను సంప్రదించాలి. చిట్కాలు, పసరు మందులను ఆశ్రయించడమంటే.. నిండు ప్రాణాలను బలిపెట్టడమే.

# మరో మార్గమూ ఉంది!

కొందరిలో చనుమొన రొమ్ముల్లోకి పూర్తిగా చొచ్చుకుపోయి.. ఆ ప్రదేశంలో చిన్నపాటి గుంతలా కనిపిస్తుంది. అలాంటప్పుడు స్తన వ్యాయామంతో కొంతమేర సమస్య పరిష్కారం అవుతుంది. అయినా ఇబ్బంది తీరకపోతే 'నిపిల్‌షీల్డ్' అనే పరికరాన్ని ఉపయోగించవచ్చు. ఇది సాసర్ ఆకారంలో ఉంటుంది. మధ్యలో రంధ్రం ఏర్పాటుచేసి ఉంటారు. ఈ రంధ్రాన్ని చనుమొనపై వచ్చేలా రొమ్ముపై ఉంచి బిగుతైన బ్రా ధరించాలి. దీనివల్ల ఎరియోలా చుట్టూ ఒత్తిడి కలిగి చనుమొన బయటికి వచ్చేసి.. నిపిల్‌షీల్డ్‌లోని రంధ్రంలోకి వెళ్తుంది. దీన్ని గర్భధారణ మధ్యదశ నుంచి వాడాలి. మొదట్లో ఒకటి రెండు గంటలు ధరిస్తూ.. క్రమంగా రోజంతా వాడాలి.



గర్భధారణ సమయంలో చనుమొన కొంత మొద్దుబారి ఉంటుంది. దీంతో నొప్పిగా అనిపించదు. ఒకవేళ నొప్పిపుడితే కాసేపు తీసివేయవచ్చు. డిస్పోజబుల్ సిరంజ్‌తో చేసే ఇన్వెర్టెట్ నిపిల్ వైద్యం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది. 10 మి.లీ. ప్లాస్టిక్ డిస్పోజబుల్ సిరంజ్ ముందు భాగాన్ని బ్లేడుతో కోసిన తర్వాత పిస్టన్‌ను తీసేసి.. కోసిన వైపు రంధ్రంగుండా బయటి గొట్టంలోకి దూర్చాలి. సిరంజ్‌లోకి ప్రవేశించేలా.. గాలి దూరకుండా రొమ్ముపై ఉంచి, పిస్టన్‌ను కొంత బయటికి లాగి, ఒక నిమిషం పాటు ఉంచాలి. దీనివల్ల చనుమొన పొడవు పెరుగుతుంది. ఆ తరువాత సిరంజ్ తీసి శిశువుకు పాలు తాగించవచ్చు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy